ninadam.in
# నినాదం
తెలుగు దినపత్రిక
నిఖార్సైన జర్నలిజం
శనివారం, జనవరి 3, 2026 | సంపుటి - 22 | సంచిక 102 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## పోలీసుల అదుపులో మరో అగ్రనేత ?

- హిడ్మా అనుచరుడిగా పేరున్న బార్సే దేవా
- లొంగిపోయేందుకు వచ్చినట్లు ప్రచారం
- పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అనుమానాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):** చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. గత ఏడాది పలువురు అగ్రనేతలతో పాటు వందల సంఖ్యలో మావోయిస్టు సభ్యులు లొంగిపోగా మరికొందరు ఎన్‌కౌంటర్‌లలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లతో మావోయిస్టు పార్టీ అతలాకుతలం అవుతున్నట్లు తెలుస్తోంది.

తరువాయి 2లో..

## మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్‌కు

# మహర్దశ



### గోదావరి జలాలతో నిరంతరంగా ప్రవాహం

### మూసీ పరివాహకరంలో నైట్ బజార్‌ల అభివృద్ధి

మూసీ పునరుజ్జీవనంతో హైదారబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ పొడువునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు.

- కొందరు కావాలనే అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడువునా ఎలివెటెడ్ కారడార్ల నిర్మాణం
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డిపిఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- అసెంబ్లీలో సీఎం రేవంత్ వివరణ

**హైదరాబాద్, జనవరి 2(నినాదం):**

మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు.

## గూడ్స్‌కి వాహనాలపై
# 7.5 శాతం లైఫ్ టాక్స్



రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే ..1. 80 లక్షల వాహనాలు ఉన్నాయ్ : మంత్రి పొన్నం

- ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్ ఏర్పాటు
- వాహనసారథిలో చేరిన తెలంగాణ రాష్ట్రం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

వివరాలు 2

# రక్తపుదారలు.. ఆర్తనాదాలు



## బోల్తా పడ్డ కెవల్ఆర్ కాలేజీ బస్

### 32 మందికి గాయాలు ఆరుగురికి తీవ్ర గాయాలు



- బస్సులో 60 మందికి పైగానే విద్యార్థులు
- బూర్గంపాడు మండలం భద్రాచలం క్రాస్‌రోడ్ వద్ద ఘటన
- పొగమంచు, అతివేగమే ప్రమాదానికి కారణమా?
- ఒక్కటే బస్సు.. పరిమితికి మించి ప్రయాణం!
- కనీసం పరామర్శించని కాలేజీ చైర్మన్
- భగ్గుమన్న విద్యార్థి, యువజన సంఘాలు

వివరాలు 2




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం భద్రాచలం క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. పాల్వంచలోని కేఎల్ఆర్ కళాశాలకు చెందిన బస్సు అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో దాదాపు 32 మందికి పైగా విద్యార్థులు గాయపడగా, ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని భద్రాచలం ఏరియా ఆస్పత్రి, మీమ్స్ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. - భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)

## తెలుగు రాష్ట్రాల మధ్య
# జలవివాదాల పరిష్కారం

- ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం
- ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు

**న్యూఢిల్లీ, నినాదం:**



తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది.

2

## టూవీలర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
### ప్రమాదంలో దంపతుల దుర్మరణం

ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహేద్ నగర్‌లో చోటు చేసుకుంది.

## బావిలోకి దూకి తల్లీ, కొడుకు మృతి
### మహారాష్ట్ర బీడ్ జిల్లాలో దుర్ఘటన

## ఆన్‌లైన్ గేమ్‌లకు మరొకరు బలి
### అప్పులపాలై తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య

ఆన్‌లైన్ గేమ్‌ల వ్యసనం కారణంగా మరో యువకుడు బలయ్యాడు. కామారెడ్డిలోని ఓం శాంతి కాలనీకి చెందిన శ్రీకర్(30) ఆన్‌లైన్ గేమ్‌లో నష్టాలు రావడంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## కెసిఆర్ అసెంబ్లీకి
# రావాల్సిందే

- రేవంత్ భాష తీరు దారుణం
- కెసిఆర్‌ను ఉరి తీయాలంటారా?
- అలా అయితే రేవంత్‌ను పదిసార్లు ఉరితీయాలి
- హరీష్ రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత సంచలన వ్యాఖ్యలు

2

**హైదరాబాద్, నినాదం:**



కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు ` రంగారెడ్డి ప్రాజెక్టును పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు.

## అసెంబ్లీ సమావేశాల
# బహిష్కరణ

- నేడు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- బిఏసి నిర్ణయాలకు విరుద్ధంగా సమావేశాల నిర్వహణ
- మీడియాతో హరీష్ రావు వెల్లడి
- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్
- గన్ పార్క్ వద్ద ధర్నా..ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు
- సభలో మాట్లాడనీయకుండా మైక్ కట్ చేస్తారా
- స్పీకర్ తీరుపై హరీష్ రావు అసహనం

**హైదరాబాద్,జనవరి2(నినాదం):** అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు, స్పీకర్ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. శాసనసభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం గన్‌పార్క్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్‌రావు నిరసన తెలిపారు.

తరువాయి 2లో..



## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

### నెలాఖరులో నోటిఫికేషన్ ఛాన్స్

### మంత్రి అడ్లూరి వెల్లడి

2



## విజయవాడ - అమరావతిల మధ్య తగ్గిన దూరం

**విజయవాడ, జనవరి 2(నినాదం):**

ఆంధ్రుల రాజధాని అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు వేగంగా పూర్తవుతున్నాయి. హైస్పీడ్ కనెక్టివిటీతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా 50 నుంచి 60 మీటర్ల వెడల్పుతో ఆర్టీరియల్ రహదారులను రానున్న వందేళ్ల అవసరాలను ద ృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్నారు. జాతీయ రహదారి – 16కు అనుసంధానంగా ఈ11, ఈ13, ఈ15 రహదారుల నిర్మాణం చేస్తున్నారు.

వివరాలు 5

## చిరుతల కలకలం



**అమరావతి, జనవరి 2(నినాదం):**

రాష్ట్రంలోని జనావాస ప్రాంతాల్లో ఇటీవల చిరుతలు.. పులుల సంచారం పెరిగిపోయింది. దీంతో ప్రజల్లో ఆందోళనకర వాతావరణం నెలకొంది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్న గ్రామాలు, పట్టణాల్లో వాటి సంచారం కలకలం రేపుతోంది.

## విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో రూల్స్ మారాయి

### ప్రముఖులైనా సరే దర్శనం టికెట్ తప్పనిసరి

విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో కొత్త నిబంధన అమలులోకి వచ్చింది. ప్రముఖులు సైతం ప్రత్యేక దర్శనం కోసం టిక్కెట్ కొనుగోలు ఆలయ పాలక మండలి తప్పనిసరి చేసింది. ఈ విషయమై ఆలయ అధికారులు మాట్లాడుతూ ఆలయ నిర్వహణ నిధులను పెంచడమే లక్ష్యంగా కొత్త నిబంధనను అమలులోకి తెచ్చామన్నారు.



## దంపతుల దుర్మరణం

**హైదరాబాద్, నినాదం:**
ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహేద్ నగర్‌లో చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లాకు చెందిన తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు ఇటీవల దిల్‌సుఖ్‌నగర్ కొత్తపేటలో నివసిస్తున్న తమ కుమార్తె వద్దకు వచ్చారు. గురువారం సాయంత్రం ట్యాంక్ బండ్ చూసేందుకు వారు బైక్‌పై బయలుదేరారు. మూసారాంబాగ్ హైటెక్స్ మోటర్స్ సమీపంలో.. వెనుక నుంచి వేగంగా వచ్చిన దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ ఆర్డినెరీ బస్సు.. వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దంపతులు రోడ్డుపై పడిపోయారు. వారిపై నుంచి బస్సు వెనుక టైర్ వెళ్లడంతో తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే కొత్తపేటలోని మృతుల కుమార్తెకు సైతం ఈ సమాచారం అందించారు.

## బావిలోకి దూకి తల్లీ, కొడుకు మృతి

**ముంబై :**
మహారాష్ట్ర బీడ్ తాలుకాలో లింబారుయ్ గ్రామ సమీపంలోని వస్తీ ప్రాంతంలో దారుణం చోటు చేసుకుంది. మూడున్నరేళ్ల కుమారుడు వేదాంత్‌తో కలిసి కన్నతల్లి ప్రజక్త రామేశ్వర్ దరాడే (23) నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. బుధవారం ఉదయం ఇంటి నుంచి కుమారుడితో పాటు ఆమె బయటకు బయటకు వెళ్లింది. ఇంటికి తిరిగి ఎంతసేపటికి రాక పోవడంతో.. కుటుంబ సభ్యులు వారి కోసం పరిసర ప్రాంతాల్లో గాలించారు. వారి ఆచూకీ ఎక్కడ లభ్యం కాలేదు. ఇంటికి300 మీటర్ల దూరంలోని బావిలో చూడగా.. రామేశ్వర్ దరాడే విగత జీవిగా పడి ఉంది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని.. మహిళ మృతదేహాన్ని వెలికి తీశారు.నూతిలో నీరు అధికంగా ఉండడంతో.. ఆమె కుమారుడి ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో ఐదు విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసి.. నూతిలోని నీటిని బయటకు తీశారు. అనంతరం బాలుడి మృతదేహాన్ని బావిలో పోలీసులు కనుగొన్నారు. ఆ మృతదేహన్ని సైతం బయటకు తీశారు. ఆ తర్వాత ఈ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బీడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుడితో కలిసి ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణం తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులను పోలీసులు విచారిస్తున్నారు.

## ఆన్‌లైన్ గేమ్‌లకు మరొకరు బలి

**కామారెడ్డి :**
ఆన్‌లైన్ గేమ్‌ల వ్యసనం కారణంగా మరో యువకుడు బలయ్యాడు. కామారెడ్డి జిల్లాలోని ఓం శాంతి కాలనీకి చెందిన శ్రీకర్(30) అనే యువకుడు ఆన్‌లైన్ గేమ్‌లో నష్టాలు రావడంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొంత కాలంగా శ్రీకర్ ఆన్‌లైన్ బెట్టింగ్స్, రమ్మీ వంటి గేమ్స్‌కు బానిసయ్యాడు. తల్లిదండ్రులు, స్నేహితులు ఎంతగా వారించినా వారి మాటలు పట్టించుకోలేదు. తొలుత చిన్న మొత్తాల్లో లాభాలు రావడంతో.. మరింత ఆశతో బంధువులు, స్నేహితుల వద్ద అప్పుచేసి మరీ ఆడటం మొదలుపెట్టాడు. గత రెండు సంవత్సరాలుగా సుమారు రూ.20లక్షల వరకు ఆన్‌లైన్ గేమ్‌లో నష్టపోయాడని బాధితుడు తల్లి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీకర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అతడు ఏయే యాప్‌లలో ఎంత డబ్బు పోగొట్టుకున్నాడు? ఎవరెవరు అతన్ని వేధించారు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. రెండేళ్లుగా ఎన్నో చోట్ల అప్పులు తీసుకున్నాడని.. ఇటీవల అప్పిచ్చిన వాళ్లు తిరిగివ్వాలని ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల డిజిటల్ యాక్టివిటీస్‌పై దృష్టి సారించాలని, బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ గేమింగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## కెసిఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే రేవంత్ రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం ఉడుకుతోందన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్ రావు ఒక బచ్చా అని అన్నారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టార్గెట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికాదని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారం

కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండిరగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్`ఇన్`చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్`ఇన్`చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడిరది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్`2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుధీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని నోటిఫై చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ



నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ



అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు.తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటకు వచ్చాం. ప్రజాస్వామ్య విలువలకు అధికార పక్షం పూర్తిగా తిలోదకాలు ఇచ్చింది. బీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభ నిర్వహిస్తున్నారు. సభను సీఎం రేవంత్ బూతుల మయం చేశారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా మాకు అవకాశం ఇవ్వలేదు. సీఎంను విమర్శించవద్దని స్పీకర్ అంటే ఎలా? ప్రధానిని రాహుల్‌గాంధీ విమర్శించడం లేదా? మూసీ కంటే ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాలి. అసెంబ్లీని గాంధీభవన్, సీఎల్పీ సమావేశంలా రేవంత్ మారుస్తున్నారు. మేం ప్రశ్నిస్తే అడ్డగోలుగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ఈ క్రమంలో నేటి అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రేపటి సభకు హాజరు కావొద్దని పేర్కొన్నారు. శనివారం ఉదయం తెలంగాణ భవన్ లో కృష్ణా నదీ జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. బీఏసీలో మాట్లాడిన మాటలు, తీసుకున్న నిర్ణయాలు వేరు అసెంబ్లీలో పెట్టినవి వేరు.. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు పెట్టకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మూసీకి సంబంధించి కొన్ని ప్రశ్నలను సభలో సంధించాం.. వాటిపై సమాధానాలు ఇవ్వకుండా సీఎం మాట్లాడుతున్నారు.. అసెంబ్లీని సీఎం బూతులమయం చేశాడని ఎద్దేవా చేశారు. ఇక, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉండాలి.. సీఎం అడ్డగోలుగా మాట్లాడితే స్పీకర్ అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు.

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్

శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. సీఎం మాట్లాడిన తర్వాత సభలో మాట్లాడేందుకు, నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆరోపించారు. సభలో ప్రభుత్వం పెట్టే బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం వద్ద వారు ఆందోళనకు దిగారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారంటూ నినాదాలు చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్దకు వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు. సభలో సభ్యులకు సమాన హక్కులుంటాయని.. వాటిని స్పీకర్ కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఏడు రోజుల సభ నిర్వహణపై బీఏసీలో చర్చకు రాలేదని చెప్పారు. సభలో చర్చించే అంశాలను 24 గంటల ముందు పంపాలని డిమాండ్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నిరసనలు తెలిపేందుకు మైక్ ఇవ్వకపోవడం.. ప్రతిపక్షం గొంతు నొక్కడమేనన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో నిరసన తెలపడం ప్రతిపక్ష సభ్యుల హక్కు అని చెప్పారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

## గూడ్స్‌కి వాహనాలపై 7.5 శాతం లైఫ్ టాక్స్

**హైదరాబాద్,జనవరి2 (నినాదం):**



తెలంగాణ రాష్ట్రంలో మోటారు వాహనాల పన్ను విధానంలో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రవాణా శాఖలో తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై శాసన సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 4 వీలర్ తేలికపాటి గూడ్స్ వాహనాలకు త్రైమాసిక టాక్స్ ఉండేదని ప్రస్తావించారు. రవాణా శాఖ నిపుణులతో చర్చించి గూడ్స్‌కి సంబంధించిన వాహనాలపై లైఫ్ టాక్స్ విధిస్తూ 7.5 శాతానికి అమలు చేశామని వివరించారు. ఇది కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టంచేశారు.త్వరలో ఢల్లీ మాదిరిగా ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్‌పై కూడా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వాహన సారధిలో తెలంగాణ చేరలేదని చెప్పుకొచ్చారు. దేశంలో 29 రాష్ట్రాలు వాహన సారధిలో చేరితే తెలంగాణ మాత్రం చేరలేదని.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని వాహన సారధిలో చేర్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో రోడ్ సేఫ్టీపై సెస్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక , మహారాష్ట్ర ,గుజరాత్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ద్విచక్ర వాహనాలకు రూ.2 వేలు, లైట్ మోటార్ వాహనాలకు రూ.5 వేలు , హెవీ వాహనాలకు రూ.10 వేలు రోడ్ సేఫ్టీ సెస్ ఏర్పాటు చేశామని వెల్లడిరచారు. కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలకు మాత్రమే రోడ్ సేఫ్టీ సెస్ విధించినట్లు వివరించారు. ఆటోలు ,ట్రాక్టర్లకు ఇది వర్తించదని స్పష్టం చేశారు. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలతోనే జరుగు తున్నాయని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఇటీవల ఒక ప్రకటన చేశారని ప్రస్తావించారు. జనవరి 1వ తేదీ నుంచి జనవరి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడిరచారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని.. విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, పలు పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్డు భద్రతాపై విద్యార్థులకు, ప్రతి పౌరుడుకి అవగాహన కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. యూనిసెఫ్ సహకారంతో పలు పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని వెల్లడిరచారు మంత్రి పొన్నం ప్రభాకర్. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే ..1. 80 లక్షల వాహనాలు ఉన్నాయని..ఒక్కొక్కటిగా వాహనాలు పరిశీలించడం కుదరదని చెప్పుకొచ్చారు. ఎవరికీ వారే స్వయంగా వాహనాల ఫిట్‌నెస్ చూసుకోవాలని.. రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వికారాబాద్ బస్సు ప్రమాదంలో ఎవరో చేసిన తప్పిదానికి అమాయకులు చనిపోయారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు, ఇతర పాఠశాలల్లోని విద్యార్థులు రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు, విద్యార్థులు అందరూ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని మార్గనిర్దేశం చేశారు. రోడ్ సేఫ్టీపై ప్రజలు, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. గూడ్స్ ఆటోలకు , తేలికపాటి వాహనాలకు మాత్రమే త్రైమాసిక టాక్స్ నుంచి లైఫ్ టాక్స్‌లోకి తీసుకుంటున్నట్లు వెల్లడిరచారు. తెలంగాణలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. దాదాపు రూ.1000 కోట్లు టాక్స్‌ను ప్రభుత్వం నష్టపోయిందని అన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ఎయిర్ క్వాలిటీ 300 దాటిందని తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈవీ పాలసీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు పెరుగుతాయని.. దీంతో కాలుష్యాన్ని అరికడుతున్నామని చెప్పుకొచ్చారు. స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని.. 15 ఏళ్లు దాటిన వాహనాలు ఈ స్క్రాప్ పాలసీలోకి వస్తాయని వెల్లడించారు.

## రక్తపుదారలు.. ఆర్తనాదాలు..

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (మణుగూరు),**

**జనవరి2 (నినాదం):**

" కెఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు మరో 40 నిమిషాల్లో చేరుకుంటారు.. మధ్యాహ్నం పరీక్ష.. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకుని, పరీక్షకు బాగా ప్రిపేర్ అయ్యారు.. ఎగ్జామ్ రాద్దామని ఉదయం కాలేజీ బస్సెక్కి బయల్దేరారు ఆ విద్యార్థులు. చదివింది మననం చేసుకుంటూ కొందరు.. స్నేహితులతో సరదా ముచ్చట్లు, ఫోన్లో పాటలు వింటూ, హ్యాపీ న్యూ ఇయర్ విషెస్ చెప్పుకుంటూ మరికొందరు.. సీట్లు లేక నిలబడన్న ఇంకొందరు.. అలా కెపాసిటికి మించి దాదాపు 60మందికిపైగా విద్యార్థులను ఎక్కించుకుని మణుగూరు నుండి

బస్సు బయల్దేరింది. ఏం జరిగిందో ఏమో ఒక్కసారిగా భారీ శబ్దంతో బస్సు కిందపడి కొంతదూరం ఈడ్చుకెళ్లింది. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే రక్తపుదారలు ఒకపక్క, ఆర్తనాదాలు మరోపక్క..." ఇది శుక్రవారం మొండికుంట వద్ద జరిగిన కెఎల్ఆర్ కాలేజీ బస్ యాక్సిడెంట్ హృదయ విధారక ఘటన తీరు ఇది. వారం నుండి బస్సు వీల్ అలైన్ మెంట్ సరిగా లేదని డ్రైవర్ చెప్తున్నా యాజమాన్యం పట్టించుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెయింటెన్స్ పేరుతో రెండు బస్సులు పెట్టాల్సిన ఉన్నా ఒక్క బస్సు పెట్టి పరిమితికి మించి ఎక్కిస్తున్నారన్న వాదనలు బలంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించి స్థానికులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు తెలిపిన వివరాల ప్రకారం..

**అసలు ఏం జరిగిందంటే...**

సుమారు ఉదయం 8 గంటలకు కెఎల్ఆర్ కాలేజీకి చెందిన బస్సు మణుగూరులో కొంత మంది విద్యార్థులను ఎక్కించుకుని బయల్దేరింది. దారిలో మరికొంత మంది విద్యార్థులను ఎక్కించుకుంటూ వస్తోంది. అలా మొండికుంట దాటి భద్రాచలం క్రాస్ రోడ్డు వద్ద ముందు ఉన్న కార్ ను ఓవర్ టేక్ చేయబోతూ ఎదురుగా వస్తున్న టూ వీలర్ ను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాద విషయం తెలుసుకున్న స్థానికులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. ఈ ప్రమాదంలో దాదాపు 32 మందికి పైగా విద్యార్థులు గాయపడగా వారిని 108వాహనాలు, ఆటోల ద్వారా భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో తీవ్రంగా గాయపడ్డవారిని భద్రాచలంలోని మీమ్స్ ప్రయివేటు ఆస్పత్రికి మెరుగైన వైద్య సేవల నిమిత్తం తరలించారు.

**గతంలో రెండు బస్సులు..**

**ఇప్పుడు ఒక్కటే..**

మణుగూరు నుండి కెఎల్ఆర్ కాలేజీకి విద్యార్థులను తీసుకెళ్లేందుకు గతంలో రెండు బస్సులు ఉండేవని విద్యార్థులు వాపోతున్నారు. కానీ ఒక నెల రోజుల నుండి ఒక్కటే బస్సులో విద్యార్థులను ఎక్కిస్తున్నారని తెలిపారు. 40మంది పట్టే బస్సులో 60 నుండి 70మంది వరకు ఎక్కిస్తున్నారని, ఒక్కో విద్యార్థికి రూ.20వేల నుండి రూ.25వేల వరకు బస్సు ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తున్నా కానీ కండీషన్ లేని బస్సులు పెట్టి మా పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం బస్సును మణుగూరు పెట్టారని, డ్రైవర్ కూడట కొత్త వారు కావడంతో ఈ ఘటన జరిగిందని, యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగా మా పిల్లల ప్రాణాలు బలయ్యే పరిస్థితి నెలకొందని వాపోయారు. పరీక్ష రాయాల్సిన విద్యార్థులు ఇలా



ఆస్పత్రిలో చేరాల్సిన పరిస్థితి దాపురించిందని, అటు పరీక్షలు కోల్పోయి ఇటు దెబ్బలు తగిలి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**కనీసం పరామర్శించని చైర్మన్..**

కళాశాలకు కేవలం 30 నుండి 35 కిలోమీటర్ల దూరంలో ఈ హృదయ విధారక ఘటన జరిగినా కనీసం కళాశాల చైర్మన్ విద్యార్థులను పరామర్శించకపోవడం పట్ల విద్యార్థి,యువజన సంఘాలు భగ్గుమన్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ ని పంపి చేతులు దులుపుకున్నారని, అడ్మీషన్లు చేయించిన వారే విద్యార్థులకు దగ్గరుండి వైద్యం చేయిస్తున్నారని ఆరోపించారు. ఫిట్నెస్ లేని విషయాన్ని గుర్తించకపోవడమే ఈ ఘటనకు కారణమని, డ్రైవర్ సైతం వారం రోజుల నుండి వీల్ అలైన్ మెంట్ సరిగా లేదని చెప్తున్నా పట్టించుకోలేదని పలువురు విద్యార్థులు సైతం ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేయాలని బస్సు యాక్సిడెంట్ కి కారణాలు ఏమిటో విద్యార్థులకు తల్లిదండ్రులకు సమాధానం చెప్పాలని పోలీస్ వారు విచారణ చేసి కారుకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

**హైదరాబాద్, నినాదం:**
ఈ నెలాఖరు కల్లా మున్సిపాలిటీల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్‌చాట్ చేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేతల వ్యవహార శైలి చూస్తున్నామని.. వారి పంతం నెగ్గించుకోవడానికి ఏమైనా చేస్తారని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే ముఖం బీఆర్ఎస్ నేతలకు లేదని ఎద్దేవా చేశారు. తమ తప్పు ఉంటే అసెంబ్లీలో నిరూపించాలని సవాల్ విసిరారు. మూసీ అంశంలో బీఆర్ఎస్ నేతలే రన్నింగ్ కామెంటరీ చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభావం కోల్పోయిందని.. ఉనికి కాపాడుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.రేగా పథకంపై, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేక బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పేదవారి పథకం గురించి బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులకు వేడి నీటిని అందించడానికి సోలార్ పవర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఇందుకోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో కనీసం గౌరవం ఇవ్వలేదని మంత్రి అడ్లూరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోలీసుల అదుపులో మరో అగ్రనేత...?

అయితే మావోయిస్టు పార్టీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ వన్ కమాండర్ బార్సే దేవా పోలీసుల అదుపులో ఉన్నట్టుగా ప్రచారం జరుగుతోంది. చత్తీస్గడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా పువర్తికి చెందిన దేవా మోస్ట్ వాంటెడ్ నక్సల్స్ నాయకుల్లో ఒకరని సమాచారం. అయితే ఈ విషయాన్ని పోలీసులుసైతం ధృవీకరించకపోవడంతో దండకారణ్యంలో ఉత్కంఠ నెలకొంది.

**ఆపరేషన్ కగార్‌తో..**

దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత కోసం ఆపరేషన్ కగార్ కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీకి చెందిన ముఖ్య నాయకుల్లో కొంతమంది జనజీవనంలోకి వస్తున్న సంగతి తెలిసిందే. అత్యంత కీలక నాయకత్వం ఎదురు కాల్పుల్లో మరణించడం పార్టీ తీరని నష్టాన్ని చవి చూస్తోంది. దేశంలో మావోయిస్టు పార్టీకి ప్రధానమైన షెల్టర్ జోన్ గా ఉన్న బస్తర్ అటవీ ప్రాంతం, అభూజామడ్ కీకారణ్యాలే కాగా... మావోయిస్టు రహిత ప్రాంతంగా చేయాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటోంది. కేంద్ర కమిటీ కార్యదర్శి బసవరాజ్, కేంద్ర కమిటీ సభ్యులు పలువురు ఎదురు కాల్పుల్లో మరణించారంటే మావోయిస్టు పార్టీ నిర్బంధాన్ని ఎదుర్కొంటుందో అర్థం చేసుకోవచ్చు. మావోయిస్టు పార్టీమిలటరీ ఆపరేషన్లలో పేరొందిన మడావి హిడ్మా గత సంవత్సరం ఏపీలోని అల్లూరి జిల్లా మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించాడు. తాజాగా హిడ్మా అనుచరుడిగా క్రియాశీలక భూమిక పోషిస్తున్న దేవా సైతం పోలీసుల అదుపులో ఉండటం చర్చనీయాంశమైంది.

**మిలటరీ కమీషన్ పగ్గాలు..**

హిడ్మా అనుచరుడిగా పార్టీలో క్రియాశీలక భూమిక పోషిస్తున్న దేవా చేతికి మిలటరీ కమిషన్ పగ్గాలు అప్పగించినట్టుగా ప్రచారం జరిగింది. అయితే దేవా ఉనికి మాత్రం ఇప్పటి వరకు బయటకు రాలేదు. తాజాగా దేవాతో పాటు మరో 14మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసు అధికారుల వద్దకు చేరుకున్నట్లు సమాచారం. చత్తీస్ గడ్ లోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతం నుండి దాదాపు 40మంది మావోయిస్టులు జనజీవనంలోకి వచ్చేందుకు ప్రయత్నించినట్టుగా ప్రచారం జరుగుతోంది. వీరిలో బార్సే దేవా సహా 15మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం.

**పక్కా సమాచారంతోనే..**

హిడ్మా అనుచరుడిగా పార్టీలో క్రియాశీలక భూమిక పోషిస్తున్న దేవా దండకాణ్యం నుండి తెలంగాణకు వచ్చినట్లు పక్కా సమాచారంతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దేవా బృందాన్ని ఇక్కడి పోలీసులు ప్రత్యేక వాసనాల్లో హైదరాబాద్ కు తరలించినట్లు సమాచారం. వీరంతా జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల సరిహద్దు



అటవీ ప్రాంతానికి చేరుకున్న సమాచారం అందుకున్న పోలీసులు వారిని పట్టుకుని హైదరాబాద్ తరలించినట్టుగా తెలిసింది.

## పెద్ద చెరువు కట్ట మరమ్మతులు చేపట్టాలని ఇన్‌చార్జ్ మంత్రికి వినతి



నిర్మల్ ప్రతినిధి,జనవరి2 (నినాదం): సోన్ మండలం కద్తాల్ గ్రామంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న పెద్ద చెరువు కట్ట మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. చెరువు కట్ట తెగిపోవడం వలన పంట పొలాలు దెబ్బతిన్నాయని, మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. పంట పొలాల్లోకి వెళ్లే రహదారులు సైతం దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. పెద్ద చెరువుపై ఆధారపడి సుమారు 150 ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేసుకుంటున్నారని, రబీ సీజన్ ప్రారంభమైందని చెరువులో నీరు లేక పంటలు ఎలా సాగు చేయాలో రైతులు ఆందోళన చెందుతున్నారని వెంటనే స్పందించి చెరువు కట్ట మరమ్మతులు చేపట్టాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ ఆది, ఆయా గ్రామాల సర్పంచ్ లు ఉన్నారు.

## ఎల్ఐసి పాలసీదారులకు సువర్ణావకాశం

### నిలిచిపోయిన పాలసీల పునరుద్ధరణకు ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాద్ జనవరి2 (నినాదం): భారతీయ బీమా రంగ దిగ్గజం ఎల్ఐసి తన పాలసీదారుల ప్రయోజనార్థం నిలిచిపోయిన (ల్యాప్స్ అయిన) పాలసీలను తిరిగి ప్రారంభించుకోవడానికి ఒక అదుతేమైన అవకాశాన్ని ప్రకటించింది. దీని కోసం 2026 జనవరి 1 నుండి 2026 మార్చి 2 వరకు ఒక ప్రత్యేక పునరుద్ధరణ కార్యక్రమాన్ని (స్పెషల్ రివైవల్ క్యాంపెయిన్) ప్రారంభించింది. వివిధ కారణాల వల్ల సకాలంలో ప్రీమియంలు చెల్లించలేకపోయిన పాలసీదారులు తమ పాత పాలసీలను పునరుద్ధరించుకుని, కుటుంబానికి పూర్తి బీమా రక్షణను కల్పించుకోవచ్చని సంస్థ తెలిపింది. ఈ ప్రత్యేక పథకం కింద నాన్-లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌లపై ఆలస్యపు రుసుము (లేట్ ఫీజు) లో రాయితీలను కల్పిస్తున్నారు. లక్ష రూపాయల వరకు ఉన్న మొత్తం ప్రీమియంపై 30 శాతం రాయితీ (గరిష్టంగా 3000 రూపాయలు), ఒక లక్ష నుండి మూడు లక్షల రూపాయల వరకు ఉన్న ప్రీమియంపై 30 శాతం రాయితీ (గరిష్టంగా 4000 రూపాయలు), మూడు లక్షల పైన ఉన్న ప్రీమియంపై 30 శాతం రాయితీ (గరిష్టంగా 5000 రూపాయలు) వరకు మినహాయింపు లభిస్తుంది. అదేవిధంగా మైక్రో ఇన్సూరెన్స్ ప్లాన్‌లకైతే ఆలస్యపు రుసుముపై 100 శాతం పూర్తి మినహాయింపు ఇవ్వడం విశేషం. మొదటిసారి ప్రీమియం చెల్లించని తేదీ నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పాలసీలను, సంబంధిత నిబంధనలు మరియు షరతులకు లోబడి ఈ ప్రచార కార్యక్రమంలో పునరుద్ధరించుకోవచ్చు. ప్రీమియం చెల్లించే కాలపరిమితిలో ఉండి, పాలసీ గడువు పూర్తికాని ల్యాప్స్ అయిన పాలసీలన్నీ ఈ పథకానికి అర్హత పొందుతాయి. అయితే వైద్యపరమైన లేదా ఆరోగ్య సంబంధిత నిబంధనలలో ఎలాంటి రాయితీలు ఉండవు. పాలసీదారులు తమ కుటుంబాల ఆర్థిక భద్రత కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎల్ఐసి కోరింది.

## 304 డిస్ట్రిక్ట్ కరీంనగర్ గవర్నర్, కేబినెట్ కమిటి ప్రమాణోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ప్రోగ్రాం చైర్మన్ బుర్ర జగదీశ్వర్ గౌడ్, గొట్టే ముక్కల రవీందర్







సుల్తానాబాద్, జనవరి 02(నినాదం): 304 డిస్ట్రిక్ట్ కరీంనగర్ గవర్నర్, కేబినెట్ కమిటి ప్ర మాణోత్సవ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ప్రోగ్రాం చైర్మన్. బుర్ర జగదీ శ్వర్ గౌడ్, సెక్రటరీ గొట్టే ముక్కల రవీందర్ లువాకర్అసోసియేషన్ సభ్యు లకు పిలుపునిచ్చారు. 304 డిస్ట్రిక్ట్ కరీంనగర్ వా కర్స్ ఇంటర్నే షనల్ కేబినెట్ జనవరి 4న సాయం త్రం 6 గంటలకు నూతనంగా ఏర్పడిన 304 డిస్ట్రి క్ట్ కరీంనగర్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు కేబినెట్ ఇన్నలేషన్ ప్రోగ్రాంలో ఐపిడిఆర్ రవిరా జా, పిఎల్పి ప్రభావతి హాజర వుతున్న ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందరరేగా సుల్తానాబాద్ లో వారు మాట్లాడుతూ, నడ వండి.. నడిపించండి అనే నినాదం తో యోగ, జిమ్ సిమ్మింగ్ లాఫింగ్ క్లబ్ లతో పాటు కలిసి ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించాలని అ న్నారు. 303 వరంగల్ జిల్లా ఉన్న పరిస్థితిలో ప్రతి సమావేశానికి వరంగల్ కు వెళ్లవలసి వస్తుందద ని, దానివలన ఆర్థిక భారం పడి సేవా కార్యక్రమాలు వెనుకబడడంజరిగిందనీ వారు పేర్కొన్నారు. 304 కరీంనగర్ జిల్లా గవర్నర్ అన్నమనేని సుధా కర్ రావు, జిల్లా కేబినెట్ సెక్రటరీ గొట్టిముక్కుల రవీందర్, గుడిపాటి రమణారెడ్డి, ఎలక్ట్ గవర్నర్ బుర్ర జగదీశ్వర్ గౌడ్ పి ఆర్ ఓ వారు ఫౌండేషన్ గా ఏర్పడి నూతన జిల్లా ఏర్పాటు చేయవలసింది గా ఆర్థిక భారాన్ని ఓర్చుకొని మీ అందరి సహకా రంతో వాకర్ ఇంటర్నేషనల్ సూచన మేరకు 36 సంఘాల ఏర్పాటు చేసి ముందు పోవడం జరిగిం దని, అందులో భాగంగానే కరీంనగర్ కేంద్రంగా 9 రెవెన్యూ జిల్లాలు 304 జిల్లాను ఏర్పాటు చేసినం దుకు సంతోషిస్తున్నామని వారు అన్నారు. అలాగే కరీంనగర్లోని అలుగునూర్ ఎమ్మార్ ఉన్నతి ఫంక్ష న్ హాల్ లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్ర మానికి గవర్నర్ భారతి , 304 డిస్ట్రిక్ట్ కరీంనగర్ వా కర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రా వు, ఎలెక్ట్ గవర్నర్ గుడిపాటి రమణారెడ్డిల ఆధ్వ ర్యం లోజరిగే కేబినెట్ సభ్యుల ప్రమాణ స్వీకారో త్సవ కార్యక్రమానికి 9 జిల్లాల పరిధిలోని 40 వా కర్ అసోసియేషన్ సభ్యులు హాజరుకావాలని చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, గొట్టి ముక్కుల రవీందర్ కోరారు.

## సింగరేణి.. ఉత్పత్తితో పాటు గ్రామాల అభివృద్ధే ధ్యేయం

### 1 కోటి 59 లక్షల మొక్కలు నాటాం
### సింగరేణి ప్రభావిత గ్రామాలలో 7 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు
### ఆర్ జీ.వన్. జీఎం.లలిత్ కుమార్





గోదావరిఖని, జనవరి2 (నినాదం): సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి తో పాటు ప్రభావిత గ్రామాల అభివ ృద్ధికి క ృషి చేస్తుందని రామగుండం సింగరేణి ఏరియా జీఎం లలిత్ కుమార్ అన్నారు. గోదావరిఖని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వార్షిక బొగ్గు ఉత్పత్తి పై వివరాలను వెల్లడించారు. రామగుండం ఏరియాకు సింగరేణి సంస్థ నిర్దేశించిన 33 లక్షల 24 వందల టన్నుల బొగ్గు ఉత్పత్తి కి గాను 29 లక్షల 62 వేల 971 టన్నుల బొగ్గు ఉత్పత్తి ని సాధించి 90 శాతం గా నిలిచిందన్నారు. సి ఎస్ ఆర్ లో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో రాజీవ్ రహ దారి వెంబడి 1కోటి 59 లక్షల మొక్కలు నాటించడం జరిగిందన్నారు. సింగరేణి ప్రభావిత గ్రామాలలో 7 కోట్ల వ్యయంతో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు సీఎం తెలిపారు. రామగుండం ఏరియాలో 7 నూతన చెరువులకు గాను 6 చెరువులు పూర్తి చేసామన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి కి సహకరిస్తున్న అధికారులకు, కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తో పాటు అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జియం కే. చంద్రశేఖర్, ఏజీఎం (ఐఈ) ఎ.ఆంజనేయులు, ఏసీఎంఒ, బి. అంబిక, డీజీఎం (సివిల్).కె.డి.ఎన్. వరప్రసాద్, డీజీఎం(ఫారెస్ట్రీ), బి. కర?, డీజీఎం (ఏరియా వర్క్ షాప్) జితేందర్ సింగ్, డీజీఎం (ఫైనాన్స్), ధనలక్ష్మిభాయి, డీజీఎం (ఎక్స్‌ప్లోరేషన్), టి. రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ ఎం. వీరారెడ్డి, పర్సనల్ జనరల్ మేనేజర్, ఎం. రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, వేణు, సీనియర్.పి.ఓలు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు, ఎస్ఓఎం(క్వాలిటీ), బి.బ్రహ్మాజీ, డీజీఎం (సీఎస్పీ). యస్. నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ

### భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన





మహబూబాబాద్, జనవరి 2(నినాదం): శుక్రవారం పట్టణం లోని గీతాంజలి స్కూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీట్ బెల్ట్ వాడకం పై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంఇఓ వెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు షీటీం సేవలను ధైర్యంగా వినియోగించుకోండి

### విద్యార్థినుల భద్రతే దేశ భవిష్యత్తు
### డీసీఆర్బి డీఎస్పీ బాలాజీ





వనపర్తి ప్రతినిధి, జనవరి 2(నినాదం) మహిళలకు అండగా నిలుస్తున్న పోలీసు షీ టీం సేవలను ధైర్యంగా వినియోగించుకోవాలని డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ కోరారు. జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ఆదేశాల మేరకు షీ టీం, భరోసా సెంటర్, ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో శుక్రవారం మహిళలు, బాలికలకు భద్రతా భరోసా కల్పించే లక్ష్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడారు. మీరు భయపడాల్సిన అవస ఓరం లేదని, మీరు మాట్లాడితే పోలీస్ శాఖకు వినిపిస్తుందనే నమ్మకాన్ని కలిగించారు. ఒక మహిళ భయంతో మౌనంగా ఉండకూడదని, ఒక బాలిక కన్నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితి రాకూడదని, అందుకే పోలీస్ శాఖ మీ పక్కనే ఉంది మీ వెనుకే నిలబడి ఉందని చెప్పారు. షీ టీం అంటే కేవలం పోలీస్ యూనిట్ కాదు ఇది ఒక ధైర్యం ఒక భరోసా ఒక ఆశ అని అన్నారు. ఈవ్‌టీజింగ్, స్టాకింగ్, వేధింపులు, ఆన్‌లైన్ బెదిరింపులు ఎదురైనప్పుడు ఇది చిన్న విషయం అని అనుకోకండని, మీ బాధను ఎవరికైనా చెప్పాలంటే పోలీసులే మీ మొదటి మిత్రులని ఆయన గుర్తు చేశారు. సైబర్ నేరాలు పెరుగుతున్న ఈ రోజుల్లో ఫేక్ ఐడీలు, మోసపూరిత లింకులు, బ్లాక్‌మెయిల్, మోరిరేగ్ వంటి ప్రమాదాల నుంచి మీరు జాగ్రత్తగా ఉండాలని, అనుమానం వచ్చిన క్షణమే ముందుకు రావాలన్నారు. వెనక్కి తగ్గవద్దని, భరోసా సెంటర్ మీ కోసం ఉందని,ఇక్కడ న్యాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, అవసరమైతే ఆశ్రయం కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ఏ హెచ్ టి యు, భరోసా సెంటర్ కలిసి మహిళల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. మహిళల భద్రత ఒక్క పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని, ఇది తల్లిదండ్రులది, విద్యాసంస్థలది, సమాజం మొత్తానిదని చెప్పారు. భయం కాదు ధైర్యాన్ని ఎంచుకోండని, మౌనం కాదు మీ గొంతును వినిపించండని, పోలీస్ శాఖ మీకోసం ఎప్పుడు ఎల్లప్పుడూ ఉంటుందని డిఎస్పీ బాలాజీ చెప్పారు. షీ టీం ఎస్సై అంజద్, షీ టీం సిబ్బంది శ్రీనివాసులు, శ్రీశైలం చారి, యాదిరెడ్డి, భవిత, సతీష్, భరోసా సిబ్బంది తదితరులు పాల్గొని భరోసా కల్పించారు

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 31.12.2020 | డిమాండ్ నోటీసు తేదీ: 09.12.2025 |
|---|---|---|
| **(1) మేఘా సొల్యూషన్స్, ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్: భాకి స్వామి,** వయస్సు: 42 సంవత్సరాలు, నివాసం: 4-36-253/ఎ, రిక్షా పుల్లర్స్ కాలనీ, బాలానగర్ టౌన్‌షిప్, జగద్గిరిగుట్ట, రంగారెడ్డి-500037, 9441034086. **(2) భాకి స్వామి, తండ్రి సోమయ్య భాకి,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 4-36-253/ఎ, రిక్షాపుల్లర్స్ కాలనీ, జగద్గిరిగుట్ట, బాలానగర్ టౌన్‌షిప్, రంగారెడ్డి-500037, బి/ఓ: "మేఘా సొల్యూషన్స్" యొక్క యజమాని, నెం. పైన తెలిపిన నివాస చిరునామా | రావలసిన బకాయి మొత్తం రూ. 40,09,167/- | రుణము మొత్తం రూ. 10,00,000/- |

వలె, 9949621252. **(3) పృధ్వీధర్ పసుపులేటి, తండ్రి వెంకటేశ్వర్లు పసుపులేటి,** వయస్సు: 52 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 8-3-231/5/ఎఫ్/1, శ్రీ కృష్ణ నగర్, యూసుఫ్‌గూడ, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం దగ్గర, హైదరాబాద్.500045, ఓ/ఓ. "రెలిగేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్", "ఎబిడిఎం బిజినెస్" గా పని చేస్తున్నారు, ఎంప్లాయి కోడ్: 516673, నెం. 5వ అంతస్తు, 19 చౌలా హౌస్, నెహ్రూ ప్లేస్, బేగంపేట్, హైదరాబాద్, 7207473789. **(4) భాకి విజయ @అలియాస్ బుర్మా విజయ, భర్త భాకి స్వామి, తండ్రి సోమయ్య,** వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: చిరునామా-1: ఇంటినెం. 4-36-253/ఎ, రిక్షాపుల్లర్స్ కాలనీ, జగత్‌గిరిగుట్ట, బాలానగర్ టౌన్‌షిప్, రంగారెడ్డి-500037, **చిరునామా-2:** నెం. పాకాల, పాకాల, వరంగల్-506222, 6301745910, 9949621252.
....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు

**LBNGRTF2001310009 - స్థిరాస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద, బాలానగర్ మం॥, కూకట్‌పల్లి గ్రా॥, జగద్గిరిగుట్ట, రిక్షాపుల్లర్స్ కాలనీ వద్ద 60 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల విస్తీర్ణము, మొత్తం బిల్టప్ ఏరియా 1620 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్‌తో (గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులు కలిగిఉన్నాయి) ఇంటి నెం. 4-36-253/ఎ (పిటిఐఎన్ నెం. 1140410775) యూపదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** రాజేందర్ యొక్క ఇల్లు, **పడమర వైపు:** షబ్బీర్ యొక్క ఇల్లు, **ఉత్తరం వైపు:** 15'.0" వెడల్పు రోడ్డు, **దక్షిణం వైపు:** దేవయ్య యొక్క ఇల్లు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 02.01.2026 — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ & వరంగల్ — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేదీ: 31.08.2018 | డిమాండ్ నోటీసు తేదీ: 03.12.2025 |
|---|---|---|
| **(1) పసల బెన్ జాన్సన్, తండ్రి పసల డెన్నిస్,** వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: **చిరునామా-1:** ప్లాట్ నెం: 294, ఫ్లాట్ నెం: 501, 5వ అంతస్తు, భవానీ హైట్స్, పి & టి కాలనీ, మేడిపల్లి గ్రా॥, ఘట్‌కేసర్ మం॥, కె వి రంగారెడ్డి, తెలంగాణ-500098, **చిరునామా-2:** నెం. ప్లాట్ నెం. 331, సాయి ఐశ్వర్య కాలనీ, రోడ్ నెం. 7, పీర్జాదిగూడ, ఘట్‌కేసర్, కె.వి. రంగా రెడ్డి, తెలంగాణ-500098, ఫోన్: 7702473997, **చిరునామా-3:** నెం. ప్లాట్ నెం: 289, వెంకటేశ్వర ఆర్కేడ్, ఫ్లాట్ నెం. 201, రెండవ | రావలసిన బకాయి మొత్తం రూ. 69,55,378/- | రుణము మొత్తం రూ. 15,00,000/- |

అంతస్తు, కాకతీయ హాస్పిటల్, పి అండ్ టి కాలనీ, మేడిపల్లి, బోడుప్పల్, కెవి రంగారెడ్డి, బి/ఓ: "మెస్సర్స్ ఫాసినోవాయునిసెక్స్ సెలూన్ & స్పా" యొక్క యజమాని (బ్యూటీ పార్లర్ & బ్యూటీ ట్రీట్‌మెంట్) నెం. ప్లాట్ నెం: 6, రమాదేవి ప్లాజా, బోడుప్పల్, రంగారెడ్డి, కాకతీయ హాస్పిటల్ దగ్గర, పీర్జాదిగూడ, హైదరాబాద్-500092, ఫోన్ :7702473997. **(2) పి డెన్నిస్ @అలియాస్ పసల డెన్నిస్, తండ్రి పసల శౌరయ్య,** వయస్సు: 64 సంవత్సరాలు, వృత్తి: రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: **చిరునామా-1:** ప్లాట్ నెం: 294, ఫ్లాట్ నెం: 501, 5వ అంతస్తు, భవానీ హైట్స్, పి & టి కాలనీ, మేడిపల్లి గ్రామం, ఘట్‌కేసర్ మండలం, కె వి రంగా రెడ్డి, తెలంగాణ-500098, **చిరునామా-2:** 11-31, ఓం విహార్ కాలనీ, ఘట్‌కేసర్ మండలం, మేడిపల్లి, రంగారెడ్డి-500098, ఫోన్: 9989686020. **(3) బొక్క సత్తి రెడ్డి, తండ్రి బొక్క ముత్యం రెడ్డి,** వయస్సు: 56 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 3-160, బూడెన్, పోచంపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా - 508284, ఫోన్: 9848964655.
....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు

**ATTAPTF1711100001 - స్థిరాస్తి యొక్క వివరణ:** యాదాద్రి భువనగిరి జిల్లా, నేలపట్ల గ్రామపంచాయతీ క్రింద, చౌటుప్పల్ రెవెన్యూ మండలం, నేలపట్ల గ్రామం వద్ద సర్వే నెం. 114 లో 1573 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 1315.02 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాటు యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** 15' వెడల్పు రోడ్డు మరియు బాలగోని రామచంద్రం యొక్క ఇల్లు, **పడమర వైపు:** 15' అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం వైపు:** వంగు మారయ్య యొక్క ప్లాటు, **దక్షిణం వైపు:** బొత్తల రాములు యొక్క భూమి.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 02.01.2026 — అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ & యాదాద్రి — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## గ్యాస్ సిలిండర్ పొందాలంటే ఓటీపీ తప్పనిసరి

### ఈ-కేవైసీ చేయించుకొనియెడల గ్యాస్ సరఫరా కష్టం...
### ఈ-కేవైసీ పెండింగ్ ఉన్న వినియోగదారులు తప్పకుండ చేయించుకోవాలి







దమ్మపేట, జనవరి 2(నినాదం): వంట గ్యాస్ వినియోగదారులు గ్యాస్ పొందాలంటే ఇకపై ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, అలాగే బుకింగ్ అనంతరం ఓటీపీ డెలివరీ కోడ్ తప్పనిసగా చెప్పాల్సి ఉంటుందని శ్రీ సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ వారు తెలియజేశారు. మండల పరిధిలోని నల్లివారిగూడెం, అర్బన్ కాలనీ లో శుక్రవారం వంట గ్యాస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వంటగదిలో పాటించవలసిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి గ్యాస్ వినియోగదారులు 5 సంవత్సరాలకు ఒకసారి భారత్ గ్యాస్ వారు సూచించన సురక్షా పైపులను వాడాలని, మరియు మ్యాన్డేట్రి ఇన్స్పెక్షన్ కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ-కేవైసీ తప్పనిసరి అంతరాయం లేని గ్యాస్ డెలివరీ కొరకు ఈకేవైసి పెండింగ్ ఉన్న గ్యాస్ వినియోగదారు వెంటనే గ్యాస్ కంపెనీ వద్దకు వెళ్లి ఈ కే వై సి పూర్తి చేయించుగోలరు.

**గ్యాస్ సిలిండర్ బుకింగ్ సులభమైన విధానం..**
గ్యాస్ సిలిండర్ బుక్ చేయడం ఇప్పుడు చాలా సులభం. కంపెనీ కి సంబంధించిన మిస్డ్ కాల్ నంబర్లు ఇలా ఉంటాయి. భారత్ గ్యాస్ వినియోగదారులు 7710955555 కు మిస్డ్ కాల్ ఇవ్వండి. బుక్ చేసిన వెంటనే మీ మొబైల్ ఫోన్ కు కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది, అందులో డెలివరీ కోడ్ వస్తుంది. గ్యాస్ డెలివరీ అయినా సమయంలో ఆ కోడ్ ను డెలివరీ బాయ్ షేర్ చేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా సకాలంలో గ్యాస్ బుక్ చేసుకొని సంబంధిత ఓటీపీ ని గ్యాస్ డెలివరీ అనంతరం చెప్పి సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ పాలనను చీదరించుకుంటున్న ప్రజానీకం

### 'కార్పోరేషన్' పై గులాబీ జెండా ఎగరడం ఖాయం
### రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన అట్టర్ ఫ్లాప్
### ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువేళ్లాలి
### రామగుండం నియోజకవర్గంలో డైవర్షన్ పాలిటిక్స్
### మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్



యైటింక్లయిన్ కాలనీ,జనవరి 02(నినాదం): రాబోవు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించి గులాబీ జెండా ఎగురావేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ సర్కార్ విధ్వంసాలు సృష్టిస్తూ ప్రజలను తీవ్రంగా మోసం చేస్తుందని మండిపడ్డారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు గులాబీ సైనికులు సిద్ధం కావాలని, త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలకు రెండేళ్లు రేవంత్ సర్కార్ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. నాడు జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తొలి సీఎం కేసీఆర్ పట్టుబట్టి కారుణ్య నియామకం ద్వారా మళ్లీ అమలు చేయించి సింగరేణి సంస్థకు పురుడు పోశాడని, కాంగ్రెస్ ప్రభుత్వం కారుణ్య నియామకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. అమలు కాని ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి విధ్వంస పాలనతో రెండేళ్లు గడిపిందని, ఈ రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. రామగుండం నియోజకవర్గంలో రెండేళ్లలో జరిగిన అభివ ృద్ధి ఏమిటో చెప్పుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. రామగుండం కార్పొరేషన్ కు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను చీల్చేందుకు అధికారం అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తున్నారని, ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు కార్యకర్తలు బాధ్యత తీసుకొని ప్రజల్లోకి వెళ్లి వివరించాలని సూచించారు. రామగుండం కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగురాలని, గులాబీ సైనికులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుకోరుకంటి చందర్ గారు దిశానిర్దేశం చేశారు. ఈనెల 10వ తేదీన మరొకసారి సమావేశమై ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ముందుకు సాగెందుకు విధివిధానాల పై కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇక్కడ రెండేళ్లుగా సాగుతున్న విధ్వంస పాలనకు చరమగీతం పాడాలన్నారు. అధికార బలం, ధన బలంతో ఓట్లను దండుకునేందుకు ప్రయత్నాలు చేస్తారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి రామగుండం కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగురవేసే విధంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే బిఆర్ఎస్ విజయానికి బాటలు వేస్తాయని అన్నారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించినా అధైర్య పడవద్దని, పార్టీ పరంగా అన్ని విధాలా ప్రతీ కార్యకర్తకు బిఆర్ఎస్ నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పట్టణ బిఆర్ఎస్, దాని అనుబంధ సంఘాల నాయకులు మాజీ కార్పొరేటర్లు నారాయణ దాసు మారుతీ, మండల కిషన్ రెడ్డి, కొండ్ర స్టాలిన్ గౌడ్, బాదే అంజలి దేవి, నాయకులు పులి రాకేష్, గూడెల్లి రామచందర్, ముత్యాల గౌడ్, కుమార్ నాయక్, ముక్కెర మొగిలి, దాసరి రాజమౌళి, బాలరాజు, సుజాత, స్వరూప, రోజా, రవి తదితరులు పాల్గొన్నారు.

## గుండాల పిఏసిఎస్‌లో యూరియా కొరత లేదు

### నిలువ ఉన్న యూరియాను చూపిస్తున్న ఏడిఏ తాతారావు



**గుండాల, జనవరి 2 (నినాదం):** వర్షాకాలం సీజన్లో యూరియా సరఫరా చేయడంలో గుండాల పిఏసిఎస్ నెంబర్ వన్ స్థానంలో అందించిందని మణుగూరు ఏడిఏ తాతారావు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఏసిఎస్ లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.అక్టోబర్ నెలలోనే వేసంగి మొక్కజొన్న కోసం ప్రవేట్ డీలర్ల వద్ద10493 బ్యాగులు పిఏసిఎస్ లో 1508 బ్యాగులను అందుబాటులో ఉంచామన్నారు. ప్రజెంట్ ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద 890 పిఏసిఎస్ లో 1181 యూరియా బ్యాగులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఒక్క యూరియా బస్తా ధర రూ.266.50 మాత్రమే అన్నారు. రైతులు ఎరువుల కోసం దిగులు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఈనెల ఏడు నుంచి ముగుస్తుందని తెలుసుకున్న రైతులు ఈ నెలాఖరు వరకు కొనుగోలు కేంద్రం కొనసాగించాలని ఏడిఏ ముందు మొరపెట్టుకోగా ఈ విషయాన్ని కలెక్టర్ ద ృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేసేలా కృషి చేస్తామన్నారు. పిఏసిఎస్ లో మొక్కజొన్న క్వింటా 2400 ఉండగా బయట వ్యాపారస్తులు 1800 ధర పెట్టడంతో క్వింటాకు 600 రూపాయలు నష్టపోతున్నమని రైతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటరమణ, ఏఈవో లు, పిఏసిఎస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ మండల సర్పంచ్‌ల ఫోరం కార్యవర్గం ఎన్నిక



**ఆర్మూర్, జనవరి 2 ( నినాదం) :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల సర్పంచుల ఫోరం కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం నిర్వహించడం జరిగింది. భీమ్గల్ మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా పిప్రి సర్పంచ్ అరిగేల జనార్దన్, ఉపాధ్యక్షులుగా సికింద్రాపూర్ తండా భూక్యా రమేష్, ప్రధాన కార్యదర్శిగా పల్లికొండ సర్పంచ్ పిండి అశోక్, కార్యదర్శిగా చెంగల్ సర్పంచ్ దుమాల రాజు, కోశాధికారి గా బాబాపూర్ సర్పంచ్ సమీర్, గౌరవ అధ్యక్షులుగా బాబానగర్, పురానిపేట్ సర్పంచ్ లు శ్రీరాం అరవింద్, బుర్ర దేవేందర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన మండల సర్పంచుల ఫోరం కార్యవర్గ సభ్యులకు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూల మాలలు వేసి, శాలువాలు కప్పి, సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సర్పంచుల ఫోరం కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ, సర్పంచ్ ల సంక్షేమం, హక్కుల కొరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల సర్పంచ్ లు వన్నెల జనార్దన్, చరణ్ గౌడ్, గడాల ప్రసాద్, కార్తీక్, రాజారెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా నేతలు

### నియోజకవర్గ సమస్యలపై సీఎంకు విన్నవించిన నాయకులు



**ఆర్మూర్, జనవరి2 (నినాదం):** ఉమ్మడి జిల్లాలకు చెందిన కామారెడ్డి మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి గురువారం రోజున హైదరాబాద్ తరలివెళ్లి, రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డిని కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందించి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు సీఎంకు తెలియజేశారు. అనంతరం కొద్దిసేపు సీఎంతో ఆయా నియోజకవర్గాల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించారు. సమాచార అభివ ృద్ధికి నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని నాయకులు తెలియజేశారు.

# రైతులకు యూరియా అందేలా పటిష్టచర్యలు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయొద్దు

### అందుబాటులో 13 వేల 180 మెట్రిక్ టన్నుల స్టాక్, ఆందోళన అవసరం లేదు





**ఖమ్మం ప్రతినిధి, జనవరి 2 (నినాదం):** సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు జిల్లా కలెక్టర్, కొణిజెర్ల మండలం కొణిజెర్ల, గోపవరం సహకార పర పతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థా యిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తు న్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతం లో మన దగ్గర ఉన్న స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మొక్క జొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజెర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయిం ట్స్ ఏర్పాటుకు చేశామని, ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీరా?నికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టా మని, కొణిజెర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్లు ఏర్పా టు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు యూ రియా కోసం రైతులు ఏసమయం లో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరి యా అందుబాటు లో ఉందని తెలిపారు. రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీరా?నికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ అవసరా ల కోసం మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలని, అధికంగా యూరియా వాడకం వల్ల పంట సైతం దెబ్బ తింటుందని తెలిపారు. భవిష్యత్తులో యూరియా దొరుకు తుందో లేదో అనే అనుమానంతో ప్రస్తుతం అధికంగా కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటే యూరియా యొ క్క నాణ్యత దెబ్బ తిని పంట నష్టం వచ్చే అవకాశం ఉందని, రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహ సీల్దార్ అరుణ, సంబంధిత అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీచేసిన డి.ఎం.హెచ్.ఓ.



**ఖమ్మం జనవరి 02(నినాదం):** ఖమ్మం పట్టణంలోని శ్రీజ ఫర్టిలిటీ సెంటర్, వైరా రోడ్, గుర్రం డెంటల్ కేర్ మరియు స్టార్ డయాగ్నొస్టిక్ ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి.రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్యసేవలు, రికార్డుల నిర్వహణ, పారిశుద్యం, సిబ్బంది హాజరు, వైద్యసేవల కోసం తీసుకుంటున్న ధరల పట్టిక, అందుబాటులో వున్న నిపుణులైన డాక్టర్ల వివరాలను తెలిపే పట్టికలను పరిశీలించారు. హాస్పిటల్ సేఫ్టీ పరికరాలను, వైద్య పరికరాలను, పేషంట్లకు త్రాగునీరు, వెయిటింగ్ హాల్ లో చైర్లు, సరైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా ధరల జాబితాను స్పష్టంగా ప్రదర్శించి, అదే ప్రకారం రుసుములు వసూలు చేయాలని సూచించారు. ఇచట "లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు – ఇది పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం ప్రకారం శిక్షార్హ నేరం" అనే బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వాహణను నిబంధనల ప్రకారం సక్రమంగా చేపట్టాలని, స్కానింగ్ సేవలకు హాజరయ్యే రేడియోలాజిస్టుల పూర్తి వివరాలు డి.ఎం.హెచ్.ఓ. ఆఫీస్లో అందించాలని తెలిపారు. ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన నమోదిత వైద్యుల సేవలే అందించాలనీ, అనధికార వైద్యుల ద్వారా సేవలు అందించరాదని స్పష్టం చేశారు. చట్టనిబంధనలను ఉల్లంగించినట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఆసుపత్రులపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపడతామని, ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్యసేవలు అందించాలని, ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, శ్రీజ ఫర్టిలిటీ సెంటర్ డా. కె. శ్వేత, గుర్రం డెంటల్ కేర్ హాస్పిటల్ డా.సునీల్ కుమార్ మరియు స్టార్ డయాగ్నొస్టిక్ ప్రైవేట్ ఆసుపత్రి డా. ప్రవీణ్ రెడ్డిలకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ నియమ నిబంధనల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు వివరించారు.

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్



**ఖమ్మం ప్రతినిధి, జనవరి2 (నినాదం):** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్ష లు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యూనియన్ నాయ కులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశె ట్టిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సమగ్ర అభివ ృద్ధికి కలెక్టర్ చేపడుతున్న కార్యక్రమాలను యూనియన్ నాయకులు ప్రశంసిం చారు. జిల్లా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో కలెక్టర్ పాత్ర విశేషమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజల అభ్యున్నతికి క ృషి కొనసా గించాలని కోరారు.విద్య, వైద్యం, వ్యవసాయం, సామాజిక సంక్షేమ రంగాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతం గా అమలు చేస్తునందుకు కలెక్టర్ని యూనియన్ నాయకులు అభినందించారు. అలాగే పారదర్శక పరిపాలన, ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కలెక్టర్ నిబద్ధతను కొనియాడారు. జిల్లా అభివ ృద్ధి కార్యక్రమాల్లో టీఎన్జీవోస్ యూనియన్‌తో పాటు జిల్లా ఉద్యోగులు ఎల్లప్పుడూ తమ వంతు కృషి చేస్తారని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులను పుష్ప గుచ్ఛాలతో సత్కరించి, పదివేల రూపాయల విలువైన వెయ్యి నోట్ పుస్తకాలను అందజేశారు.ఈ కార్య క్రమం లో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, అసో సియేటెడ్ అధ్యక్షులు కొమరగురి దుర్గాప్రసాద్, సెంట్రల్ యూనియన్ కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, లలిత కుమారి, అస్లాం ఖాన్, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, కోణార్ హరికృష్ణ, భూస చంద్రశేఖర్, రాధికా రెడ్డి, మహిళ కన్వీనర్ మంజుల, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాక ృష?, టీఎ న్జీవోస్ నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి, కార్యదర్శి ఆంజ నేయులు, హాస్టల్ వెలోర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నాగేశ్వరరావు, మెడికల్ ఫోరం అధ్యక్షులు సైదులు, మున్సి పల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు ఫజల్‌తో పాటు యూని యన్ నాయకులు కొప్పుల దిలీప్, వి. శంకర్, కే. తిరుపతిరావు,ఎస్.కే. జిలాని, యాకూబ్, వెంకటరెడ్డి, అ బ్దుల్ సత్తార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా ఐకెపి నూతన సంవత్సర వేడుకలు



**ఆర్మూర్, జనవరి 2(నినాదం):** నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఎర్గట్ల మండలం లోని దొంచంద గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పౌష్టికాహార లోపం ఉన్న పిల్లల గుర్తించి, ఎస్.ఏ.ఎం. ఎం.ఏ. ఎం. సర్వే చేసి, సర్వేలో భాగంగా గుర్తించిన ఎనిమిది మంది పోషకాహార లోపం ఉన్న పిల్లలతో ఐకెపి, ఎపిఎం కుంట గంగాధర్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ పెదకాపు శ్రీనివాసరెడ్డి,సొసైటీ డైరెక్టర్లతో కలిసి పౌర?మి ఆహారం లోపం ఉన్న పిల్లలతో నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. ఐకెపి. ఏపీఎం ఆధ్వర్యంలో, ఐకెపి సీసీలు, సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, వివో లతో కలిసి, పౌష్టికారం లోపం ఉన్న పిల్లలతో నూతన సంవత్సర వేడుకలు వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. ఏ.ఎం. కేటగిరీలో ఉన్న ఎనిమిది మంది పిల్లలకు పల్లి పట్టీలు, నువ్వుల పట్టీలు,వంటి ఐరన్ గల పౌష్టికాహారాన్ని, అరటి పండ్లను అందజేశారు. అంగన్వాడీ పిల్లల సమక్షంలో సర్పంచ్,సొసైటీ డైరెక్టర్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకోవడంతోపాటు ఎం.ఏ. ఎం. గల పిల్లలకు పౌష్టికాహార లోపాన్ని నివారించడానికి అంగన్వాడి ద్వారా పౌష్టికాహారం అందించి, బాలమ ృతం,కోడిగుడ్లు,పాలు ఆ పిల్లలకు తప్పనిసరిగా అందించాలని,తల్లిదండ్రులు ఆకుకూరలు పప్పులు, సహజంగా లభించే పండ్లను అందించాలని, పౌష్టిక ఆహారం లోపం పిల్లల తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న 8 మంది చిన్నారులను ఐకెపి ద్వారా నెల రోజులపాటు దత్తత తీసుకొని అదనపు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం.కుంట గంగాధర్, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, సీ.సీ.రవి కుమార్, అధ్యక్షురాలు, ఎర్గట్ల మండల వివోఏలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ అబ్దుల్ కబీర్ నాలుగో సంస్మరణ సభ

### కబీర్ సేవలను కొనియాడిన వక్తలు



**దమ్మపేట, జనవరి 2 (నినాదం):** మండల కాంగ్రెస్ నాయకుడు దివంగత నేత మహమ్మద్ అబ్దుల్ కబీర్ నాలుగోవ సంస్మరణ సభ మండల కేంద్రంలోని ఉలవల రాంబాబు హోటల్ వద్ద శుక్రవారం కబీర్ స్నేహితులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు కబీర్ ఉదార స్వభావాన్ని గురించి ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ క్రమంలోనే స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ మరణించినా.. ప్రజల హ ృదయాలలో జీవించే వ్యక్తులు కొందరే ఉంటారని, మరణించిన వ్యక్తికి సంస్మరణ సభలను ఏర్పాటు చేసి ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం లోనే ఆయన గొప్పతనం పలువురికి అర్థం అవుతుందని అన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం వెనకడుగు వేయని మహా నాయకుడు కబీర్ అని అన్నారు అనంతరం మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆయనను నమ్ముకున్న వారి కోసం తుది శ్వాస వరకు ఆదరాభిమానాలతో జీవించిన మహా నాయకుడు మహమ్మద్ అబ్దుల్ కబీర్ అని అన్నారు. వ్యవసాయ రంగంలో ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహమ్మద్ అబ్దుల్ కబీర్ కుటుంబానికి పెద్దదిక్కుగా కడవరకు నిలిచారని ఆయన చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం ఉన్న యువకులు ముందుకు సాగాలని అన్నారు. తొలుత కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కబీర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని పూష్పాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రహీం, మండల కాంగ్రెస్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అత్తులూరి వెంకట రామారావు, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీను, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్, సేవాదళ్ నాయకులు ఉలవల రాంబాబు, పాస్టర్ దేవయ్య, పాకనాటి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు షేక్ గోరే, ఎస్సీ సెల్ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, ఎలికె ఏసు పాదం, మాజీ సర్పంచ్ సోయం రాజు, వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్





### కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**మహబూబాబాద్, జనవరి 2(నినాదం):** శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భుక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీలం దుర్గేష్ ముదిరాజ్ , బిఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచ్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు,నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర పశుసంవర్ధ, క్రీడా శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ వాకిటి శ్రీహరి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవ రెడ్డి ,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పిఎస్ఈఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్, పిసిసి మెంబర్ దస్రు నాయక్,మేకల వీరన్న యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి అధికార ప్రతినిధి



**ఆర్మూర్, జనవరి 2 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు బాల్కొండ నియోజకవర్గం లోని కమ్మర్పల్లి మండల కేంద్రంలో చెందిన టిపిసిసి అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ రాష్ట్ర సీఎంకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన బాలకొండ ఎమ్మెల్యే



**ఆర్మూర్, జనవరి 2(నినాదం) :** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన అంకడి రాజేందర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నేపథ్యం లో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్సలు చేయిస్తున్నారు. రాజేందర్ కిడ్నీ సంబంధిత చికిత్సకు అధిక డబ్బులు అవసరం ఉన్న నేపథ్యంలో, నిరుపేద కుటుంబానికి చెందిన అంకడి రాజేందర్ కుటుంబ సభ్యులు స్థానిక నాయకుల ద్వారా బాల్కొండఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి కలిసి తమ గోడును మొరపెట్టుకున్నారు. దీంతో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పందించి బాధ్యత కుటుంబమైన అంకడి రాజేందర్ కుటుంబ సభ్యులకు మెరుగైన చికిత్స నిమిత్తం ఒక లక్ష పదివేల రూపాయల ఎల్లోసి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి, కృషి చేసిన టిఆర్ఎస్ నాయకులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆయకట్టు ప్రతి ఎకరాకు సాగు నిరందించడమే లక్ష్యం

### చెరువుమాధారం ఆయకట్టు నీటి విడుదల చేసిన చైర్మన్



**పాలేరు, జనవరి 02 (నినాదం):** నేలకొండపల్లి మండలం చెరువుమాదారం ఎత్తిపోతుల పధకం ఆయకట్టు కు ప్రతీ ఎకరాకు సాగు నీరందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు లిఫ్ట్ చైర్మన్ యలగాల భూషయ్య తెలిపారు.మండలం లోని చెరువుమాధారం ఎత్తిపోతుల పథకంకు సంబంధించిన పంట కాలువ లో ఉన్న జంగిల్ క్లియరెన్స్ ను శుక్రవారం ట్రాక్టర్ ద్వారా తొలిగించి.నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఆయకట్టు పరిధిలోని నేలకొండపల్లి,ముదిగొండ మండలాలలోని వివిధ గ్రామాలలో పంటలకు సరిపడా నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఆయకట్టు చివర భూమి వరకు సాగు నీరు ఇవ్వాలనే లక్ష్యంతో కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు.రైతుల మరియు అధికారుల సహాకారంతో లిఫ్ట్ ను విజయవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మంత్రి శ్రీనివాసరెడి చొరవతో ఎతిపోతుల పథకం.ఆయకటు కు మంచి రోజులు,వస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ జానకిరామయ్య,మాజీ సర్పంచ్ మన్నె నగేష్,రైతు ప్రతినిధులు కొండపల్లి శేషయ్య,పర్వత బాబు, బండారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్‌కు అండగా ఉంటా..





- దారా యుగంధర్ హామీ
- ఉపసర్పంచ్ ముత్తిని రామకృష్ణను సన్మానించిన ఆటో యూనియన్

**దమ్మపేట, జనవరి 2(నినాదం):** మండల కేంద్రంలోని స్థానిక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని యూనియన్ ప్రెసిడెంట్ సంకు రమేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, మరియు పెద్దగొల్లగూడెం బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆటో యూనియన్ ముత్తిని రామకృష్ణలను ఘనంగా సత్కరించారు. ఆటో యూనియన్‌కు వారు అందిస్తున్న సేవలను గుర్తించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దారా యుగంధర్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల కష్టసుఖాలు తనకు తెలుసని, యూనియన్ సభ్యులందరికీ ఏ ఆపద వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాట ఇచ్చారు. అనంతరం ఉపసర్పంచ్ ముత్తిని రామకృష్ణ మాట్లాడుతూ తనను సన్మానించి నందుకు యూనియన్ సభ్యులకు క ృతజ్ఞతలు తెలియజేస్తూ, యూనియన్ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, హరి, రాంబాబు, బాబురావు, శ్రీరామ్మూర్తి, శివ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# గుంటూరులో 'అనురాగ సంగమం'



**గుంటూరు, జనవరి 2(నినాదం):** తెలుగు భాషా వికాసం.. సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరు వేదికగా అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. జనవరి 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభలకు 'అనురాగ సంగమం' అని నామకరణం చేశారు.

**అమరావతి తీరాన**

జాతీయ రహదారి-16 పక్కన ఉన్న సాయి బొమ్మిదాలనగర్ ఈ చారిత్రాత్మక వేడుకలకు వేదిక కానుంది. సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో సర్వాంగ సుందరంగా సిద్ధమైన ప్రాంగణంలో.. 10 ఎకరాలను ప్రధాన వేదికల కోసం, మరో 10 ఎకరాలను పార్కింగ్ కోసం కేటాయించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన ప్రధాన సమన్వయకర్త పి. రామచంద్రరాజు పర్యవేక్షణలో ఏర్పాట్లు ముమ్మరంగా పూర్తయ్యాయి.

**దిగ్గజాల రాక..**

ఈ మహాసభలకు ప్రపంచవ్యాప్తంగా 52 దేశాల నుంచి ప్రతినిధులు, వివిధ రాష్ట్రాలలోని తెలుగు సంఘాల నాయకులు హాజరుకానున్నారు. జనవరి 4న మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారని నిర్వాహకులు తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర ప్రముఖులు వివిధ సెషన్లకు గౌరవ అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు.

**మహనీయుల పేర్లతో వేదికలు**

తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుల పేర్లతో వేదికలు, ద్వారాలను నిర్వాహకులు తీర్చిదిద్దారు. ఇందులో ఎన్టీఆర్ పేరిట ప్రధాన వేదికను ఏర్పాటు చేశారు. దాదాపు 5 వేల మంది కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాటు చేశారు. కవి సమ్మేళనాల నిర్వహణ కోసం జాషువా-కరుణశ్రీ వేదిక, అవధానాల కోసం కొప్పరపు కవుల వేదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం తూము నరసింహదాసు వేదికను అందుబాటులోకి తెస్తున్నారు. సంగీత కార్యక్రమాల కోసం పాడనా తెలుగు పాట పేరిట ఘంటసాల-ఎస్పీ బాలు వేదికను నిర్వాహకులు రూపొందిద్దారు. అదే విధంగా రామోజీరావు ప్రదర్శన ప్రాంగణంలో పుస్తక ప్రదర్శనలు, హస్తకళలు, తెలుగు వైభవం కొలువుదీరనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

**ద్వారాలకు ప్రముఖుల పేర్లు**

మహాసభ ద్వారాలకు సినారె, దాశరథి, దాసరి నారాయణరావు వంటి ప్రముఖుల పేర్లు పెట్టగా, భోజన శాలలకు అన్నపూర్ణా? పేరిట డొక్కా సీతమ్మ, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య పేర్లను పెట్టారు.

**సహస్ర కవితా నీరాజనం - పురస్కారాలు**

తెలుగు సాహితీ సౌరభాన్ని వెదజల్లేలా వెయ్యిమంది కవులతో 'సహస్ర కవితా నీరాజనం' నిర్వహించనున్నామని నిర్వాహకులు ప్రకటించారు. అలాగే, భాషా సేవలో తరించిన వారికి ?80 పూర?కుంభ పురస్కారాలు, ?40 విశిష్ట పురస్కారాలు, పలువురు సీనియర్లకు జీవన సాఫల్య పురస్కారాలను ప్రదానం చేయనున్నారని వెల్లడించారు. మూడు రోజుల పాటు 25,000 మందికి పైగా తెలుగు భాషాభిమానులు పాల్గొంటారని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ మహాసభలు తెలుగు జాతి ఐక్యతకు, భాషా వికాసానికి కొత్త దిశానిర్దేశం చేయనున్నాయి.

## బోల్తాపడిన ట్రావెల్స్ బస్సు.. పలువురికి గాయాలు



**నంద్యాల, జనవరి 2(నినాదం):** ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. తాజాగా నంద్యాల జిల్లాలో మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నంద్యాల సమీపంలో ఓ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం వేగ ట్రావెల్స్‌కు చెందిన బస్సు నెల్లూరు నుంచి కర్నూలు వైపు ప్రయాణం చేస్తోంది. ఈ క్రమంలో నంద్యాలలోని చాబోలు సమీపంలోకి రాగానే ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారిపై ఒక్కసారిగా అదుపు తప్పి అడ్డంపడింది. దీంతో బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి. ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ ఆకస్మిక ఘటనతో అందులోని ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అయితే ఎటువంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ ఆరుగురు ప్రయాణికులు గాయాలయ్యాయి. స్థానికుల సహకారంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం గాయపడినవారికి చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రాత్రివేళ ప్రయాణించేటప్పుడు డ్రైవర్లు తరచూ ఫ్రెష్ అప్ అవ్వాలని అధికారులు సూచిస్తున్నారు. అదే విధంగా పొగమంచు వేళల్లో అత్యంత అప్రమత్తంగా వాహనాలను నడపాలని కోరుతున్నారు.

## అదుపుతప్పి బోల్తాపడ్డ బోటు

### కోనసీమ కలెక్టర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం



**అమలాపురం, జనవరి 2(నినాదం)** అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం ఆత్రేయపురం మండలం పులిదిండి వద్ద డ్రాగన్ పడవ పోటీల ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కింగ్ బోట్‌పై ఆయన వెళ్తుండగా.. అది అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ నీటిలో పడిపోయారు. లైఫ్ జాకెట్ వేసుకోవడంతో ఈ ప్రమాదం నుంచి ఆయన సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం.. కలెక్టర్ మహేశ్ కుమార్‌ను మరో బోట్‌లో మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు. ఆ తర్వాత యథావిధిగా అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ మీనా, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తదితరులు పాల్గొన్నారు.

## బొలెరోను ఢీకొన్న ఐచర్ వ్యాన్

### ప్రమాదంలో ఇద్దరు మృతి

### నంద్యాల వద్ద బస్సు బోల్తా ఘటనలో ప్రయాణికులకు గాయాలు

**అనంతపురం, జనవరి 2(నినాదం)** మడకశిర మండలం అగ్రంపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బొలెరో గూడ్స్ వాహనాన్ని ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వాహనాల్లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల్లో ఒకరు మడకశిర పట్టణానికి చెందిన వజ్రపాలెం రఘురాం, మరొకరు సీకే పల్లికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంపై ఆయా కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నంద్యాల జిల్లాలోని చాబోలు వద్ద జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి.. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రహదారిపై ట్రాఫిక్ జామ్ కావడంతో.. వాహనాలు బారులు తీరాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు.

## భర్త ఆత్మహత్యపై మహిళ ఆందోళన

### కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా

**కడప, జనవరి 2(నినాదం)** తన భర్త మృతికి సుధాకర్ నాయక్‌తోపాటు సీకే దిన్నె పోలీసులే కారణమని ఆరోపిస్తూ మహేంద్ర నాయక్ భార్య సౌజన్యతోపాటు జీజీఎస్ తండా వాసులు శుక్రవారం కడప డీఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ డీఎస్పీని వారు డిమాండ్ చేశారు. దీంతో కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కడప జిల్లా జీజీఎస్ తండాకు చెందిన మహేంద్ర నాయక్ గతంలో అప్పు చేశారు. ఆ అప్పు తీర్చాలంటూ అతడిపై అప్పు ఇచ్చిన వారు తరచూ ఒత్తిడికి గురి చేస్తున్నారు. వారి వేధింపులు తాళలేక.. జీజీఎస్ తండాకు చెందిన మహేంద్ర నాయక్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో తన భర్త మృతికి అప్పు ఇచ్చిన సుధాకర్ నాయక్, సీకే దిన్నె పోలీసులే కారణమని వారు ఆరోపిస్తున్నారు. తీసుకున్న అప్పు చెల్లించకుంటే చంపేస్తానంటూ సుధాకర్ నాయక్.. తన భర్తను బెదిరించాడని మహేంద్ర నాయక్ భార్య సౌజన్య తెలిపింది. తమకు న్యాయం చేయకుంటే .. ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీంతో డీఎస్పీ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు.

## ఈకేవైసీ నమోదు చేసుకోని 77వేలమంది

### అయినా ప్రతినెలా బియ్యం సరఫరా



**కాకినాడ, జనవరి 2 (నినాదం):** రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్నా..కొందరు మాత్రం ఎక్కడున్నారో తెలియడం లేదు. అయినా వారిపేరు మీద నెలనెలా రేషన్ సరఫరా జరిగిపోతోంది. ప్రభుత్వం కిలో బియ్యానికి రూ.46 వెచ్చిస్తోంది. ఈ లెక్కన జిల్లాలో ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్న సభ్యులకు ప్రతినెలా రూ.1.64కోట్ల విలువైన బియ్యం సరఫరా చేస్తున్నారు. ఏడాదికి ఈ లెక్క రూ.20 కోట్లకు చేరుతోంది. కాకినాడ జిల్లాలో కార్డుదారులకు ప్రతినెలా 9,300 టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీరిలో ఈకేవైసీ చేసుకోని 77వేల మందికి 385 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదంతా పక్కదారి పట్టినట్లే.. ఇలా ఏడాదికి 4,620 టన్నుల బియ్యం అక్రమార్కుల పాలవుతోందని గుర్తించారు. రేషన్‌కార్డుదారులు శాశ్వతంగా ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లినా, కుటుంబ సభ్యులు మరణించినా, ఇతర దేశాలకు వెళ్లిన వారికి యథావిధిగా ప్రభుత్వం ప్రతినెలా రేషన్ బియ్యం విడుదల చేస్తోంది. ఈ విధానంతో పెద్ద ఎత్తున సరకు పక్కదారి పడుతోందని, దీని అడ్డుకట్టకు కార్డులోని ప్రతి సభ్యుడు విధిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని కేంద్రం ఆదేశించింది. గత కొన్ని నెలలుగా జిల్లాలో ఈ ప్రక్రియను ప్రారంభించారు. ఇప్పటికీ 77 వేల మంది ఈకేవైసీ పెండింగ్‌లో ఉంది. వీరు ఎక్కడున్నారనే వివరాలు తెలియడం లేదు. అయినా కార్డులోని అందరికీ ప్రతీనెలా రేషన్ పంపిణీ మాత్రం జరుగుతోంది.రేషన్‌కార్డుల్లోని సభ్యుల ఈకేవైసీకి 2025, నవంబరు 30 వరకు గడువు ఇచ్చారు. అందరూ డీలరు, గ్రామ,వార్డు సచివాలయాల్లో తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకో వాలని సూచించారు. గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసుకోకపోతే కార్డుల్లో వారి పేర్లు తొలగిస్తామని ప్రభుత్వం ఆదేశించింది. అయినా వీరంతా ఇప్పటి వరకు పట్టించుకోలేదు. ఫలితంగా ప్రతినెలా రూ.కోట్ల విలువైన బియ్యాన్ని అక్రమార్కులు భోంచేస్తున్నారు. అలాగే వరుసగా ఆరు నెలలు రేషన్ తీసుకోక పోయినా కార్డు రద్దుకు మార్గదర్శకాలు జారీ చేసింది. జిల్లాలో ప్రతినెలా 10 శాతం కార్డుదారులు సరకులు తీసుకోవడం లేదు. వీటిని ప్రభుత్వ గణాంకాలు రుజువు చేస్తున్నాయి. దీంతోనిజమైన లబ్దిదారులు ఉంటే.. ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకునేలా అధికారులు దృష్టిసారించాల్సి ఉంది.

## రాష్ట్రంలో చిరుతల కలకలం



**అమరావతి, జనవరి 2(నినాదం):** రాష్ట్రంలోని జనావాస ప్రాంతాల్లో ఇటీవల చిరుతలు.. పులుల సంచారం పెరిగిపోయింది. దీంతో ప్రజల్లో ఆందోళనకర వాతావరణం నెలకొంది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్న గ్రామాలు, పట్టణాల్లో వాటి సంచారం కలకలం రేపుతోంది. వారంలో కనీసం ఓ మూడు రోజులు చిరుతలు, పులి సంచారం ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. మన్యం ప్రాంతాల్లో ఏనుగులు హల్ చల్ చేస్తుండగా పట్టణాలు, గ్రామాల్లో పులులు తమ ఉనికిని చాటుకుంటున్నాయి. అయితే అటవీ మృగాలు, జంతువులు జనావాసాల్లోకి రావడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అడవుల సంఖ్య తగ్గుతుందా లేక అడవుల్లో వాటికి సహజంగా లభించాల్సిన ఆహారం లభించడం లేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాధారణంగా ఆహారం కోసమే జంతువులు వేటను సాగిస్తుంటాయి. ఇటీవల అవి జనావాసాల్లోకి వస్తుండడంతో అడవిలోని పర్యావరణ పరిస్థితుల్లో మార్పులు జరుగుతున్నాయనే అనుమానాలు బలపడుతున్నాయి. దీనిపై పర్యావరణవేత్తలు, పర్యావరణ ప్రేమికులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

**శ్రీశైలంలోని పాతాళగంగ వద్ద..**

నంద్యాల జిల్లాలోని శ్రీశైలంలో కొలువుదీరిన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారు. నల్లమల్ల కొండల్లో దట్టమైన అటవీ ప్రాంతంలో ఈ దేవాలయం కొలువై ఉంది. అయితే ఇక్కడ అప్పుడప్పుడు చిరుతలు తిరుగుతుంటాయని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే పాతాళగంగ సమీపంలోని ఓ ఇంటి వద్ద చిరుత కదలాడిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో నమోదయ్యాయని అధికారులు పేర్కొంటున్నారు. చిరుత సంచారం నేపథ్యంలో పుణ్య స్నానాలకు వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. గతేడాది జనవరిలో కూడా శ్రీశైలం పూజారి ఇంట్లోకి చిరుత ప్రవేశించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

**కర్నూలు జిల్లాలో..**

కర్నూలు జిల్లాలోని కోసిగి మండల పరిధిలో కూడా చిరుత సంచారం కలకలం రేపింది. అధికారుల వివరాల ప్రకారం మండలంలోని గౌడుగల్ గ్రామ సమీపంలో కొండ ప్రాంత ఉంది. అక్కడ నుంచి రెండు చిరుతలు గ్రామంలోకి ప్రవేశించి ప్రయత్నం చేశాయి. అది గమనించి గ్రామస్తులు అప్రమత్తమై వాటిని గదమాయించారు. దీంతో భయపడిన చిరుతలు తిరిగి కొండల్లోకి పరుగుపెట్టాయి. అయితే ఈ విషయంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటిని బంధించి డీప్ ఫారెస్ట్ లోకి వదిలేయాలని, తమ భద్రతకు భరోసానివ్వాలని కోరుతున్నారు.

## నకిలీ మద్యం కేసులో మరోసారి నిందితుల విచారణ

- **జోగి బ్రదర్స్‌కు మూడు రోజుల కస్టడీ**



**అమరావతి, జనవరి 2(నినాదం):** నకిలీ మద్యం కేసులో నిందితుల విచారణ కొనసాగుతోంది. కేసులో నిందితులైన మాజీ మంత్రి జోగి రమేశ్‌తోపాటు ఆయన సోదరుడు రామును ఎక్సైజ్ పోలీసులు మూడు రోజులపాటు కస్టడీకి తీసుకోనున్నారు. ఈ మేరకు అధికారులు వేసిన పిటిషన్ కు కోర్టు అనుమతించింది. దీంతో విజయవాడ జైలు నుంచి జోగి బ్రదర్స్ ను ఎక్సైజ్ పోలీసులు విజయవాడ ఈస్ట్ ఎక్సైజ్ స్టేషనుకు తరలించారు. నకిలీ మద్యం కేసులో మూడు రోజులపాటు వారిని విచారించనున్నారు. అయితే నకిలీ మద్యం కేసులో జనార్ధన్ రావు, జగన్మోహన్ రావు సోదరులకు జోగి బ్రదర్స్ అండగా ఉన్నారని ఆరోపణ లున్నాయి. అంతేకాకుండా వారి అక్రమాలకు జోగి బ్రదర్స్ అన్ని విధాల సహాయ సహకారాలు అందించినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వారిపై ఆరోపణలను మోపారు. అందుకు సంబంధించిన ప్రాథమిక ఆధారాలను సేకరించిన ఎక్సైజ్ అధికారులు గతేడాది నవంబరులోనూ జోగి బ్రదర్స్ ను విచారించారు. మరిన్ని ఆధారాలను సేకరించేందుకు మరోమారు వారిని కస్టడీలోకి తీసుకున్నారు.

## కలెక్టర్లను అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి, జనవరి 2(నినాదం):** సీఎం చంద్రబాబు నాయుడు పాలన అనగానే చాలా మంది అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతూ ఉంటాయి. ఎందుకంటే విధి నిర్వహణ విషయంలో పొరపాట్లు జరిగితే సీఎం చంద్రబాబు ఏ మాత్రం ఉపేక్షించారు. పనులు నిబంధనల ప్రకారం, నిరీ?త వ్యవధిలో పూర్తి కావాలని కచ్చితంగా చెప్పేస్తారు. ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగితే మాత్రం లెఫ్ట్ రైట్ ఆడేసుకుంటారు. అందుకే సీఎం చంద్రబాబు పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన గురించి తెలిసినవారు అంటారు. అయితే బాధ్యతల విషయంలో ఎంత కఠినంగా వ్యవహరిస్తారో.. పనిలో అదుతే ప్రదర్శన చూపిస్తే అంతే ఆప్యాయంగా అభినందిస్తారు కూడా. ఆ మాటను నిజం చేస్తూ ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు ఓ పోస్టు చేశారు. అందులో కృషా?, పల్నాడు జిల్లాల కలెక్టర్లను అభినందించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడే పనులు చేసినందుకు ప్రశంసించారు. పలు జిల్లాల్లో కలెక్టర్లు వినూత్న ఆలోచనలతో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం పట్లు సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

**కృష్ణా జిల్లా కలెక్టర్ ఏం చేశారంటే..**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఉపయోగపడే పనులను చేయాలని కలెక్టర్ బాలాజీ అధికార యంత్రాంగానికి సూచించారు. ఆయన సూచనపై సానుకూలంగా స్పందించిన జిల్లా అధికారులు జిల్లాలోని బాలికల సంక్షేమ వసతి గృహాలకు శానిటరీ నాప్కిన్ ఇన్సినిరేటర్లను సమకూర్చింది. అంతేకాకుండా విద్యార్థులు కూర్చునేందుకు బలలను కూడా అందజేశారు. ఒక్కోటి రూ.12,500లు విలువ చేసే 48 ఇన్సినిరేటర్లు, 972 చిన్న బల్లలను హాస్టళ్ల అధికారులకు కలెక్టర్ అందించడంతో పాటు వాటిని సమకూర్చిన సిబ్బందిని అభినందించారు.

**పల్నాడు జిల్లా కలెక్టర్.. పుస్తకాలు**

తనకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చేవారు కానుకలుగా పుస్తకాలను తీసుకురావాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. ఆమె సూచనల మేరకు కలెక్టరేట్ అధికారులు సిబ్బంది, నోటు పుస్తకాలు, స్టేషనరీ, పోటీ పరీక్షల పుస్తకాలు, నిఘంటువులు, పెద్ద బాలశిక్ష వంటివి బహుమతిగా ఇచ్చారు. వాటిని కలెక్టర్ హాస్టళ్ల విద్యార్థులకు, గ్రంథాలయాలకు అందజేశారు.

## విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో రూల్స్ మారాయి

### ప్రముఖులైనా సరే దర్శనం టికెట్ తప్పనిసరి



**విజయవాడ, జనవరి 2(నినాదం):** విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో కొత్త నిబంధన అమలులోకి వచ్చింది. ప్రముఖులు సైతం ప్రత్యేక దర్శనం కోసం టిక్కెట్ కొనుగోలు ఆలయ పాలక మండలి తప్పనిసరి చేసింది. ఈ విషయమై ఆలయ అధికారులు మాట్లాడుతూ ఆలయ నిర్వహణ నిధులను పెంచడమే లక్ష్యంగా కొత్త నిబంధనను అమలులోకి తెచ్చామన్నారు. వేలాది మంది భక్తులు ప్రతిరోజూ అమ్మవారిని దర్శించుకుంటారని చెప్పారు. సాధారణ రోజుల్లో 30 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారు అని అన్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో దర్శించుకునే భక్తుల సంఖ్య 50వేలకు పైనే ఉంటోందన్నారు. అయితే రోజులో 200ల నుంచి 300ల మంది సిఫార్సు లెటర్లతో వస్తున్నారని.. వారంతా టికెట్ కొనకుండా దర్శనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా కొంత మంది ప్రోటోకాల్ పేరుతో టికెట్ లేకుండానే దర్శనాలు చేస్తున్నారన్నారు. దాని వల్ల ఆలయ ఆదాయానికి నష్టం జరుగుతోందని గుర్తించడం జరిగిందన్నారు. ఈ విధానానికి అడ్డుకట్ట వేయాలని ధర్మకర్తల మండలిలో నిర?యించారన్నారు. అందుకోసం ఆలయ ఈఓ శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ రాధాకృష?, ధర్మకర్తల మండలి సభ్యులు, ఇతర ఆలయాధికారులతో సమీక్ష జరిగిందన్నారు. సిఫార్సు లెటర్లతో వచ్చే ప్రతిఒక్కరూ టికెట్ కొనాల్సిందేనని అంగీకారనికి వచ్చారని పేర్కొన్నారు. అయితే ఈ నిర?యాన్ని ముందుగా ధర్మకర్తల మండలి నుంచే అమలు చేయాలని చైర్మన్ రాధాకృష? సూచించారని అధికారులు తెలిపారు. అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని ఏడీసీఎల్ చైర్ పర్సన్, ఎండీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులను జారీ చేశారని వెల్లడించారు. కొత్త నిబంధనతో అమ్మవారి సేవా కార్యక్రమాలు, యాత్రికుల సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విజయవాడ - అమరావతిల మధ్య తగ్గిన దూరం



**విజయవాడ, జనవరి 2(నినాదం):** ఆంధ్రుల రాజధాని అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పనులు వేగంగా పూర్తవుతున్నాయి. హైస్పీడ్ కనెక్టివిటీతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా 50 నుంచి 60 మీటర్ల వెడల్పుతో ఆర్టీరియల్ రహదారులను రానున్న వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్నారు. జాతీయ రహదారి - 16కు అనుసంధానంగా ఈ11, ఈ13, ఈ15 రహదారుల నిర్మాణం చేస్తున్నారు. ఈ క్రమంలో మరో 1.5 కిలో మీటర్ల రోడ్డు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. దీంతో విజయవాడ - అమరావతి మధ్య కరకట్ట నుంచి ప్రయాణ దూరం తగ్గింది. శుక్రవారం రాజధాని అమరావతిలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పర్యటించారు. తన పర్యటనలో భాగంగా సీడ్ యాక్సెస్ రోడ్డుతో పాటు గుంటూరు ఛానల్ పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా అందుబాటులోకి వచ్చిన 1.5 కిలో మీటర్ల సీడ్ యాక్సెస్ రోడ్డు వల్ల విజయవాడ నుంచి అమరావతికి కరకట్టపై ప్రయాణ దూరం తగ్గిందన్నారు. కరకట్టపైకి వెళ్లే అవసరం లేకుండా త్వరలోనే స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. నెలాఖరు వరకు బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించామని వెల్లడించారు. మరో ఏడాది వ్యవధిలో ప్రధాన రోడ్డు పనులన్నీ నిర్మాణం అవుతాయన్నారు. ప్రస్తుతం ట్రంక్ రోడ్డు నిర్మాణాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల జల వివాదాల పరిష్కారానికి కమిటీ

**అమరావతి, జనవరి 2(నినాదం):** తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కీలక ముందడుగు వేసింది. సమస్య పరిష్కారానికి కేంద్ర జల సంఘం కమిటీ ఏర్పాటు చేసింది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ ఏర్పాటు అయింది. ఈ కమిటీ సభ్యులుగా రెండు రాష్ట్రాల జలవనరులశాఖ ఉన్నతాధికారులతో పాటు కమిటీలో కృషా?, గోదావరి బోర్డుల చైర్మన్లు సభ్యులుగా ఉన్నారు. ఏపీ, తెలంగాణ నుంచి నలుగురు అధికారుల చొప్పున కమిటీలో చోటు కల్పించింది. కాగా, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన గత జూలై 16న ఢిల్లీలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేసి సంప్రదింపుల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని నిర?యం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ కమిటీలో కేంద్ర జలశక్తి శాఖతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధికారులు, సాంకేతిక నిపుణులను నియమించాలని అప్పట్లో నిర?యం తీసుకున్నారు. ఏపీ, తెలంగాణ మధ్య ఇటీవల తీవ్ర వివాదస్పదమైన పోలవరం-బనకచర్ల/నల్లమల్ల సాగర్ ప్రాజెక్టుతో పాటు ఇతర వివాదాల పరిష్కారానికి ఈ కమిటీ కృషి చేయనుంది.

## మాజీ ఎమ్మెల్యే కుటుంబంలో విషాదం

### పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే మృతి



**పాయకరావుపేట, జనవరి 2(నినాదం):** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ఉన్న పాయకరావుపేట ఎస్సీ రిజర్వుడు నియోజవర్గం మాజీ శాసన సభ్యురాలు గంటెల సుమన (63) మృతి చెందారు. శుక్రవారం తెల్లవారుజామున వారు కన్నుమూశారని కుటుంబ సభ్యులు ప్రకటించారు. ప్రస్తుతం సుమన అక్కయ్యపాలెంలో నివసిస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు. చికిత్స పొందుతున్న క్రమంలో గంటెల సుమన తుదిశ్వాసను విడించారు. తన రాజకీయ ప్రస్థానంలో తొలుత తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి ఆమె విజయం సాధించారు. తరువాతి కాలంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1983లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యేగా తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1989, 1994, 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమిని ఎదుర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే సుమన పార్థివ దేహాన్ని అక్కయ్యపాలెంలోని ప్రియదర్శిని ఓల్డ్ ఏజ్ హోమ్ లో ప్రజల సందర్శనార్థం ఉంచటం జరిగిందని, నేడు సాయంత్రం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు. విషయం తెలుసుకున్న ప్రముఖులు ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. సుమన మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు.

## తాడిపత్రి బాగుకోసమే దీక్ష చేశా..

### తాడిపత్రి ఆదాయవ్యవయాలపై ఫ్లెక్సీ ఏర్పాటు

### మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి వెల్లడి

**అనంతపురం, జనవరి 2(నినాదం)** తాడిపత్రి బాగుకోసమే దీక్ష చేస్తున్నానని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో ఉన్న గాంధీ విగ్రహం ఎదురుగా గురువారం ఆయన దీక్ష చేయడం జిల్లాలో సంచలనం రేకెత్తించింది. మున్సిపాలిటీ ఆస్తులను ప్రజలకు తెలపాలనే ఉద్దేశంతోనే దీక్ష చేపట్టానన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు దీక్ష చేసినట్లు ఆయన తెలిపారు. తాడిపత్రి మున్సిపాలిటీకి వస్తున్న ఆదాయం ఎంత ఖర్చు ఎంత అన్న విషయం ప్రజలకు తెలపాలని ఫ్లెక్సీని ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ ఎక్కడా లేదని చెత్తను గార్బేజీ వాహనాల్లోనే వేస్తున్నారన్నారు. 2026 సంవత్సరం చివరికల్లా తాడిపత్రిని నంబర్-1 మున్సిపాలిటీగా చేస్తానన్నారు. భూగర్భనీటి వ్యవస్థ ద్వారా వచ్చిన నీటిని శుద్ధిచేసి సమీపంలోని అర్జాస్ స్టీల్‌ఎ÷-లాంట్‌కు సరఫరా చేసి ఆదాయం సమకూర్చుతున్నామన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీకి 270ఎకరాలు ఆస్తి ఉందని వాటివిలువ దాదాపు రూ.2వేల కోట్లు అన్నారు. మున్సిపాలిటీ అ÷-దదెరూముల ద్వారా దాదాపు రూ. 3కోట్లు వస్తుందన్నారు. శానిటేషన్ ద్వారా మరో రూ.25లక్షలు వచ్చేలా వనరులను సమకూర్చుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## విప్లవాత్మక నిర్ణయాలకు
# ఇదే సమయం !


సంపాదకీయం

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి..ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం చిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకులు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం.తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల పక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చొరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.

# శబరిమల బంగారం చోరీ వ్యవహారం


**దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్**

**మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం**



**తిరువనంతపురం, జనవరి 2(నినాదం):** శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకూ రికవరీ జరిగిన సొత్తు విలువ అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసిన అంశాలను సిట్‌కు వెల్లడించింది. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారం పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉండేదని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఎలా కలవగలిగారని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయం జోక్యమేమీ లేదని స్పష్టం చేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.

## ఇవీఎంలపై దుమారం వేళ
# కర్నాటకలో ఊహించని షాక్




**బెంగళూరు, జనవరి2(నినాదం):** ఇవిఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవం ఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూయేషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం..ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య పక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.

# పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు



**అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా**

**ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు**

**మాస్కో, జనవరి 2(నినాదం):** యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాం శమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డా యంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజే సింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్ట్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్ట్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరీక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్ట్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

# గొప్ప సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే



మహిళా హక్కులే మానవ హక్కులని తొలి సారిగా నినదించినది సావిత్రిబాయి పూలే. కుల వ్యవస్థకు, పిత ృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్ప ృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం సల్పిన అభ్యుదయ వాది ఆమె. కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ మూర్తి. సమాజపు కట్టు బాట్లను, బ్రాహ్మణ వాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారత దేశపు మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించిన ధీశాలి. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ న్యాయవాది. మహిళా శిరోముండ నానికి వ్యతిరేకంగా పోరాడిన సాంప్రదాయ వ్యతిరేకి. భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపిన సంస్కరణ వాది. భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇదే. సావిత్రి పూలే (3 జనవరి 1831 - 10 మార్చి 1897) గొప్ప సంఘ సంస్కర్త, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావ్ పూలే భార్య. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారు. కుల వ్యవస్థకు, పిత ృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్ప ృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులకు వ్యతిరేకంగా సమష్టిగా పోరాటం చేసారు. కలిగిన చాలామందికి ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివ ృద్ధికి క ృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.సావిత్రీ బాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3 న ఒక రైతు కుటుంబంలో జన్మించారు. ఆమె కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. బంధువులు నిజామాబాద్ జిల్లా లో బోధన్, నాందేడ్ కొండల్ వాడి ప్రాంతంలో , అదిలాబాద్ ప్రాంతపు చుట్టుపక్కల మున్నూరు కాపులు వారికి చుట్టాలు. ఆమె తన 9వ యేట 12 ఏళ్ళ జ్యోతిరావు పూలెను 1840లో వివాహ మాడారు. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. భర్త ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైనారు. అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఆ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవరా?లకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చే వారు. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా "నా విధిని నేను నిర్వహిస్తున్నాను" అని చెప్పే వారు. ఆమె సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ సమయం లోనే సహకారం గుర్తింపు లభించాయి. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటాయించాడు. కొంత మంది పుస్తకాలు సేకరించారు. మోరోవిఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారు. 1851లో మరో పాఠశాల ప్రారంభించారు. ఉపాధ్యాయురాలిగా అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు లాంటి హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, సనాతన సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి,12 మే 1848న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారు. దళితుల, స్త్రీల విద్యా వ్యాప్తికి క ృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమే. ఆమె జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొనడమే కాక, 1849లో పూలే, సావిత్రీబాయి దంపతు గ ృహ బహిష్కారానికి గురి అయినారు.


సామాజిక విప్లవకారిణిగా

ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవామండల్ పేరున మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది. లింగ సమస్యలకు తోడుగా, కుల పిత ృస్వామ్య వ్యవస్థల అణచి వేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఆ సంస్థ క ృషిచేసింది. కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873 లో తన భర్త మహత్మా పూలేతో కలసి "సత్యశోధక్ సమాజ్ "ను ప్రారంభించి బాల్య వివాహాలకు, మూఢ నమ్మకాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా, వితంతువు పునఃర్వివాహల కొరకు అసమాన వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గరవేతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్లల్లో వెలుగు చూసారు. అలా పురుడు పోసుకుని తన వద్దేవదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు. యశ్వంత్ గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేసారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించి, క్షురకులను చైతన్య పరిచి వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకుల చేత 1860లో సమ్మె చేయించారు. తరువాత 1873 సెప్టెంబరు 24న "సత్యసోధక్ సమాజ్" అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, ఉద్యమాన్ని నడిపారు. ఆ సత్యసోధక్ సమాజ్ మహిళా విభాగం సావిత్రీబాయి నేత ృత్వంలో నడిచేది. వివాహాలు వంటి శుభ కార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది. 1873 డిసెంబరు 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యసోధక్ సమాజ్ ఆధ్వర్యన సావిత్రీబాయి వివాహం జరిపించారు. 1868 నుంచి సావిత్రీబాయి అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడి నప్పుడు పూలే దంపతులు చేసిన క ృషి అనన్య సామాన్యం. కరువు వాతపడిన కుటుంబాల లోని అనాథ బాలలను దాదాపు 2,000 మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాఠశాల ల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించా రు. సావిత్రిబాయి సంఘ సంస్కర్తగానే గాదు, రచయిత్రిగా కూడా పేరెన్నికగన్నా రు. 1854లోనే ఆమె తన కవితా సంపుటి 'కావ్యపూలే'ను, మరో కవితా సంపుటి 'పావన కాశీ సుభోధ్ రత్నాకర్'ను 1891లో ప్రచురించారు. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892లో పుస్తక రూపంలో వచ్చాయి.జ్యోతీరావు పూలే 1890 నవంబరు 28న మరణించడంతో సావిత్రీబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగి పోయి కూడా, దుఃఖంలోనుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇదే. పూలే మరణాంతరం సత్యసోధాక్ సమాజ్ భాధ్యతను స్వీకరించి నడిపించారు. 1897 లో ప్లేగు వ్యాధి, పూణే నగరాన్ని వణికించింది. నగరమంతా ఎడారిగా మారింది. జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. అయినా సావిత్రీబాయి పూలే కొడుకు యశ్వంత్ తో కల్సి వ్యాధి గ్రస్తులకు సేవ చేసారు.1896-97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు పేదలకు జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారు. ప్లేగువ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించారు. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి కులాలకి చెందిన దళిత చిన్న పిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడారు. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకు సోకి మార్చి 10, 1897 లో మరణించారు. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించాడు. సావిత్రి బాయి జయంతిని భారతదేశ "మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం"గా జరుపుకుంటారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రి బాయి జ్ఞాపకార్థం తపాలా స్టాంపును విడుదల చేసింది. పూణే విశ్వ విద్యాలయానికి సావిత్రి బాయి పేరు పెట్టారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్...**
**9440595495**

## అంతరిక్ష వాస్తుశిల్పి
# సతీష్ ధావన్

**జనవరి 3... సతీష్ ధావన్ వర్ధంతి**



భారతదేశం గర్వించదగిన అంతరిక్ష శాస్త్రవేత్త సతీష్ ధావన్. ఆయన్ను భారత ఎక్స్పెరిమెంటల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ ప్రయోగాత్మక (ద్రవ డైనమిక్స్ పరిశోధన) కు పితామహుడిగా పరిగణిస్తారు. అల్లకల్లోలం మరియు సరిహద్దు పొరల రంగంలో అత్యంత ప్రసిద్ధ పరిశోధకులలో అగ్రగణ్యుడు గా భావిస్తారు. గణితం, ఏరోస్పేస్ ఇంజనీరింగుల్లో డబల్ పి.హెచ్.డి సాధించి, ధావన్ గ్రామీణ విద్యలోను, రిమోట్ సెన్సింగు, ఉపగ్రహ సమాచారాల లోను పరిశోధనలు చేసాడు. వాటి ఫలితంగానే ఇన్‌శాట్, ఐఆర్‌ఎస్, పిఎస్‌ఎల్‌విలు రూపొందాయి. స్పేస్ కమిషను ఛైర్మనుగా, ఇస్రో ఛైర్మనుగా భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖలో సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరించాడు. భారతదేశపు మొట్టమొదటి సూపర్‌సోనిక్ విండ్ టన్నెల్‌ను నిర్మించాడు. భారత దేశపు అత్యున్నత పురస్కారాలు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పొందాడు. విశిష్ట పూర్వ విద్యార్థి పురస్కారం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్. విశిష్ట పూర్వ విద్యార్థి కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, 1969 అవార్డు పొందాడు. సతీష్ ధావన్ (1920 సెప్టెంబరు 25 %--% 2002 జనవరి 3) శ్రీనగర్ లో జన్మించిన ధావన్, భారతదేశం, అమెరికాలో తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసాడు. టర్బులెన్స్, బౌండరీ లేయర్స్ రంగాల్లో ఆయనను అత్యున్నత స్థాయి పరిశోధకుల్లో ఒకరిగా పరిగణిస్తారు. ఆయా రంగాల్లో ఆయన శక్తి సామర్థ్యాలు భారత స్వదేశీ అంతరిక్ష కార్యక్రమ అభివ ృద్ధికి దోహదపడింది. 1972 లో ఎమ్.జి.కె. మీనన్ తరువాత, ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ప్రొఫెసర్ సతీష్ ధావన్ సమాజాన్ని మార్చే మార్గంగా టెక్నాలజీని, ముఖ్యంగా హై టెక్నాలజీని చూసిన మానవతావాది. భారతదేశం యొక్క అత్యంత విజయవంతమైన అంతరిక్ష కార్యక్రమానికి వాస్తుశిల్పి సతీష్ ధావన్.ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న లాహోరు లోని యూనివర్సిటీ ఆఫ్ పంజాబ్ నుండి బాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ, మెకానికల్ ఇంజనీరింగ్ డిగ్రీ, ఇంగ్లీషు సాహిత్యంలో ఎమ్.ఏ డిగ్రీ పొందాడు. 1947 లో మిన్నియా పోలిస్ లోని యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగులో ఎమ్.ఎస్., కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగులో డిగ్రీ, ఆ తరువాత 1951 లో డా. హాన్స్ డబ్ల్యు లేప్‌మ్యాన్ మార్గదర్శకుడిగా గణితం, ఏరోస్పేస్ ఇంజనీరింగుల్లో డబుల్ పి.హెచ్.డి పొందాడు.డా. ధావన్ స్పేస్ కమిషను ఛైర్మనుగా, ఇస్రో ఛైర్మనుగా (1972%--%1984) భారత ప్రభుత్వ అంతరిక్ష శాఖలో సెక్రెటరీగా పని చేశాడు. స్పేస్ కమిషన్ ఛైర్మన్ గా బాధ్యతలు తీసుకోగానే అణుశక్తి కమిషనులో ఉన్న బ్రహ్మ ప్రకాష్‌ను తిరువనంతపురంలో ఉన్న విక్రం సారాభాయ్ అంతరిక్ష కేంద్రానికి ఛైర్మనుగా నియమించాడు. ఇస్రో శీఘ్రగతిన ఎదగడానికి ఆయన తీసుకున్న నిర?యం ఎంతో తోడ్పడింది. ఆ తరువాత భారత తొలి ఉపగ్రహ వాహక నౌక ఎస్‌ఎల్‌వి అభివ ృద్ధి కార్యక్రమానికి అబ్దుల్ కలాంను నాయకుడిగా నియమించాడు.1975 లో ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ నాయకత్వంలో ఎస్‌ఎల్‌వి అభివ ృద్ధి జరుగగా, దాని మొదటి ప్రయోగం విఫలమైంది. వైఫల్యానికి బాధ్యత వహిస్తూ ఆనాటి పత్రికా సమావేశంలో పాల్గొని ఆ వైఫల్యాన్ని తానే స్వీకరించాడు. రెండవ ప్రయోగం విజయవంతమైనపుడు ఆనాటి పత్రికా సమావేశాన్ని అబ్దుల్ కలాం చేత చేయించాడు. 1951 లో ధావన్ భారత్ శాస్త్ర విజ్ఞాన సంస్థలో ఉపాధ్యాయుడిగా చేరాడు. 1962 దానికి డైరెక్టరుగా నియమితుడై, 1962%--%1981 వరకు ఐఐఎస్‌సి ఛైర్మన్ గా పని చేశాడు. ఆయన ఇస్రో ఛైర్మనుగా ఉన్నప్పటికీ, బౌండరీ లేయర్ పరిశోధనలో తన శక్తియుక్తులు నియోగించాడు. ఆయన చేసిన పరిశోధనలను హెర్మన్ ష్లిక్టింగ్, తాను రాసిన బౌండరీ లేయర్ థియరీ పుస్తకంలో వివరించాడు. ధావన్ ఐఐఎస్‌సి లో భారతదేశపు మొట్టమొదటి సూపర్‌సోనిక్ విండ్ టన్నెల్‌ను నిర్మించాడు. అయన గ్రామీణ విద్య, రిమోట్ సెన్సింగ్ మరియు ఉపగ్రహ సమాచార మార్పిడిలో మార్గదర్శక ప్రయోగాలు చేశారు. ధావన్ ప్రయత్నాలు %×చీూూ%- ఒక టెలికమ్యూనికేషన్ ఉపగ్రహం, %×=ూ% - ఇండియన్ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం మరియు పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (%ూూా౦%) వంటి కార్యాచరణ వ్యవస్థలకు దారితీశాయి, ఇవి భారతదేశాన్ని అంతరిక్ష వ్యవసాయ దేశాల లీగ్‌లో ఉంచాయి.2002 లో ధావన్ మరణించాక, నెల్లూరు జిల్లా శ్రీహరికోట లోని అంతరిక్ష ప్రయోగ కేంద్రానికి ఆయన పేరుతో "సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం"గా పేరు పెట్టారు. లూధియానా లోని ప్రభుత్వ కళాశాలను ఆయన పేరిట మార్చారు.పద్మ విభూషణ్, 1981, పద్మ భూషణ్, 1971, ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా పురస్కారం, 1999 స్వీకరించాడు.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరుసీనియర్ సైంటిఫిక్ ఆఫీసరు, 1951 ప్రొఫెసర్ అండ్ హెడ్ అఫ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఏరొనాటికల్ ఇంజనీరింగ్, 1955 డైరెక్టరు, 1962-198 కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా విజిటింగ్ ప్రొఫెసరు, 1971-72 నేషనల్ ఏరోస్పేస్ లాబరేటరీస్, బెంగళూరు రీసెర్చి కౌన్సిల్ ఛైర్మను, 1984-93 ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్స్‌స్ప్రె ప్రెసిడెంట్, 1977-1979బీ ఇస్రోఛైర్మన్, 1972-1984 ఇండియన్ స్పేస్ కమిషను ఛైర్మన్, 1972%--%2002 గా విధులు నిర్వర్తించాడు. 2002 జనవరి 3న 81ఏళ్ళ వయసులో మరణించాడు.

**-రామ కిష్టయ్య సంగన భట్లసీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్**
**9440595494**

# తాడిపత్రి బాగుకోసమే దీక్ష చేసా

**తాడిపత్రి ఆదాయవ్యవయాలపై ఫ్లెక్సీ ఏర్పాటు**

**మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి వెల్లడి**

**అనంతపురం,జనవరి 2(నినాదం):** తాడిపత్రి బాగుకోసమే దీక్ష చేస్తున్నానని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో ఉన్న గాంధీ విగ్రహం ఎదురుగా గురువారం ఆయన దీక్ష చేయడం జిల్లాలో సంచలనం రేకెత్తించింది. మున్సిపాలిటీ ఆస్తులను ప్రజలకు తెలపాలనే ఉద్దేశంతోనే దీక్ష చేపట్టానన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు దీక్ష చేసినట్లు ఆయన తెలిపారు. తాడిపత్రి మున్సిపాలిటీకి వస్తున్న ఆదాయం ఎంత ఖర్చు ఎంత అన్న విషయం ప్రజలకు తెలపాలని ఫ్లెక్సీని ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ ఎక్కడా లేదని చెత్తను గార్బేజీ వాహనాల్లోనే వేస్తున్నారన్నారు. 2026 సంవత్సరం చివరికల్లా తాడిపత్రిని నంబర్-1 మున్సిపాలిటీగా చేస్తానన్నారు. భూగర్భనీటి వ్యవస్థ ద్వారా వచ్చిన నీటిని శుద్ధిచేసి సమీపంలోని అర్జాస్ స్టీల్ఎ÷-లాంట్‌కు సరఫరా చేసి ఆదాయం సమకూర్చుతున్నామన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీకి 270ఎకరాలు ఆస్తి ఉందని వాటివిలువ దాదాపు రూ.2వేల కోట్లు అన్నారు. మున్సిపాలిటీ అ÷-దదెరూముల ద్వారా దాదాపు రూ. 3కోట్లు వస్తుందన్నారు. శానిటేషన్ ద్వారా మరో రూ.25లక్షలు వచ్చేలా వనరులను సమకూర్చుతున్నామని ఆయన పేర్కొన్నారు.

# గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే



# వెల్లుల్లి

## అసలు ఇది ఎలా ఉపయోగపడుతుంది..?

**వంటల్లో ఉపయోగించే వివిధ పదార్థాల్లో వెల్లుల్లి ఒకటి. దీనిని ఎంతో కాలంగా మనం వంటల్లో వాడుతున్నాం. వెల్లుల్లిని వంటలల్లో వేయడం వల్ల వంటల రుచి పెరుగుతుంది. అంతేకాకుండా మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే క్రియాశీలక పదార్థం ఉంటుంది. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని ఇటీవలి అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. లిపిడ్ ప్రొఫైల్స్, గ్లైసెమిక్ ఇండెక్స్, రక్తపోటు, ఆక్సీకరణ ఒత్తిడి వంటి వాటిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో వెల్లుల్లి మనకు ఎంతో దోహదపడుతుంది. గుండె ఆరోగ్యానికి వెల్లుల్లి ఏవిధంగా సహాయపడుతుందో వైద్యులు వివరిస్తున్నారు.**


**రక్తపోటును తగ్గించడం...**
వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో రక్తనాళాలు వ్యాకోచం చెందుతాయి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె మొత్తం పనితీరును మెరుగుపరచడంలో వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో వెల్లుల్లి మనకు ఎంతో



ఉపయోగపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల ధమనుల్లో అడ్డంకులు ఏర్పడతాయి. దీంతో తీవ్రమైన గుండె సమస్యల బారిన పడాల్సి వస్తుంది. కనుక వెల్లుల్లిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె పనితీరు మెరుగుపడడంతో పాటు గుండె కండరాలు బలంగా తయారవుతాయి.


**రక్తాన్ని పలుచగా చేస్తుంది..**
వెల్లుల్లిలో ఉండే సమ్మేళనాలు రక్తాన్ని పలుచగా చేసి రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తాయి. దీంతో గుండె జబ్బుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. అయితే రక్తం పలుచగా అవ్వడానికి మందులు వాడే వారు వెల్లుల్లిని వాడే విషయంలో జాగ్రత్త వహించాలి. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల తలెత్తే ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడడంతోపాటు దీర్ఘకాలిక గుండె జబ్బుల బారిన పడకుండా ఉండవచ్చు.

**రక్తనాళాల ఆరోగ్యం..**
గుండె కండరాలు బలహీనపడినప్పుడు లేదా ధమనుల్లో అడ్డంకులు ఏర్పడినప్పుడు గుండె లైనింగ్ వాపులకు గురి అవుతుంది. ఇది



జరగకుండా అడ్డుకోవడానికి గుండె లైనింగ్ స్థితిస్థాపకతను, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వెల్లుల్లి మనకు దోహదపడుతుంది.

రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి రక్తప్రసరణ సాఫీగా సాగేలా చేయడంలో కూడా వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. ఇలా అనేక రకాలుగా వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. దీనిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు శరీర ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. వెల్లుల్లిని ఆహారంలో భాగంగా తీసుకుంటూ చక్కని జీవన శైలిని పాటిస్తూ పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.





అవని

# మీ శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉందా..?

**మన శరీరం ప్యూరిన్ లను విఛిన్నం చేసినప్పుడు అనేక వ్యర్థాలు విడుదల అవుతాయి. వాటిలో యూరిక్ యాసిడ్ కూడా ఒకటి. శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం లేదా మూత్రపిండాలు తగినంత యూరిక్ యాసిడ్ ను విసర్జించకపోవడం వల్ల రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగిపోతాయి. రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడాన్ని హైపర్ యూరిసెమియా అని పిలుస్తారు. ఇది క్రమంగా గౌట్, మూత్రపిండాల్లో రాళ్లు, ఆర్థరైటిస్, కీళ్లల్లో నొప్పులు ఏర్పడడం వంటి పరిస్థితులకు దారి తీస్తుంది. కనుక రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను అదుపులో ఉంచడం చాలా అవసరం. సరైన ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. వీటిలో ఉండే నీరు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఆల్కలైజింగ్ లక్షణాల కారణంగా యూరిక్ యాసిడ్ తక్కువగా ఉత్పత్తి అవ్వడంతో పాటు శరీరం నుండి కూడా సులభంగా బయటకు పోతుంది. యూరిక్ యాసిడ్ ను సహజంగా తగ్గించే పండ్లు, కూరగాయల వివరాలను వైద్యులు వెల్లడిస్తున్నారు.**



**కీరదోస..**
కీరదోసకాయలలో 90 శాతం నీరు ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల మూత్రవిసర్జన పెరుగుతుంది. దీంతో మూత్రం ద్వారా యూరిక్ యాసిడ్ సులభంగా బయటకు పోతుంది. దోసకాయలను తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ ఆమ్లత్వం కూడా తగ్గుతుంది. చెర్రీస్ లో ఆంథోసైనిన్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ ఉత్పత్తి తగ్గుతుంది. అంతేకాకుండా వీటిని తీసుకోవడం వల్ల గౌట్ మంటలు, నొప్పులు కూడా తగ్గుతాయని వైద్యులు చెబుతున్నారు. పుచ్చకాయ కూడా యూరిక్ యాసిడ్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిలో నీరు, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. పుచ్చకాయలను తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ పలుచబడి మూత్రం ద్వారా సులభంగా బయటకుపోతుంది. వీటిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

**ఆనపకాయ..**
ఆనపకాయలో కూడా నీటిశాతం ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ సులభంగా విసర్జించబడుతుంది. ఆనపకాయను తీసుకోవడం వల్ల జీర?క్రియ సులభతరం అవుతుంది. గౌట్ తో బాధపడే వారు ఆనపకాయలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. టమాటాలను తీసుకోవడం వల్ల శరీరంలో పీహెచ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. టమాటాల్లో ఉండే విటమిన్ సి యూరిక్ యాసిడ్ విసర్జనను ప్రోత్సహిస్తుంది. రోజూ ఉదయం నిమ్మకాయ నీటిని తాగడం వల్ల శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ సాఫీగా సాగుతుంది. శరీరంలో జీవక్రియ పెరుగుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

**బొప్పాయి..**
బొప్పాయి పండ్లను తీసుకోవడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ సాఫీగా సాగుతుంది. దీంతో యూరిక్ యాసిడ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. గుమ్మడికాయలో నీరు, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో కొత్తిమీర కూడా మనకు సహాయపడుతుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కాలేయం, మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. తద్వారా యూరిక్ యాసిడ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. క్యారెట్లలో ఆల్కలైజింగ్ లక్షణాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటాయి. క్యారెట్ జ్యూస్ లేదా క్యారెట్లను తీసుకోవడం వల్ల కీళ్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది.



# మార్కెట్

## ఫిబ్రవరి 1న వార్షిక బడ్జెట్..

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలకు సిద్ధమవుతోంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ప్రతియేటా కేంద్ర ఆర్థిక మంత్రి వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పిస్తారన్న విషయం తెలిసిందే. 2017 నుంచి ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెట్టే సంప్రదాయం కొనసాగుతోంది. ఈ సారి కూడా అదే తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. అదే సమయంలో బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన తేదీలు కూడా ఇంకా ప్రభుత్వం ప్రకటించలేదు. అయితే, ఈ సారి బడ్జెట్‌లో మధ్యతరగతి, రైతులు, యువత, మహిళలు, వ్యవసాయం, తయారీ రంగాలు, ఉపాధి స ృష్టి వంటి అంశాలపై ద ృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు.

## ఆల్‌టైమ్ గరిష్ఠా'నికి నిఫ్టీ..

### 500 పాయింట్లకు పైగా లాభపడ్డ సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ భారీ లాభాలతో ముగిశాయి. ఇంటర్నేషనల్ మార్కెట్స్ నుంచి మిక్స్‌డ్ ట్రెండ్ సంకేతాలు కనిపిస్తున్నా.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ లాంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు దన్నుగా నిలిచింది. ఎఫ్‌ఎంసీజీ మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ ఆల్‌టైమ్ గరిష్ఠా'లను తాకింది. సెన్సెక్స్ ఉదయం 85,259.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,188.60) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,812.27 వద్ద గరిష్ఠా'న్ని తాకింది. చివరికి 573.41 పాయింట్ల లాభంతో 85,762.01 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 26,340 వద్ద గరిష్ఠా'న్ని తాకి, చివరికి 182 పాయింట్ల లాభంతో 26,328 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ మళ్లీ 90 మార్కు దాటి 90.20కి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, ట్రెంట్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 60.82 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 4,387 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## పది నిమిషాల్లో డెలివరీ వెనకున్న

# రహస్యం ఇదీ : జొమాటో సీఈవో

భద్రతా సమస్యలపై గిగ్ వర్కర్లు చేపట్టిన సమ్మెతో అల్ట్రా ఫాస్ట్ డెలివరీలపై మరోసారి చర్చ ఊపందుకుంది. కొత్త సంవత్సరం రోజున వీరి సమ్మె జొమాటో, బ్లింకిట్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో డెలివరీ సేవలపై పెద్దగా ప్రభావం చూపించనప్పటికీ.. పది నిమిషాల్లో డెలివరీ మోడల్ వల్ల రైడర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్న ప్రశ్నలు సోషల్ మీడియాలో ఆసక్తిని రేకెత్తించాయి. ఈ నేపథ్యంలో దీనిపై జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ స్పందించారు. పది నిమిషాల్లో డెలివరీ విధానంపై వివరణ ఇచ్చారు. ఈ డెలివరీ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని నెటిజన్లకు అర్థమయ్యేలా వివరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వరుస పోస్టులు పెట్టారు. డెలివరీ వేగం మౌలిక సదుపాయాలపై ఆధారపడి ఉంటుందని, రైడర్లపై ఒత్తిడి ద్వారా కాదని గోయల్ వివరించారు. 'మీ ఇళ్ల చుట్టూ పెరుగుతున్న దుకాణాల వల్లే మా 10 నిమిషాల డెలివరీ సేవలు సాధ్యమవుతున్నాయి. డెలివరీ పార్ట్‌నర్స్ వేగంగా డ్రైవ్ చేయడం వల్ల ఇది సాధ్యం కాదు. అసలు డెలివరీ కోసం కస్టమర్‌కు మేం చేసిన టైమర్ ప్రామిస్ రైడర్‌కు యాప్‌లో కనిపించదు. బ్లింకిట్‌లో మాకు వచ్చిన ఆర్డర్‌ను ప్యాక్ చేయడానికి 2.5 నిమిషాల సమయం పడుతుంది. డెలివరీ సగటున 2 కిలోమీటర్ల పరిధిలోనే ఉంటుంది. గంటకు 15 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించినా 8 నిమిషాల్లో లొకేషన్‌కు రీచ్ అయిపోవచ్చు' అని తెలిపారు. అంతేకాదు, డెలివరీలు ఆలస్యమైతే తమ ఏజెంట్లకు ఎలాంటి జరిమానాలూ విధించమని, అలాగే సమయానికి డెలివరీ చేసినందుకు కూడా ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏమీ ఉండవని స్పష్టం చేశారు. దీనివల్ల వారిపై ఎలాంటి ఒత్తిడి ఉండదని పేర్కొన్నారు. తమ సంస్థలో డెలివరీ పార్ట్‌నర్లకు భద్రత కల్పిస్తున్నామని, ప్రతి ఒక్కరికీ వైద్య, జీవిత బీమా



అందిస్తున్నామని ఈ సందర్భంగా దీపిందర్ గోయల్ వెల్లడించారు.
గిగ్ వర్కర్ల సమ్మె మధ్యే న్యూఇయర్ రోజు జొమాటో, బ్లింకిట్ కలిసి రికార్డు స్థాయిలో 75 లక్షల ఆర్డర్లను డెలివరీ చేసినట్లు తెలిపారు.

## మళ్లీ పెరిగిన బంగారం



గతకొద్ది రోజులుగా క్రమేణా క్షీణిస్తున్న బంగారం ధరలు.. గురు వారం తిరిగి పుంజుకున్నాయి. 24 క్యారెట్ (99.9 స్వఛతే) 10 గ్రాముల రేటు ఢిల్లీలో రూ.640 పెరిగి రూ.1,38, 340గా నమో దైంది. అంతకుముందు 3 రోజుల్లో రూ.4,600 పతనమైన విషయం తెలిసిందే. కాగా, హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం రూ.170 పెరిగి రూ.1,35,060గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వఛతే) 10 గ్రాములు రూ.150 అందుకుని రూ.1,23,800 పలికింది. ఇదిలావుంటే దేశ రాజధాని నగరంలో కిలో వెండి ధర రూ.1,600 పడిపోయింది. రూ.2,37,400 వద్ద స్థిరపడింది. బుధవారం కూడా రూ.2,000 తగ్గిన సంగతి విదితమే. అయితే మంగళవారం ఆల్‌టైమ్ హైని తాకుతూ కిలో రూ.2,41,000 పలికింది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 28 డాలర్లు తగ్గి 4,310.89 డాలర్లుగా ఉన్నది. గత ఏడాది 10 గ్రాముల బంగారం ధర దేశీయ మార్కెట్‌లో రూ.58,750, కిలో వెండి రేటు రూ.1,49,300 ఎగబాకాయి.

# స్కోరు 750 దాటాలంటే

క్యాలెండర్ మారింది. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాం. ఆరోగ్యం, వ ృత్తి పరంగా ఎన్నో లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. వీటన్నింటికీ ఇంధనం లాంటిది ఆర్థికారోగ్యం. భవిష్యత్తులో సొంతింటి కల నెరవేర్చుకోవాలన్నా, పిల్లల ఉన్నత చదువులకు, విదేశాలకు పంపాలన్నా, అత్యవసరాల్లో ఆదుకోవాలన్నా బ్యాంకుల నుంచి రుణం తీసుకోవడం ముఖ్యం. బ్యాంకులు మనకు రుణం ఇవ్వాలంటే, ముందుగా చూసేది మన సంపద లెక్కలు కాదు.. మన క్రెడిట్ స్కోరు. గతంలో కేవలం రుణం ఇచ్చేందుకు మాత్రమే స్కోరును చూసేవారు. కానీ, ఇప్పుడు వడ్డీ రేటును నిర?యించడంలోనూ క్రెడిట్ స్కోరుదే కీలక పాత్ర. 750 కంటే ఎక్కువ స్కోరున్న వారికి ఒక వడ్డీ రేటు.. అంతకంటే తక్కువ ఉన్న వారికి మరో రేటు ఉంటోంది. కాబట్టి, కొత్త ఏడాదిలో మీ స్కోరు గరిష'ంగా ఉంచుకునేందుకు పాటించాల్సిన ప్రణాళికలేమిటో చూద్దాం..

చెల్లింపుల చరిత్ర
క్రెడిట్ స్కోరును నిర?యించడంలో సుమారు 35 శాతం వరకూ మీ చెల్లింపుల చరిత్రదే ఉంటుంది. మీరు గతంలో తీసుకున్న రుణాలను ఎంత సక్రమంగా తీరుస్తున్నారన్నదే ఇక్కడ కీలకం. గడువు తేదీ దాటిన తర్వాత చెల్లిస్తే.. బ్యాంకు జరిమానా వేయడమే కాదు.. ఆ విషయాన్ని క్రెడిట్ బ్యూరోలకు నివేదిస్తుంది. ఇది, మీ రికార్డులో 24 నెలలపాటు అలాగే ఉండిపోతుంది. పని ఒత్తిడిలో తేదీలు మర్చిపోవడం సహజం. అందుకే, మీ లోన్ ఈఎంఐలు, క్రెడిట్ కార్డు బిల్లుల కోసం బ్యాంకు ఖాతాలో ఆటో డెబిట్ పెట్టుకోవడం ఉత్తమం. ఇది మిమ్మల్ని డిఫాల్టర్ కాకుండా కాపాడుతుంది. క్రెడిట్ కార్డు బిల్లులో మొత్తం బాకీ కాకుండా.. కనీస మొత్తం చెల్లించి, ఊపిరి పీల్చుకుంటే పొరపాటే. దీనివల్ల అసలు అప్పు తగ్గదు సరికదా.. వడ్డీల మీద వడ్డీలు పడి అప్పుల ఊబిలో కూరుకుపోతారు. ఇది స్కోరును దారుణంగా దెబ్బతీస్తుంది.

వినియోగంపై కన్నేయండి
మీకు రూ.5లక్షల క్రెడిట్ పరిమితి ఉన్న కార్డు ఉందనుకుందాం. అంత మొత్తం ఉంది కదా అని ప్రతి నెలా రూ.4లక్షల వరకూ వాడేస్తున్నారా? ప్రమాదంలో ఉన్నట్లే. మీకు మంజూరైన క్రెడిట్ కార్డు పరిమితిలో 30 శాతానికి మించి వాడొద్దు. పరిమితికి మించి వాడితే మీరు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారని నిత్యం, అప్పుల మీద ఆధారపడుతున్నారని బ్యాంకులు భావిస్తాయి. ఇది స్కోరు తగ్గేందుకు కారణమవుతుంది. ఖర్చులు ఎక్కువగా ఉంటే, ఒకే కార్డును కాకుండా, రెండు మూడు కార్డులకు విభజించండి. లేదా కార్డుల క్రెడిట్ పరిమితిని పెంచుకునేందుకు ప్రయత్నించండి.
వైవిధ్యంగా.. మీ రుణ పోర్ట్‌ఫోలియోలో కేవలం క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు మాత్రమే ఉంటే స్కోరు పెరగడం కొంచెం కష్టం. హామీ లేని రుణాలతో పాటు, గృహరుణం, వాహన రుణాల్లాంటివీ ఉండాలి. వివిధ రకాల రుణాలను మీరు సమర్థంగా నిర్వహించగలరని ఇది రుజువు చేస్తుంది. వైవిధ్యం కోసం కొత్త రుణాలను తీసుకోవడం మంచిది కాదు.

**పాత కార్డులతో..** కొంతమంది ఎన్నో ఏళ్లుగా ఉపయోగిస్తున్న క్రెడిట్ కార్డును రద్దు చేసుకుంటారు. ఇది కొన్నిసార్లు స్కోరును తగ్గిస్తుంది. మీ క్రెడిట్ చరిత్ర ఎంత సుదీర్ఘంగా ఉంటే, బ్యాంకర్లకు మీపై అంత నమ్మకం పెరుగుతుంది. పాత క్రెడిట్ కార్డును కొనసాగించడం వల్ల మీ సగటు రుణ కాల పరిమితి పెరుగుతుంది. ఇది స్కోరుకు సానుకూల అంశం. ఒకవేళ ఆ కార్డుకు వార్షిక రుసుము ఉంటే, దాన్ని జీవిత కాల ఉచిత కార్డుగా మార్చుకునే ప్రయత్నం చేయండి. కానీ, రద్దు చేసుకోవద్దు.

**తరచూ దరఖాస్తులు వద్దు...** రుణం అవసరం లేకపోయినా, ఆఫర్లు వస్తున్నాయని ఆన్‌లైన్‌లో ప్రతిదానికీ దరఖాస్తు చేయొద్దు. మీరు రుణం కోసం ప్రయత్నించిన ప్రతిసారీ బ్యాంకు మీ క్రెడిట్ రికార్డును తనిఖీ చేస్తుంది. దీన్నే 'హార్డ్ ఎంక్వైరీ' అంటారు. తక్కువ సమయంలో ఎక్కువ పరిశీలనలు జరిగితే.. మీ స్కోరు తగ్గుతుంది. మీ అంతట మీరే ఆన్‌లైన్‌లో క్రెడిట్ స్కోరును పరిశీలించుకోవడం వల్ల స్కోరు తగ్గదు. కానీ, బ్యాంకులు చూస్తే తగ్గుతుంది.

**తప్పులుంటే..** సాంకేతిక కారణాల వల్ల లేదా బ్యాంకు సిబ్బంది పొరపాట్ల వల్ల మీ క్రెడిట్ నివేదికలో తప్పులు దొర్లే అవకాశం ఉంది. కనీసం ఆరు నెలలకోసారైనా




మీ పూర్తి క్రెడిట్ నివేదికను డౌన్‌లోడ్ చేసుకొని చూడండి. మీ పేరు, పాన్ నంబరు, చిరునామా సరిగ్గా ఉన్నాయా, ముందే తీర్చేసిన రుణాలు ఇంకా 'యాక్టివ్'గా చూపిస్తున్నాయా గమనించండి. ఏమైనా పొరపాట్లు ఉంటే సంబంధిత క్రెడిట్ బ్యూరోల ఫిర్యాదుల కేంద్రాన్ని సంప్రదించాలి. సాధారణంగా 30 రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుంది. క్రెడిట్ స్కోరు రాత్రికి రాత్రే పెరగదు. పైన చెప్పిన సూత్రాలను కనీసం 6-12 నెలల పాటు కచ్చితంగా పాటిస్తే.. 2026 ముగిసే నాటికి మీ స్కోరు కచ్చితంగా 750-800 మధ్య ఉంటుంది.

### మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డిని

## కలిసిన నూతన సర్పంచ్‌లు



**వికారాబాద్, జనవరి 3(నినాదం)**: జిల్లా పరిధిలోని నవాబుపేట మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల సర్పంచ్ లు ఎన్నికైన నూతన సర్పంచ్ లు కొందరు శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. యాదవరెడ్డి మండలానికి చెందిన వారు కావడం సీనియర్ నాయకుడు కావడంతో వారు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన విజయం సాధించిన వారిని అందుకోసం శ్రమించిన కార్యకర్తలను అభినందించారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి మంచి సర్పంచ్ లుగా నిస్వార్థంతో సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ నియోజకవర్గం ఇంచార్జీ భీంభరత్, పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, నాయకులు కొండల్ యాదవ్, శివప్రసాద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఫుట్‌పాత్‌ల శుభ్రం



**కాప్రా, జనవరి2 (నినాదం)** : స్వచ్ఛ సర్వేక్షన్ షెడ్యూల్లో భాగంగా నాచారం మరియు కాప్రా సర్కిల్ లో ఫుట్ పాత్ మరియు పార్కులు శుభ్రం చేయడం జరిగింది . ఫుట్ పాతులపై మరియు పార్కుల్లో పిచ్చి మొక్కలు, రాళ్లు మట్టి చెత్తాచెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద, కాప్రా డిఈ రవి, నాచారం డిఈ బాలకృష్ణ, ఏఈ వెన్నెల, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్లు రామకృష్ణ, శ్రీనివాస్, యాదగిరి, సోమేశ్ కృష్ణ, ఎస్ ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు నిర్మాణ పనులను

## పరిశీలించిన కార్పొరేటర్



**కాప్రా, జనవరి 2 ( నినాదం )** :రోడ్డు నాణ్యత పరిమాణాలలో లోపాలు ఉండొద్దు దేవేందర్ రెడ్డి. మల్లాపూర్ డివిజన్ లోని గ్రీన్ హిల్స్ కాలనీ మరియు గోకుల్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను అధికారులతో, స్థానికులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డిఈ రూప, ఏఈ స్రవంతి, కాలనీ వాసులు మల్లారెడ్డి, రంగారెడ్డి, సుధాకర్ రెడ్డి, కాసిం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీగుల్ల శ్రీనివాస్, వై మల్లేష్, వాసుదేవ్ గౌడ్, పద్మ రెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

### కొత్త సంవత్సరంలో కొంగొత్త

## ఆశయాలతో ముందుకెళ్లండి

**మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్**



**జవహర్ నగర్, జనవరి 2 (నినాదం)**: కొత్త సంవత్స రంలో కొంగొత్త ఆశయా లతో ముందు కెళ్లాలని మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పుర స్కరించుకొని బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ నుండి సీని యర్ కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి తన నివాసానికి వచ్చిన జవహర్ నగర్ నాయకులతో మాట్లాడుతూ కొత్త సంవత్సరం కొంగొత్త ఆశయాలతో ముందుకెళ్లాలని జవహర్ నగర్ అభివృద్ధియే ధ్యేయంగా పనిచేయాలని పార్టీని బలోపితం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. జవహర్ నగర్ అన్ని రంగాల్లో అభివ ృద్ధి సాధించాలనే ఆశయంతో పనిచేస్తున్నామని జవహర్ నగర్ సర్వతోముఖాభివ ృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో జవహర్ నగర్ సర్వతో ముఖాభివ ృద్ధిని సాధిస్తుందని జోష్యం చెప్పారు. గరీబోళ్లకు నివాసమైన జవహర్ నగర్ ను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర గుడ్ల వెంకటేశ్వర్లు, జవహర్ నగర్ మాజీ మేయర్ కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, డిఎస్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బొల్ల పద్మారావు, రమేష్, సదానందం, క ృష?, తదితర నాయకులు పాల్గొన్నారు.

### రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్

## నేతకు మాతృ వియోగం



**అల్వాల్, జనవరి2 (నినాదం)**: రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు స్వర్గం రవి అమ్మ గారైన స్వర్గం సరోజ (85) కొన్ని రోజు లుగా అనారోగ్యంతో బాధప డుతు నిన్న యశోద ఆసుపత్రిలో కన్ను మూ శారు వారి అంతక్రియలు ఈరోజు మధ్యాహ్నం అమ్ముగూడ లోని శ్మశాన వాటికలో అంత క్రియలు జరిగాయి అంత్యక్రి యలులో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ హాజరై నివాళలు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్రా శ్రీనివాస్ రెడ్డి,,రాజి రెడ్డి,సుధాకర్ గౌడ్ ,నర్సింగ రావు,సిద్దిరాములు గౌడ్ తదితరులు ఉన్నారు స్వర్గం రవి గారి హుజురాబాద్ నియోజకవర్గం కి చెందిన పలు పార్టీల నాయకులు తదితరులు హాజరు అయి వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

### కొత్త సంవత్సర వేడుకల్లో

# కూచిపూడి నృత్యాల సందడి



**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**ఏఎస్ రావు నగర్, జనవరి 2 (నినాదం)**: వైకుంఠ ఏకాదశి, నూత న సంవత్సరాన్ని పురస్కరించుకొని డా. ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కూచిపూడి న ృత్య ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి. సంప్రదాయ కళారూపమైన కూచిపూడి న ృత్యాల ద్వారా స్వామివారి లీలలు, పురాణ ఇతిహాస ఘట్టాలను ఆవిష్కరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నక్షత్ర నాట్య నిలయం ఆధ్వర్యంలో, అంకం శిరీష నేత ృత్వంలో ఈ న ృత్య కార్యక్రమం భక్తి రసంతో ఘనంగా జరిగింది. కళాకారులు తమ నైపుణ్యం, హావభావాలు, భావప్రకటనలతో స్వామివారి మహిమను చాటుతూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆలయ ప్రాంగణ మంతా భక్తిమయ వాతావరణంతో ఉత్సవ శోభను సంతరించుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమా ప్రకాష్ రావు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ పీఏ, ఓఎస్డీ పరమేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి న ృత్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాకారుల ప్రదర్శనలను తిలకించి, సంప్రదాయ న ృత్య కళను ఆదరిస్తూ కళాకారులను అభినందించారు. ఈ సందరరేగా బ్రాహ్మంజలి, పూర్వారాగం, మూషిక వాహనం, మహాభారత ఘట్టాలు, అన్నమాచార్య కీర్తనలు, దేవీ స్తుతి సరస్వతి, పిబారే రామరసం, అంబ శాంభవి వంటి న ృత్యాంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తాళలయ సమన్వయంతో కూడిన న ృత్య కదలికలు, కళాకారుల భావప్రకటన ప్రేక్షకుల ను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లాయి. పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై నూతన సంవత్సరాన్ని భక్తి పరవశంలో జరుపుకున్నారు. సంప్రదాయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన ఈ కూచిపూడి న ృత్య ప్రదర్శనలు నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని భక్తులు అభిప్రాయపడ్డారు.



### జిల్లాస్థాయి సబ్ జూనియర్

## అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు





**జవహర్ నగర్, జనవరి 2 (నినాదం)**: జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలను ఈనెల 4న నిర్వ హిసు _న్నామని మేడ్చల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. చర్లపల్లి లోని క్రీడా మైదానంలో 8, 10 ,12, 14, 20. ఏళ్ల లోపు బాల బాలికల పరుగు పందెం, జంపింగ్, త్రోయింగ్ అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిభ కనబరిచిన వారు ఈనెల 18న అదిలా బాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. పూర్తి వివరాలకు 9849612733 నెంబర్ ను సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

### కేఎం ప్రతాప్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## అయోధ్య నగర్ పార్టీ నేతలు



**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నినాదం)** : నూతన సంవత్సరం సందరరేగా, అయోధ్య నగర్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా కె ఎం ప్రతాప్ అయోధ్య నగర్ కాంగ్రెస్ కమిటీ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు క ృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయోధ్యనగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బిజిలి శంకర్, ఉపాధ్యక్షులు మాద రమేష్, అచ్చి బాబు, శరభయ్య, శివ గౌడ్, భాస్కర్ ముదిరాజ్,అరుణ్, సురేష్,లక్షన్, సాలయ్య ముదిరాజ్, కరీం భాయ్, రామ్ క ృపాల్ యాదవ్, పురుషోత్తం, మల్లికార్జునరావు,ప్రభు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూరకంగా కలిసిన డిసి



**అల్వాల్, జనవరి 2( నినాదం)**:మల్కాజ్‌గిరి శాసనసభ్యులు గౌరవ శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి నీ వారి క్యాంపు కార్యాలయంలో అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ భోగీశ్వరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ అల్వాల్ సర్కిల్ పరిధిలోని వివిధ అభివ ృద్ధి పనులు, ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ, రహదారి అభివ ృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలను వేగంగా పరిష్కరించాలని, అభివ ృద్ధి పనుల్లో అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే డిసి అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పని చేయాలని ఈ సందరరేగా సూచించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీ భోగీశ్వరులు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కు డిసి తెలిపారు

### కడ్తాల్‌లో మృతుని కుటుంబానికి అండగా

## ఆర్థిక సహాయాలు చేసిన బీఆర్ఎస్ నాయకులు



**మహేశ్వరం, జనవరి 2 (నినాదం)**: కడ్తాల్ మండల కేంద్రంలోని నిన్న సాయంత్రం బోసు నారయ్య అనారోగ్యంతో మరణించారు వారి మ ృతదేహానికి పూలమాలవేసినివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి అధైర్య పడవద్దని పరామర్శించి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాక ృష? మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ తన ట్రస్ట్ నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.అలాగే కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయలు ఆర్థిక సాయం కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి 5000 రూపాయల ను బోసు నారయ్య కుటుంబ సభ్యులను ఆర్థిక సహాయం అందిం చారు. ఈరోజు ఉదయం ఎంగిడి బాలయ్య ఏ.పీ.జీ.బి.బ్యాంక్ రిటైర్మెంట్ ఉద్యోగి ఉదయం 4 గంటలకు మరణించారు.ఇట్టి విషయం తెలుసు కున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో . గ్రామ కమిటీ అధ్యక్షుడు రామక ృష? మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు అశోక్ నరసింహ సురేష్ యాదయ్య వెంకటేష్ శ్రీను జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న

## బాధితులను పరామర్శించిన ఎంపీ ఈటల



**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నినాదం)**:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ భవాని నగర్ వెలోర్ అసోసియేషన్ సభ్యులు నూతన సంవత్సర వేడుకల సందరరేగా ఏర్పాటుచేసిన విందులో ఫుడ్ పాయిజన్ తో అస్వస్థత గురై మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పార్టీ ముఖ్యఅతిలతో కలిసి సూరారం లోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న బాధితులను, వారి చికిత్స విధానంను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అస్వస్థతకు గురి అయిన వారు త్వరలోనే కోలుకుంటారని ఆందోళన చెందవద్దని తెలిపారు. బాధితులకు అందుతున్న చికిత్సను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన బాధితులకు నాణ్యమైన వైద్యం అందించి వారిని ఆరోగ్యవంతులుగా చేయాలని ఎంపి వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, ఎం .ఎస్ వాసు, రావుల ప ృథ్వి, భరత్ కుమార్, మంజునాథ్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### అల్కాపూర్ నుండి

## కోఠి వరకు బస్సు సేవలు



**రాజన్న నగర్ జనవరి 2 (నినాదం)** : జిహెచ్ఎంసి పరిధి నార్సింగి సర్కిల్ మణికొండ అల్కాపూర్ నుండి కోఠి వరకు కొత్తగా బస్సు సేవలను శుక్రవారం ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆధ్వర్యంలో మెహదీపట్నం బస్ డిపో మేనేజర్ బి. వెంకట కృష్ణమూర్తి, ప్రారం భించారు. ఈ సందరరేగా మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి సురక్షితంగా గమ్యానికి చేరుకోండి అని తెలిపారు. ఈ సందరరేగా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీ అధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ... సామాన్య ప్రజల సౌకర్యార్థం బస్సు సేవలను ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు.కొత్తగా ప్రవేశపెట్టిన బస్సు సేవలను స్థానికులు ఉపయోగించుకోవాలని అభ్యర్థించారు, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బస్సు సర్వీసులను ప్రారంభించడంలో సహకారం మద్దతు ఇచ్చినందుకు మెహదీపట్నం బస్ డిపో అధికార సిబ్బందికి ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. రాయ దుర్గం మెట్రో స్టేషన్ వైపు ఎక్కువ ఉద్యోగస్తులు ఉండడంతో బస్సులో లేక ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించి ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన వివరించారు. ఆ ప్రాంతాలలో బస్సు సేవలను మరిన్ని కల్పించి సమస్యను పరిష్కరించేందుకు క ృషి చేయాలని ఆర్టీసీ అధికారులను ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో కాలనీ జనరల్ సెక్రటరీ డి. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు శంకర్ దేవ్ శశి ఈసీ సభ్యులు చకిలం శ్రీధర్, ప్రదీప్ కుమార్ రెడ్డి, మహేంద్ర చారి, పవన్ కుమార్ నాయుడు, శర్మ, వెంకట రామ్, తదితరులు పాల్గొన్నారు.

### అల్వాల్ డివిజన్‌ను

## ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దుతా

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, జనవరి 2(నినాదం)**: అల్వాల్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఒక ఆదర్శవతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అల్వాల్ డివిజన్ రెడ్డిఎంక్లేవ్ లో రోడ్ నెంబర్ 8 లో జరుగుతున్న సీసీ రోడ్డు ,అభివ ృద్ధి పనులను డి ఈ ప్రశాంతి తో కలిసి పర్యవేక్షించారు. నాణ్యతలో ఎలాంటి అవకతవకలు కాకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. పార్కు స్థలంలో కూడా అభివృద్ధి పరుచుట, ఆట వస్తువులను సకాలంలో ఏర్పాటు చేయాలని అది .కారులతో అధికారులకు ఆదేశించారు.. రెడ్డి ఎంక్లేవ్ వాసులు తమ కాలనీని అభివ ృద్ధి పరచడంలో ముందు భాగంలో ఉన్నదని సంత ృప్తి పడి, ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ దివాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి ,కాలనీవాసులు పాల్గొన్నారు. యాదగిరి గౌడ్, లింగారెడ్డి, అరుణ్, సాజిద్ హాజరైనారు.

### కొలను హనుమంత రెడ్డికి నూతన సంవత్సర

## శుభాకాంక్షలు తెలిపిన కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నినాదం)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డికి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రవాణాశాఖ ఆధ్వర్యంలో సీట్ బెల్ట్ పై అవగాహన



**కరీంనగర్, జనవరి 2(నినాదం):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 లో భాగం గా,రవాణాశాఖ కరీం నగర్ ఆధ్వర్యం లో వాహన ఛోదకుల కు సీట్ బెల్ట్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ముం దుగా రేణికుంట టోల్ ప్లాజా సమీపంలో జరిగిన అవగా హన కార్యక్రమం లో భాగం గా అరవై కార్ల డ్రైవర్ల ను తనిఖీ చేయగా 45 మంది డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించనందున సీట్ బెల్ట్ ధరించక పోవడం మూలం గా వాహనాల ఛోదకులు తమ విలువైన ప్రాణాల ను కోల్పోతున్నందున ప్రతి వాహన డ్రైవర్ సీట్ బెల్ట్ ధరించాలనే అవగాహన ను కలిగించడం లో భాగం గా పువ్వుల ను బహూకరించి చైతన్య పరచడం జరిగింది.ఈ కార్యక్రమం లో డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ రాహుల్ కుమార్, యమ్.వి.ఐ.రవి కుమార్, ఏ.యమ్.వి.ఐ లు స్రవంతి ,హరితలు మరియు రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆరినేటర్ డాక్టర్ నీలం సంపత్ ,రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం చట్టాలు అమలు చేయాలి



**కరీంనగర్, జనవరి 2(నినాదం):** కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుంది అని కార్మిక చట్టాలు అమలు కావడం లేదని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాలో మట్టి ఇటుక బట్టి ఇండస్ట్రీలో. రైస్ మిల్ ఇండస్ట్రీ రంగంలో. భవన నిర్మాణ ఇతర నిర్మాణ రంగంలో శ్రమ దోపిడి జరుగుతుందని ఆరోపించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాలలో వలస కార్మికులను తీసుకొని వచ్చి తక్కువ రేటుకు పని చేయించుకుంటూ వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించ కుండా. సామాజిక భద్రత లేకుండా. అక్రమంగా లేబర్. కార్మికులతో పెట్టుబడి వ్యాపారాలు పనిచేయుచుకుం టున్నారని అన్నారు. భవన నిర్మాణ రంగంలో లేబర్ మరి యు కార్మికులకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కార్మిక సంక్షేమ బోర్డు నుండి వారికి వచ్చే లబ్ధి సరైన టైంలో అందడం లేదని ఆయన అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లా అన్ని రంగాలలో కార్మికులను ఆదుకోవాలని,కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు లేకుంటే లేబర్. కార్మికుల పక్షాన నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ హెచ్చరించారు.

## పెళ్లి కావడం లేదని పురుగుల మందు తాగి ఆత్మహత్య



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** వివాహం కావడం లేదని జీవితం పై విరక్తి చెంది ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లందకుంట మండలంలోని భోగంపాడు గ్రామానికి చెందిన రత్న నేతాజీ(24) అనే యువకుడు పెళ్లి కావడం లేదని మనస్థాపంతో డిసెంబర్ 30న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా శుక్రవారం రోజున మృతి చెందాడు. మృతుని తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉంది

**జిల్లా ఆర్‌టిఎ మెంబర్ పడాల రాహుల్**



**కరీంనగర్, జనవరి 2(నినాదం):** 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రేణిగుంట టోల్గేట్ వద్ద సీటు పెట్టు ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుట మీద నిర్వహించిన అవగాహన కార్యక్రమం జిల్లా రీజనల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జనవరి 1 నుండి 31 తేదీ వరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా జరుగు తున్న రోడ్ ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కలిగించడంలో భాగంగా నూతన సంవత్సరం మొదటి రోజున ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని, ప్రతి నూతన సంవత్సరం రోజున మనమంతా ఏదో ఒక నూతన విధానానికి లేదా ఒక మంచి పనిని ప్రారంభించడానికి ప్రణాళిక చేసుకుంటాము, కార్యక్రమం ఏదైనా అది కార్యరూపం దాల్చాలంటే మనం జీవించి ఉండాలనేది ప్రధానమైన అంశం.నూతన సంవత్సరానికి స్వాగతం పలికే సంస్కృతిలో భాగంగా కుటుంబంలో వెలుగులు నింపడంతో పాటు మంచి జీవితాన్ని ప్రారంభించాలనే ఆలోచనలకు భిన్నంగా దురదృష్టవశాత్తు కొంతమంది మద్యం సేవించి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన వారిని చూశాము.
దేశాన్ని ముందుకు నడిపించగల శక్తి ఉన్న యువకులే ఈ విధమైన ప్రమాదాలకు గురి కావడం శోచనీయం వాటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని జాతీయ భద్రత మహోత్సవాలలో భాగంగా అటు కేంద్ర ప్రభుత్వం తో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కంకణ బద్ధులై రవాణా శాఖ ఆధ్వర్యంలో క్రియాశీలకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్స వాల కార్యక్రమాలను పూర్తిస్థాయిలో పర్య వేక్షిస్తూ ఈ కార్యక్రమం ఒక విప్లవంలా ప్రజల మధ్యకు వెళుతుందని సదుద్దేశంతో 31 రోజులపాటు ప్రతిరోజు ఒక వినూత్న మైన కార్యక్రమం ద్వారా రోజువారి ప్రణాళిక రచించి ఆ బాధ్యతను రాష్ట్రస్థాయిలో రవాణా శాఖ అధికారులు, ఆర్టీఏ మెంబర్ లపై పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజున కరీంనగర్ లో వాహన దారులు కార్లు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల అనుకోని ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, వాహనం నడిపేటప్పుడు డ్రైవర్లు కారులో తమతో ప్రయాణిస్తున్న తమ యజమానులకు, వారి కుటుంబ సభ్యులకు సీటు బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని సూచనలు చేయాలని, ఈ బాధ్యత వాహనం నడిపే డ్రైవర్ పై తప్పక ఉంటుందని, వారి చేతులో కొంత మంది ప్రాణాలు ఉన్నాయని గుర్తించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో డి.టి.ఓ శ్రీకాంత్ చక్రవర్తి, ఏంవిఐ రవి కుమార్, ఏఎంవిఐ లు స్రవంతి, హరిత యాదవ్, ప్లాజా మేనేజర్ దుర్గా రావు , రవాణా శాఖ కానిస్టేబుల్స్, టోల్ ప్లాజా సిబ్బంది, వాహన దారులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ టైనిటాట్స్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**సంక్రాంతి చాలా విశిష్టమైన పండుగ**

**పల్లె వాతావరణాన్ని తలపించే పండుగ సంక్రాంతి**



**కరీంనగర్, జనవరి 2(నినాదం):** సంక్రాంతి పండుగ అత్యంత ప్రాముఖ్యమైన పండుగ అని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ -,తమిళనాడులో వైభవంగా జరుపుకుంటారని లోగిళ్ళను కొత్త అల్లుళ్లతో, బంధుమిత్రులతో, కళకళలాడుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో పండుగ వాతావరణం తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి ముందస్తు సంక్రాంతి సంబరాలు మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి మహా విష?మూర్తికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉన్నదని, శ్రీమహావిష్ణువు అత్యంత ప్రీతికరమైన పండుగ అని ఈ పండుగ ద్వారా పల్లె వాతావరణం ఉట్టిపడేలా కనబడుతుందని చెప్పారు. ఈ పండుగ సందర్భంగా ఆకర్షణీయమైన ముగ్గులు, ముగ్గుల మధ్య గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, బసవన్న విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సంక్రాంతి పండుగను మూడు రోజులపాటు భోగి, మకర సంక్రాంతి, కనుమతో నిర్వహించుకుంటానని, కొత్త ధాన్యాలతో వంటలు చేస్తారని చెడుపై మంచి గెలుపుకు ఈ పండుగ ప్రతికని గుర్తు చేశారు గంగిరెద్దుల తో విన్యాసాలు చేయించడం, పాటలు పాడించడం ఈ పండగ ప్రత్యేకత అని వారు చెప్పారు. కుటుంబ సభ్యులందరం పల్లెలకు వెళ్లి సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడంతో పాటు చాలా వ ఋక్షాయంగా నిర్వహించుకుంటానని చెప్పారు.ఈ పండుగ ప్రక ృతికి, పంటలకు, కుటుంబ సంబంధాలకు, సంస్క ృతి సాంప్రదాయాలకు నిదర్శనమని చెప్పారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సంస్కృతిక కార్యక్రమాలను ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పలు నమూనాలు సంక్రాంతి వైభవాన్ని తెలియపరిచాయి. ప్రత్యేకంగా డూ డూ బసవన్న చేసినటువంటి చేష్టలు అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు సంప్రదాయ దుస్తులలో విచ్చేసి పండగ వైభవాన్ని చాటి చెప్పారు.

### నేడు కొండగట్టుకు

## పవన్ కళ్యాణ్ రాక




**మల్యాల, జనవరి 2 ( నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం రానున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. పవన్ కళ్యాణ్ తన ఇష్టదైవమైన ఆంజనేయ స్వామి దేవస్థాన ప్రాంతంలో 100 గదుల నిర్మాణ పనుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 35 కోట్ల 19 లక్షలు నిధులు మంజూరు చేయించి 96 గదులకు భక్తుల సౌకర్యార్థం ధర్మశాల లు నిమిత్తం కొండకు చేరుకొని భూమి పూజ చేయనున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం 11 గంటలకు కొండగట్టుకు చేరుకొని స్వామి వారిని దర్శించుకొని అనంతరం వై జంక్షన్ లో ధర్మశాల లకు ఏర్పాటుచేసిన స్థలంలో భూమి పూజ చేసి అనంతరం ఒక ప్రైవేటు రిసార్ట్లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కవిత లక్ష్మణ్



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా పశుగణాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాడి పశువులకు ఉచిత గరకోష వ్యాధుల నిర్వహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గండ్రపల్లి గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఈ పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 85 పశువులకు సూడి పరీక్షలు గరకోశ వ్యాధుల చికిత్సలు డాక్టర్లు నిర్వహించినట్లు తెలిపారు.25 లేగదూడలకు నట్టల నివారణ మందులు 17 పశువులకు సాధారణ చికిత్సలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేక బీరేందర్ డాక్టర్ రాజకుమార్ డాక్టర్ విజేందర్ డాక్టర్ అంబి రాజేష్ గోపాల మిత్ర సూపర్వైజర్ రామ్ రెడ్డి ఇల్లంతకుంట జేఈవో తిరుపతి రాచపల్లి జేఈవో రవీందర్ గోపాల మిత్రులు రావులతిరుపతి సంపత్ రాజ్ కుమార్ మహేందర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీఐ కరుణాకర్, హెడ్ కానిస్టేబుల్ మధుకు కఠిన సేవా పథకం



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన ఉత్తమ కఠిన సేవ పథకం హుజురాబాద్ పట్టణ సీఐ కరుణాకర్ హెడ్ కానిస్టేబుల్ మధు మల్లయ్య కు వరించింది. శాంతి భద్రతల పరిరక్షణలో వారు కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఉత్తమ కఠిన సేవ పథకాన్ని ప్రకటించింది. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన సిఐ కరుణాకర్ ను హెడ్ కానిస్టేబుల్ మధు మల్లయ్య ను సిబ్బందితోపాటు ఉన్నత అధికారులు అభినందించారు. భవిష్యత్తులో వీరు మరిన్ని ఉత్తమ పథకాలు సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పండుగలా ఏసిపి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**ఆలయంలో అన్నదానం ప్రత్యేక పూజలు**

**జమ్మికుంట, జనవరి 2 (నినాదం) :** నిత్య జనగణమనతో జమ్మికుంట కీర్తిని ప్రపంచానికి చాటిన అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రస్తుత కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి జన్మ దిన వేడుకలు జమ్మికుంట పట్టణం లో పండగల ఆయన అభిమానులు నిర్వహించారు. జనవరి 2 ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఏసిపి వీరాభిమాని సాయిని శ్రవణ్‌కుమార్ పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణకుమార్ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ సిఐగా పనిచేసిన సమయంలో నిత్య జనగణమన కార్యక్రమాన్ని ప్రారంభించి పట్టణ కీర్తిని ప్రపంచ నలుమూలల చాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రస్తుతం కాజీపేట ఏసీపీగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఆయన స్థానం సుస్థిరంగా ఉందని అన్నారు. పోలీసు శాఖలో ఇలాంటి వ్యక్తులు అరుదుగా కనిపిస్తారని అందరిని ఆప్యాయతతో పలకరిస్తూ అందరివాడుగా గుర్తింపు పొందడం ఆయనకే సాధ్యమని శ్రావణ్ తెలిపారు. ఏసీపి పుట్టిన రోజును పురస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేయడం జరిగిందని అలాగే స్పందన బ్లడ్ బ్యాంకు లో రక్తదానం కూడా చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**అభిమానాన్ని చాటుకున్న వినోద్..** మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన వినోద్ అనే యువకుడు ప్రశాంత్ రెడ్డి పై ఉన్న అభిమానంతో తన ఫ్లెక్సీని గాంధీ చౌరస్తాలో ఏర్పాటుచేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ, పోలీసులు అంటే ప్రజలు భయపడతారు కానీ ఆ భయాన్ని ప్రజల్లో లేకుండా పోలీసులపై గౌరవం పెరిగేలా ప్రశాంత్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవలు తనకు నచ్చాయని అలాంటి డైనమిక్ ఆఫీసర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మానవత్వం కలిగిన ఇలాంటి ఆఫీసర్లు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డ్ సభ్యులకు సన్మానం



**మల్యాల, జనవరి 2( నినాదం):** మల్యాల మండలంలోని వివిధ గ్రామాలలో మాల సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు వార్డు సభ్యులకు శుక్రవారం మల్యాల మండల మాల మహానాడు అధ్యక్షుడు ముద్దమల్ల స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఓబులాపూర్ సర్పంచ్ గాదం కుమార్, గొర్రెగుండం సర్పంచ్ సుంకే అంజలి లచ్చయ్య, మ్యాడంపల్లి సర్పంచ్ అంజయ్యలతో పాటు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఇంచార్జిగా సంతోష్‌కుమార్ నియామకం



**కరీంనగర్, జనవరి 2 (నినాదం):** – రాహుల్ గాంధీ దిశాని ర్దేశంలో, సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో తెలంగాణ ప్రభుత్వం 2024లో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన 'కులగ ణన సర్వే' కార్యక్ర మంలో రుద్ర సంతోష్ కుమార్ ను కోఆర్డినేటర్‌గా కీలక బాధ్యతలు నిర్వ హిస్తూ, ఈ చారిత్రా త్మక ప్రక్రియను టిపిసిసి అధ్య క్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం, పార్టీ పరంగా విజయవంతంగా ముందుకు నడిపించడంలో ముఖ్య పాత్ర పోషించారు. అదేవిధంగా, 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వార్‌రూమ్ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టి, సమర్థవంతమైన వ్యూహాత్మక ప్రణాళికలు, సమన్వయం మరియు ఆధునిక ప్రచార విధానాల ద్వారా పార్టీ ఘన విజయానికి విశేషంగా తోడ్పడ్డారు.– గతంలో ఏఐసిసి ఓబీసీ, ఐటీ ఆపరేషన్స్ ఇంచార్జ్‌గా, ప్రస్తుతం తెలంగాణ కాంగ్రె స్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఓబీసీ వర్గాల సాధికారత, సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాల కోసం ఆయన చేసిన నిరంతర క ృషికి గుర్తింపుగా ఏఐసిసి ఓబిసి చైర్మన్ శ్రీ అనిల్ జైహింద్ యాదవ్ గారు, ఈ బాధ్యత అప్పగించబడినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## చికిత్స పొందుతూ మహిళ మృతి



**పాలేరు జనవరి 02 (నినాదం):** వంట చేస్తుండుగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇరువురు తీవ్ర గాయాలైయ్యాన ఘటన లో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన ఇందుమతి (50) అనే మహిళ మంగళ వారం వంట చేస్తుండుగా గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించి తీవ్ర గాయాలై య్యాయి. పరిస్థితి విషమించటంతో హైద్రాబాద్‌లో చేర్పించారు.చికిత్స పొందుతూ శుక్రవారం హస్పిటల్‌లో మృతి చెందింది.

### కళాశాలలకు దగ్గరగా ఉన్న

## కృష్ణ వైన్స్‌ను తరలించండి

**-ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు**



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన క ృష? వైన్స్‌ను వెంటనే అక్కడ నుండి తరలించాలని జమ్మికుంట ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం బిజెపి నాయకులు. బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో శుక్రవారం క ృషా? వైన్స్ షాపును వీణవంక రోడ్డు నుండి తరలించాలని ఎక్సైజ్ సీఐ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ దగ్గర లో ఉన్న క ృష? వైన్ షాప్ ని వేరే చోటుకు తరలించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు డిమాండ్ చేశారు.క ృష? వైన్ షాప్ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల కి కేవలం 90 మీటర్ల దూరంలో, కాకతీయ స్కూల్ గేటు కి 50 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయడం వలన కళాశా లకు వెళ్ళే విద్యార్థి, విద్యార్థినిలకు తాగుబో తుల ద్వారా వేదింపులు తప్పడం లేదని, అలాగే యువ విద్యార్థులు చెడు అలవాట్లకు అట్రాక్ట్ అయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. అంతేకాకుండా పవిత్రమైన గీతామందిర్, కన్యకాపరమేశ్వరి బ్రహ్మం గారి ఆలయాలకు వెళ్ళే మహిళా భక్తులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు, ఇప్పటికైనా రాష్ట్ర రహదారికి అనుకొని, కళాశాలలకు దగ్గర ఉన్న క ృష్ణ వైన్ షాప్‌ను వేరే చోటుకు తరలించాలని జమ్మికుంట ఎక్సైజ్ సిఐకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

## సిఐ కరుణాకర్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** హుజురాబాద్ సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం వచ్చిన సందర్భంగా సిఐ కు ఘన సన్మానం చేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు. హుజురాబాద్‌లో మంచి సేవలు, నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించి హుజురాబాద్ పట్టణంలో శాంతిభద్రలు నెలకొల్పేందుకు పోలీస్ శాఖ నిరంతరం క ృషి చేస్తున్నారని గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం సిఐ కరుణాకర్ కు ఉత్తమ సేవా పథకం రావడం పట్ల హుజురాబాద్ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, పట్టణ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ జేఏసీ కన్వీనర్ సందెల వెంకన్న, మండల అధ్యక్షులు నడిగోటి రమేష్, ఉపాధ్యక్షులు కొలిపాక క్రాంతి కుమార్, హుజురాబాద్ 26 వార్డ్ కాంగ్రెస్ నాయకులు మంద బిక్షపతీ (కె.ఆర్), ఎర్ర బజ్జ నారాయణ, పంజాల వెంకటేశ్వర్లు గౌడ్, రాజు, కందుకూరి భాస్కర్, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొని సిఐ కరుణాకర్ కు క ృతజ్ఞతలు తెలియజేశారు.

### ప్రయాణం చేసేటప్పుడు

## సీట్ బెల్ట్ విధిగా ధరించండి

**చిన్న నిర్లక్ష్యం భారీ ప్రమాదానికి దారితీస్తుంది**

**ఎంవిఐ కంచె వేణు**



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పరకాల రోడ్డు క్రాస్ వద్ద సీట్ బెల్ట్ పై అవగాహన సదస్సు నిర్వహించిన హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచె వేణు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ మాట్లాడుతూ ప్రయాణంలో సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదాలను నివారించ వచ్చునని తీవ్రమైన గాయాల నుండి రక్షిస్తుందని చట్టపరంగా కూడా ఇది తప్పనిసరి అని డ్రైవర్లు ప్రయాణీకులు (ముందు, వెనుక సీట్లలో ఉన్నవారు) అందరూ ప్రతి ప్రయాణంలో, ఎంత చిన్నదైనా సరే తప్పకుండా సీట్ బెల్టు ధరించాలని వాహనదారులకు తెలిపారు. సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు వాహనం నుండి బయటకు విసిరి వేయకుండా నిరోధిస్తుందని ఇది మరణాలకు ప్రధాన కారణం అవుతుందని అన్నారు. కారు లోపలి భాగాలను ఢీ కొనకుండా, లేదా పక్కకు విసిరి వేయబడకుండా కాపాడుతుందని తెలిపారు తీవ్రమైన గాయాల ప్రమా దాన్ని సగానికి పైగా తగ్గిస్తుందని భారతదేశంలో మోటారు వాహన చట్టాల ప్రకారం తప్పకుండా పాటించాలని ఈ నిబంధనను ఉల్లంఘించిన వారికి జరిమానా విధిస్తారని తెలిపారు.వెనుక సీటులో కూర్చున్న వారు కూడా సీట్ బెల్ట్ పెట్టుకోకపోతే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువ ఉంటుందని అన్నారు. దీనిపై కొత్త నిబంధనలు వచ్చాయిఇది కేవలం డ్రైవింగ్ చేసేవారికి మాత్రమే కాదు, క్యాబ్స్, టాక్సీలు వంటి అద్దె వాహనాల్లో ప్రయాణించేవారికి కూడా వర్తిస్తుందని తెలిపారు. 40 నుండి 60 శాతం మంది సీటు బెల్టు పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ విషయాలను మీ పిల్లలకు కూడా తెలిసేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ నాగరాజు, హెూంగార్డ్ బుర్ర సురేష్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్



**ధర్మపురి ప్రతినిధి. జనవరి 02 ( నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మున్సిపల్ ఎన్నికలకు వెళ్లనున్న నేపథ్యంలో నోటిఫికేషన్ విడుదలకు ముందే మున్సిపల్ అధి కా ర ు ల ు కార్యాచరణ ప్రా ర ం భి ం చా ర ు. ధర్మపురి మున్సి పల్ పరిధిలోని పలు ప్రభుత్వ భవనాల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.గోదావరి నది తీరాన ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ సంస్క ృతాంధ్ర కళాశాల లో 2వ వార్డు, 3వ వార్డు,4వ వార్డు ఎన్నికలు. నిర్వహించేందుకు గాను తరగతి గదులను పోలింగ్ కేంద్రాలుగా వినియోగించుకొనుట విషయంలో కళాశాల యాజమాన్యం ,ప్రిన్సిపాల్ డా. జి ప్రభాకర్ తో కలిసి గదులను పరిశీలించారు.పోలింగ్ కు ఒకరోజు ముందే సిబ్బంది ఉండటానికి అనువుగా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. కమీషనర్ వెంట టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్ గంగాధర్ పాల్గొన్నారు.

## ఢిల్లీ "ఎయిమ్స్"లో ఎంసిహెచ్ సీటు సాధించనున్న సిరంశెట్టి సాయి ప్రీతం

**ఇని-సెట్ లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు**



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం):** హుజురాబాద్ పట్టణానికి చెందిన డా. సాయిప్రీతం ఢిల్లీలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) లో పిజి సీటు (ఎంసిహెచ్ యూరాలజీ) సాధించనున్నాడు. హుజురాబాద్ పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిరంశెట్టి వీరయ్య కుమారుడైన పిల్లల వైద్య నిపుణుడు డా. సి భాస్కర్ – మాధవి దంపతుల కుమారుడే డా. సాయి ప్రీతమ్. సాయిప్రీతం ఎంబిబిఎస్, పీజీలో ఎమ్మెస్ జనరల్ సర్జరీ కూడా ఎయిమ్స్ లోనే పూర్తి చేయడం గమనార్హం. తాజాగా జాతీయ స్థాయిలో జరిగిన ఇని–సెట్ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ కంబైన్డ్ ఎంట్రన్స్ టెస్ట్) రాసిన సాయి ప్రీతమ్ ఎం సీహెచ్ యూరాలజీ విభాగంలో మొదటి ర్యాంకు సాధించడం విశేషం. వైద్య రంగంలో ఎం సి హెచ్ అనేది ప్రతిష్టాత్మకమైన అత్యున్నత పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు. ఈ కోర్సు పూర్తి చేసిన వైద్యులు సర్జికల్ విభాగాల్లో నిపుణులుగా, పరిశోధనాత్మక వైద్యులుగా ఉంటారు. దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థలో ప్రతిష్టాకమైన కోర్సులో సీటు సాధించనున్న హుజురాబాద్ వైద్య విద్యార్థి డా. సాయి ప్రీతమ్ ను అందరూ అభినందిస్తున్నారు.

# చివరి దశకు వరినాట్లు..

**ఐదారు రోజులలో పూర్తయ్యే అవకాశం**

**వానకాలంలో రైతులను ముంచిన మొంథా తుఫాన్**

**యాసంగి పంటలపైనే రైతుల ఆశలు**

**అనంతగిరి మండల వ్యాప్తంగా 20వేల ఎకరాలలో వరి సాగు**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలంలో వరి నాట్లు ఐదారు రోజుల్లో పూర్తి కానున్నాయి. వానాకాలంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు తిరిగి వేసంగి పంటల పైనే ఆశలు పెట్టుకున్నారు. వానాకాలంలో కోతల సమయం లో మొంథా తుఫాన్ వచ్చి రైతుల పంటలను ఆగమాగం చేసింది. ఈదురు గాలులు వానలకు కాపుకొచ్చిన పంటలు నేలవాలి పోయాయి. దీంతో దిగుబడులు బాగా తగ్గిపోయాయి. పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాలేదు. పంట నష్టాలను పూడ్చుకునేందుకు తిరిగి రైతులు తిప్పలు పడుతున్నారు. ఈ వేసవి కాలంలో వడగండ్ల వానలు రాక ముందే పంటలు నూర్పిడి చేయాలనే ఆలోచన లో రైతులున్నారు. అందుకోసం వేసంగి లో పంటలు ముందస్తుగా చేతికి వచ్చే విధంగా రైతులు ప్లాన్ చేసు కుంటున్నారు. సుమారు గా 120 రోజులకు పది రోజులు అటు ఇటుగా కోతకొచ్చే సన్నరకాలనే రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. డిశంబరు రెండో వారం నుంచే వరి విత్తనాలు చల్లటం మొదలు పెట్టారు. నాటు కూలీల కొరత అధికంగా వుండటంతో రైతులు అత్యధికం గా డ్రమ్ సీడర్ లేక ఎద జల్లే పద్దతులే పాటిస్తున్నారు. సాగర్ ఆయకట్టు, ఎత్తిపోతలు, బోర్లు, బావులు, చెర్వుల కింద రైతులు ముమ్మరంగా పొలాల ను దమ్ము చేస్తున్నారు. అనంతగిరి మండలంలోని 10 రెవిన్యూ గ్రామాల పరధిలో సుమా రుగా 20 వేల ఎకరాల్లో వరి పంట లు సాగైయ్యే అవకాశం వుంది. మరో పది రోజుల్లో వరి నాట్లు పూర్తయ్యే అవకాశాలున్నాయి. పెరిగిన పెట్టుబడులు వరి పంటలను సాగుచేసే రైతుల కు పెట్టుబడులు భారంగా మారా యి. అన్ని రకాల ఖర్చులు పెరిగిపోవటంతో పంటలు గిట్టుబాటు గానిపరిస్థితి వుంది. విత్తనాలు. ఎరువులు పిచికారీ మందులు, కలుపు మందు, ట్రాక్టర్ దుక్కి కిరాయిలు, నాటుకూలీల ఖర్చులు, నూర్పిడి యంత్రాల కిరాయిలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. పంటలుకోతలకు వచ్చే వరకు ఎకరాని సుమారుగా 30వేల వరకు సాగు ఖర్చులవుతున్నాయి. పంటదిగుబడులు 35 నుంచి 40బస్తాల దిగుబడులు వచ్చి ధాన్యానికి మంచి ధరలువస్తే ఎకరానికి 20 వేల వరకు ఆదాయం వుంటుంది. ప్రకృతి అనుకూలించక పంటలు తెగుళ్ళ బారిన పడే అవకాశంవుంది. ఇంకా నీటి ఎద్దడి తుఫాన్లు అకాల వర్షాలు వడగండ్ల వానలొస్తే మిగిలేది నష్టాలే. మొక్క నాటింది మొదలు పంటలు ఇల్లు చేరేవరకు నమ్మకం కరువైంది. ఇక కౌలు రైతుల పరిస్థితి దయనీయంగావుంది. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి అప్పుల పాలౌతున్నారు. మెట్ట పంటల పైన రైతులు అంతగా శ్రద్ద చూపటం లేదు. అతివృష్టి అనావృష్టితో పంటలు దెబ్బ తింటున్నాయి. కొన్ని సందరాల్లోసాగు ఖర్చులు కూడా రావటం లేదు. దీంతో అత్యధికంగా రైతులుమాగాణి పంటల పైనే ఆధారపడుతున్నారు. పెట్టుబడుల కనుగునంగా ధాన్యం ధరలు లేవని రైతులు దిగులు చెందుతున్నారు. ప్రభుత్వం నామమాత్రం గా మద్దతు ధరలు పెంచి చేతులు దులుపు కుంటుందని రైతులు ఆరోపిస్తున్నారు వేసంగిలో సరైన పంటలు పండాలని రైతులు ఆశ పడుతున్నారు.

## క్రీడాకారులకు టీ షర్ట్‌లు పంపిణీ



**మహాదేవపూర్, జనవరి 2, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారులకు టీ షర్టుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఏకే 11 క్రీడాకారులకు మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, జైహింద్ క్రీడాకారులకు బిజెపి మండల అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్, ది రాయల్ వారియర్స్ టీం క్రీడాకారులకు కుదురుపల్లి సర్పంచ్ చల్ల టీ షర్టులను పంపిణీ చేశారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మైనోద్దీన్ అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

**భౌతికదేహానికి పూలమాల వేసిన డా.బానోత్ సారంగపాణి**



**నల్లబెల్లి, జనవరి 2 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో దస్తగిరి పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అహ్మద్ పాష తండ్రి, గ్రామంలో సౌమ్య స్వభావంతో పాటు సేవాభావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందిన ఎం.డి. మైనొద్దీన్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి మరణ వార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం జరిగిన అంతిమయాత్రలో మృతుడి భౌతిక దేహానికి నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, మైనొద్దీన్ మరణం తీరని లోటని పేర్కొంటూ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు మైనొద్దీన్ గ్రామ అభివృద్ధికి, సామాజిక సమైక్యతకు తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలను కొనియాడుతూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అంతిమయాత్రలో ప్యాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ మాజీ మండల పార్టీఅధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్ గౌడ్ , గ్రామ సర్పంచ్ పులి రమేష్ , ముచ్చింపుల్ల తండ సర్పంచ్ మచ్చిక రవి , గ్రామ పార్టీ అధ్యక్షులు బాషా బోయిన రాజు, మాజీ సర్పంచులు గోనే రాంబాబు, ఊరాటి అమరేందర్, పెండ్యాల సుధాకర్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు సంఘీ సురేష్, వార్డు సభ్యులు గుంపుల రాజు, గుంపుల శ్రీను, పోతారబోయిన మహేందర్, బావు ప్రశాంత్, బొల్లె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వార్డుల ఓటర్ జాబితా పున:పరిశీలించాలి

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి జనవరి 2 (నినాదం):** మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పునః పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన తన చాంబర్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఏలాంటి తప్పులు లేకుండా నూటికి నూరు శాతం పారదర్శకంగా ఉండాలని, అందువల్ల ఈ నెల 1 న మున్సిపల్ వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్లు, బి ఎల్ ఓలు, వార్డ్ ఆఫీసర్లు పునః పరిశీలన చేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రచురించిన ఓటరు జాబితా ఈసీఐ ఆదేశాలకు మేరకు తయారు చేసిన ఓటరు జాబితాలో పురుష, మహిళ ఓటర్లు సరిపోయేలా ఉండాలని అన్నారు. ఆయా వార్డుల వారిగా రూపొందించిన ఓటరు జాబితాలో ఓటర్ల వివరాలు ఇంటి నెంబర్ల ప్రకారం ఉన్నాయో లేదో చూడాలన్నారు. ఒక వార్డులోని కుటుంబ సభ్యులు అదే వార్డులో ఉండేలా చూడాలని, ఒక వార్డులో నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ ఓటర్లు లేకుండా చూడాలని, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గుర్తించిన రిటర్నింగ్ అధికారులు చురుకుగా, పూర్తి అవగాహనతో ఉండేవారిని ఎంపిక చేయాలని, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన ఇండెలిబుల్ ఇంక్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ఎట్టి పరిస్థితులలో సవరణకు అవకాశం లేదన్న విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన వెల్లడించారు. మున్సిపాలిటీలలో ప్రచురించిన ఓటరు జాబితా పై ఈనెల 5 వరకు అభ్యంతరాలను స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాకు సంబంధించి మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.

## పలిమెల వాసుల పోరాట ప్రతిమ ఆదర్శం

**పార్టీకి అండగా ఉంటామనే మాట ఎంతో విలువైంది**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**

**మహాదేవపూర్, జనవరి 2, (నినాదం):** పలిమెల వాసుల పోరాట పరిధిలో అందరికీ ఆదర్శమని పార్టీకి అండగా ఉంటామని మాట ఇవ్వడం ఎంతో విలువైందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుగా ఆలం సత్యనారాయణ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా అధికార పార్టీకి ఎదురుగా నిలబడి బరిలో నిలిచిన పలిమెల బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల పోరాట ప్రతిమ ఆదర్శనీయమని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉంటూ ధైర్యంగా ఎన్నికల్లో ముందుకు సాగడం ఎంతో గొప్ప విషయం అని, ఎన్నికల సమయంలో మండల పార్టీ అధ్యక్షుడు



పార్టీని వీడిన మేము ఉన్నామంటూ ధైర్యం చెప్పిన తీరు ఏనాడు మరువనని ఆయన అభయం ఇచ్చారు. రాబోయేది బిఆర్ఎస్ కాలమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రిని నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కేదారి గీత, అలీమ్ ఖాన్, తో పాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మశానవాటికకు వెళ్లేందుకు పాలవరం గ్రామస్తులు ఇబ్బందులు

**పట్టించుకోని అధికారులు**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం పాలవరం గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు దహన సంస్కారాల సమయంలో స్మశాన వాటిక వద్దకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్మశాన వాటికకు వెళ్లే రహదారి గుంతలు గుంతలుగా ఉండటంతో పాటు,ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి అని కోరుతున్నారు.

## వీరారెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి**



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం త్రిపుర వరం టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టముక్కల వీరారెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో వీర రెడ్డి మృతి చెందడంతో గ్రామంలో వారి పార్థివ దేహాన్ని మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన నివాళులర్పించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీని పరిశీలించిన కలెక్టర్



**నర్సంపేట జనవరి 2 (నినాదం) :** నర్సంపేట మండలంలోని లక్నేపల్లిలో, చెన్నారావుపేట మండలం లింగగిరి, నెక్కొండ మండలం సూరిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం పర్యటించి యూరియా నిల్వలు, పంపిణీ విధానాన్ని క్షుణ?ంగా పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా సరఫరా జరగాలని అధికారులను ఆదేశించారు. నిల్వల వివరాలు, రికార్డులు, పంపిణీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ పారదర్శకతతో పని చేయాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్‌కు అంతరాయం

**మహాదేవపూర్ జనవరి 2, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ , కాళేశ్వరం, సూరారం, పెద్దంపేట, సర్వాయిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. 33 కెవి లైన్ మరమత్తుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## రెవిన్యూ సమస్యల పరిష్కారంలో.. అధికారులు చురుకుగా వ్యవహరించాలి

**కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్లగొండ ప్రతినిధి జనవరి 2(నినాదం):** రెవిన్యూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి ఆయన శుక్రవారం తన చాంబర్లో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారుల పాత్ర ముఖ్యమని, ముఖ్యంగా ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు ఖచ్చితమైన పరిష్కారం ఉండాలని, తరచు వచ్చే ఫిర్యాదులు తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫిర్యాదులను స్వీకరించడమే కాకుండా, పిర్యాదుదారుకు రాశీదు ఇవ్వాలని,ఫిర్యాదుల రిజిస్టర్లు, అన్ని వివరాలు కచ్చితంగా నిర్వహించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సం క్షేమ పథకాల అమలులో అవసర సమయాలలో రెవెన్యూ అధికారులు పూర్తిగా భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రతినెల తప్పనిసరిగా తహసిల్దార్ ల సమావేశాన్ని నిర్వహించడం



జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి ,పౌరసరఫరాలు తదితర అంశాలపై సమీక్షించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి,దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి తదితరులు ఉన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ, జనవరి 2(నినాదం):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7న వరంగల్ లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్ పిలుపునిచ్చారు. మిర్యాలగూడలోని సంక్షేమ హాస్టల్స్ లో పిడిఎస్ యు మహాసభలను విజయవంతం చేయాలనీ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 1972లో ఉస్మానియా యూనివర్సిటీలో జార్జిరెడ్డి నాయకత్వంలో పిడిఎస్ యూ ఆవిరావేం జరిగిందని, నాటి నుండి నేటి వరకు విద్యార్థి హక్కుల కోసం, సామాజిక, రాజకీయ పరిణామాలపై అలుపెరుగనిపోరాటం చేస్తుందన్నారు. అనేక నిరేదాలు, అరెస్టులు, చిత్రహింసలను ఎదుర్కొని మొక్కవోణీ ధైర్యంతో బలమైన సంస్థగా దేశవ్యాప్తంగా నిర్మాణం చెందిందన్నారు. జేసీఎస్ ప్రసాద్, శ్రీహరి, రంగవల్లి, సాంబయ్య, వరహాలు, కోలా శంకర్, మారోజు వీరన్న, రంగవల్లి, లాంటి అనేక మందిని రాజ్యం, కిరాయి గుండాలచే హత్య చేయబడినా పిడిఎస్ యూ నిర్మాణం ఆగలేదన్నారు. 50 ఏండ్ల పిడిఎస్ యు ఉద్యమ ప్రస్థానంలో అనేక విజయాలను సాధించిందన్నారు. గత ఉద్యమాలను సమీక్షించుకోని భవిష్యత్ పోరాట



కర్తవ్యలను రూపొందించుకోవడానికి మహాసభలు నిర్వహిస్తున్నామని, సభలకు ముఖ్యవక్తలుగా పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి, ప్రో. కాత్యాయనీ విద్మహే. ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు జీవన్ కుమార్, పిడిఎస్ యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రదీప్, పిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి. సంధ్యలు హాజరువుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్ యూ దారవత్ రవి, వాంకుడోత్ సైదా, దీరావత్ సురేష్ నాయక్, ప్రవీణ్, మదూకర్, లోకేష్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని తీసేయడానికే కేంద్రం కుట్ర

**మిర్యాలగూడ, జనవరి 2(నినాదం):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుకు మార్పుకు కేంద్రం కుట్ర చేస్తున్నదని మధ్యతరగతి జీవితాలు చిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మండల సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రధానమంత్రి మోది నిర్వీర్యం చేసేందుకు కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకునేందుకు సంఘటితంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వాల ధ్యేయమని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు రైతులకు విద్యుత్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారన్నారు. నిరుపేదలకు రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు. పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతుబంధు డబ్బులు ఇవ్వాలన్నారు. పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని త్వరలోనే చేపడతామన్నారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ



సభను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్. సిపిఐ మిర్యాలగూడ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం. దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ నాయకులు వలపట్ల వెంకన్న. మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి యర్రబోతు పద్మ. బంటు రాజేశ్వరి. ఎస్కే షమీం పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పున్నా కైలాష్**

**నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 2 (నినాదం):** నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుం దూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడ కలను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ బోడస్వామి ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా డీసీ సీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా కేం ద్రంలో మదర్ థేరిస్సా నిర్మల్ హృ దయ్ చారిటబుల్ ట్రస్ట్ నందు వృద్ధులకు కావలసిన నిత్యవసర వస్తువులు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చారిటబుల్ సభ్యులు మానసిక వికలాంగులు మధ్య కేక్ కటింగ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షు లు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ యువత రైతులకు మేధావులకు ఆ దర్శంగా నిలిచిన ఎంపీ రఘువీర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు ,కిన్నెర శ్రీని వాస్, అంబటి సోమన్న, ఎండి ముంతాజ్ అలీ, సుధాకర్ చింత మ ల్ల, వెంకటయ్య జిల్లా



వెంకటేశ్వర్లు, రాంబాబు నాయుడు, జిల్లాపల్లి పరమేష్, గౌతమ్, రాజేందర్‌రెడ్డి, లింగ య్య ,పుట్టా వెంకన్న గౌడ్, దయాకర్ గౌడ్, ముచ్చపోతుల శ్రీనివాస్, కాటం వెంకన్న, గాజుల శ్రీనివాస్, శ్రీ నివాస్ యాదవ్, సైదులు, సంతోష్, శరత్, వినీత్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండలం త్రిపురవరంలో శుక్రవారం కుమార్తె తండ్రికి తలకొరివి పెట్టింది. అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తండ్రి గొట్టిముక్కల వీరారెడ్డికి ఆయన పెద్ద కుమార్తె తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. వీరారెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నూతన కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ



**నల్లగొండ ప్రతినిధి జనవరి 2 (నినాదం):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను కలిసి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్.టి.యు. ఉపాధ్యాయ క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించిన ఎంపీడీవో

**ఆర్మూర్, జనవరి 2(నినాదం):** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం రోజున మండల ఎస్టియు, ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్లను, డైరీలను కమ్మర్పల్లి మండల ఎంపీడీవో సి. హెచ్. రాజ శ్రీనివాస్ చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. క్యాలెండర్ల ఆవిష్కరణ అనంతరం ఎంపీడీవో రాజ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో ముందుండే సంఘసేవలను చేస్తున్న వాటిని ఎంపీడీవో




ఎస్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులను అడిగి తెలుసుకొని అభినందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర నాయకులు బుస్సా కృష్ణకుమార్, ఎస్టియు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు చర్యలు

**రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 2 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి వీడియో కానారేన్స్ ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ సమర్ధవంతంగా చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయంలోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ గజానన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాటాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేపడతామన్నారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామని, ఇందులో భాగంగా ఆర్ ఓ లు, ఏ ఆర్ ఓ లను నియమించడం జరిగిందని, స్టాటిస్టిక్, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందాలు, పోలింగ్ సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అదనంగా 20 శాతం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణతో పాటు నోడల్ అధికారులను నియమించి వారికి కేటాయించిన విధులపై దిశ నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 5వ తేదీన రాజస్వ మండల అధికారి స్థాయిలో, 6వ తేదీన కలెక్టర్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 1వ తేదీన అభ్యంతరాల కొరకు ఫోటో ఓటరు జాబితాను ప్రకటించడం జరిగిందని, అభ్యంతరాలను, దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపడతా మన్నారు. మున్సిపల్ ఎన్నికలను అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, ఎన్నికల విభాగం అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వూషూ క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి2 (నినాదం):** వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన వూషు ఫెడరేషన్ కప్ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అభినందించారు. విద్యార్థులకు పతకాలను అందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా విద్యార్థులు సర్వాడే రుద్ర, అబ్దుల్ రహ్మాన్, గోరా ఆనన్య లు, డిసెంబర్ 24 నుండి 30వ తేదీ వరకు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో, వూషూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన వూషు ఫెడరేషన్ కప్ క్రీడా పోటీలలో కాంస్య పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మండలంలో కమ్మేసిన మంచు పొగ

**మసక బారిపోయిన గ్రామాలు**



**సుల్తానాబాద్, జనవరి 02 (నినాదం):** ఉదయపు వేళ సూర్యుడు ఉదయిం చాల్సిన వేళ సుల్తానాబాద్ తో పాటు మండలంలో మంచు పొగచుట్టు ముట్టి నది. తెల్లని మంచు పొగ, కళ్లముందు కనిపించే దృశ్యాలు కూడా మసక బారిపోయేంతగా ఉద యాన్నే దట్టమైన పొగ కమ్ముకుంది. రహదారు లు, ఇళ్ల పైకప్పులు, చెట్ల కొమ్మలు అన్నీ ఒకే రం గులో కలిసి పోయి, సుల్తానాబాద్ పట్టణంతో పా టు మండలం లోని గ్రామాలు నిశ్శబ్దం గా నిలిచిన ట్టుగా కనిపించింది. ఉదయం 9గంటలప్రాంతంలో కూడా సూర్యుడు కనిపించక పోవడంతో చలి ప్ర భావం తీవ్రంగా ఉందని స్థానికులు, వాకర్స్ వా కింగ్ చేయడం ఇబ్బందులకుగురైన మని చెబుతు న్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మంచు పొగ ప్రభావం ఎక్కువగా ఉండటంతో వాహనదా రులు నెమ్మదిగా లైట్ వేసుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎదురుగా వచ్చే వాహనా లు స్పష్టంగా కనిపించక పోవడంతో డ్రైవింగ్ మ రింత జాగ్రత్తగా చేయాల్సి వచ్చింది. చలితో పాటు తేమ ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇళ్లలోనే ఉండేందుకు మొగ్గుచూపు తున్నారు. రైతులు మా త్రం ఉదయపు వేళ పొలం పనులు నాట్లు వేయ డం ఇబ్బందులు పడ్డారు.

## రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడి) ప్రతి రైతుకు తప్పనిసరి

**కాగజ్ నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష**



**కాగజ్‌నగర్, జనవరి2 (నినాదం) :** కాగజ్‌నగర్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శుక్రవారం రోజున రైతులకు రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడి) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే వ్యవసాయ పథకాల లబ్ధిని సులభంగా పొందేందుకు ప్రతి రైతు ఖచ్చితంగా ఫార్మర్ ఐడి కలిగి ఉండాలని సూచించారు పీఎం కిసాన్ కి తప్పనిసరి పి.ఎం కిసాన్ నిధులు పొందడానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. పారదర్శకత రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం వల్ల పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుంది భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. త్వరితగతిన సబ్సిడీలు భీమా సబ్సిడీలు రుణాలు మరియు ఇతర ప్రభుత్వ పథకాలు రైతులకు త్వరగా అందుతాయి ఫార్మర్ ఐడి ద్వారా రైతుకు స్పష్టమైన గుర్తింపు లభిస్తుందని దీనివల్ల మోసాలు తగ్గుతాయని వివరించారు?నమోదు కోసం రైతులు తమ సమీపంలోని అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఏ ఈ ఓ వద్దకు వెళ్లి లేదా మీ-సేవ కేంద్రాల ద్వారా ఈ రైతు రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకోవచ్చని ఏ.ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓలు శ్రీనివాస్ స ృజన మండలంలోని పలువురు రైతులు పాల్గొన్నారు

## పట్టణ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను తెలియజేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**1,2,4 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ జాబితా సిద్ధం**

**జనవరి 10 న తుది ఓటర్ జాబితా ప్రచురణ**

**పట్టణాలలో ఓటర్ జాబితాపై పత్రిక ప్రకటన విడుదల చేసిన కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 2(నినాదం):** పట్టణ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్,1మున్సిపల్ కార్పొరేషన్ రామగుండం కలిపి మొత్తం124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సిద్ధం చేశామని అన్నారు.ప్రతి ఓటరు తమ ఓటు సరైన వార్డులో ఉందా లేదా చెక్ చేసుకోవాలని లేని పక్షంలో వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తమ ఫిర్యాదు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 10న పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ జాబితా తయారీపై జనవరి 5న మున్సిపల్ కార్యాలయాల్లో,జనవరి 6 న కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాగజ్ నగర్‌లో మోక్షిత డాన్స్ అకాడమీ మెగా డాన్స్ షో

**ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ గద్దర్ వెన్నెల**



**కాగజ్ నగర్, జనవరి 2(నినాదం):** కాగజ్ నగర్ పట్ట ణంలో మోక్షిత డాన్స్ అకాడమీ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం (జనవరి 1, 2026) నాడు నిర్వహించిన మెగా డాన్స్ షో మరియు ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ గుమ్మడి గద్దర్ వెన్నెల గ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దర్ వెన్నెల మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉన్న కళాకారుల ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తున్న మోక్షిత డాన్స్ అకాడమీ నిర్వాహకులు, నృత్య కళాకారుడు డోంగ్రి సంతోష్‌ను ప్రత్యేకంగా అభినందించారు గద్దర్ అన్న పేరు మీద ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమని గద్దర్ అన్న ఎలాగైతే కళాకారుల పక్షాన నిలిచారో తాను కూడా ఎల్లప్పుడూ కళాకారుల వెన్నంటే ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ధూమ్ ధాం కళాకారులను ఈ వేదికపై గద్దర్ అన్న మెమో రియల్ అవార్డులతో సత్కరించడం విశేషం. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, సుహాసిని శెట్టి, విజేత హాస్పిటల్ డాక్టర్ విద్యాసాగర్, ఇతర నాయకులు కళాకారుల ప్రదర్శనలను తిలకించి వారిని అభినందించారు. ధూమ్ ధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు, దరువు అంజన్న, దరువు ఏల్లన్న, కొప్పర్తి సురేందర్, ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు అణువుజు వెంకన్న, హనుమండ్ల మధు, మేడి కార్తీక్, పబ్లిక్ శ్రీధర్ తదితరులకు మెమోరియల్ అవార్డులు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో టీచర్లు మేడి చరణ్ దాస్, చారి మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, కళాకారులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు

## తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**ఓడేడు సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి**



**మంథని జనవరి 2 (నినాదం) :** ఓడేడు గ్రామంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామ సర్పంచ్ సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి అధికారులకు తెలిపారు. వాటర్ ట్యాంకుల నుండి ఇంటింటికి వెళ్లే పైప్ లైన్ల లీకేజీలు గుర్తించి మరమ్మతులు చేయించాలని గ్రామీణ త్రాగునీటి సరఫరా ఏఈ మిషన్ భగీరథ ఏఈ లతో కలిసి శుక్రవారం వాడవాడనా పరిశీలిం చారు. అంబేద్కర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ నల్లా కనెక్షన్లు,లీకేజీలు ఉన్న చోట వెంటనే మరమ్మతులు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రశాంత్,పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్,కారోబార్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా జాడి ప్రభాకర్



**మంథని, జనవరి 2 (నినాదం) :** పెద్దపల్లి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా మంథని మండలం అరెంద గ్రామానికి చెందిన జాడి ప్రభాకర్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియమకు పత్రాన్ని ప్రభాకర్ కు జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి రవీందర్ అందజేశారు. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ప్రభాకర్ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని, దళిత వర్గాల అభ్యున్నతికై కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన అధికారులకు ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాడి ప్రభాకర్ చేస్తున్న సేవలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మంథని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**జిల్లా ఎస్పీ డా. జి జానకి షర్మిల**

**రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుని బాధ్యత**



**నిర్మల్ ప్రతినిధి, జనవరి2 (నినాదం):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026 సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల,ఐపీఎస్, ఆర్ టి ఓ దుర్గా ప్రసాద్ అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,రవాణా శాఖ అధికారులు కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 01.01.2026 నుండి 31.01.2026 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోతవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖతో పాటు రవాణా శాఖ అధికారులు సమన్వయంతో నెల రోజుల పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహనదారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆవిష్కరణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి దుర్గా ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, ఆసిఫ్, అక్షయ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల, వృద్ధుల పెన్షన్లు పెంచకపోవడం దారుణం



**ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి అంబాల నరేష్**

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి2 (నినాదం) :** దివ్యాంగులు,వృద్ధులు, వితంతువులకు అందుతున్న చేయూత పెన్షన్లను వెంటనే పెంచాలని,ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇన్‌చార్జి అంబాల నరేష్ మాదిగ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు గడుస్తున్నా, పెన్షన్లు పెంచకపో వడం ఏమాత్రం సరికాదన్నారు. హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తే,చేయూత పెన్షనుదారుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు వితంతువులకు,గీత కార్మికులు,బీడీ కార్మికులకు రూ. 4వేలు చొప్పున దివ్యాంగులకు రూ. 6వేల చొప్పున పెన్షన్లు చెల్లించాలన్నారు. 20 నెలల బకాయిలను కూడా వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు రాష్ట్రంలో అత్యంత బలహీన వర్గాలేనని,వారి జీవన భద్రతకు పెన్షన్లే ఆధారమని పేర్కొన్నారు.ప్రభుత్వం ఆలస్యం వీడితేనే ఈ వర్గాల అభిమానాన్ని చూరగొనగలదని అంబాల నరేష్ మాదిగ స్పష్టం చేశారు.

## జీతంలో రికవరీ చేసిన అమౌంట్ తిరిగి చెల్లించాలి

**యాజమాన్యంకు 'ఏఐటీయూసి' డిమాండ్**



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 02,(నినాదం):** యాజమాన్యం అన్యాయంగా కార్మికుల జీతాలలో నుండి రికవరీ చేసిన నగదును తక్షణమే తిరిగి చెల్లించాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసి సెంట్రల్ సెక్రటరీ కె.రాజారత్నం, అర్జీ-2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం యూనియన్ నాయకులతో కలిసి అర్జీ-2 పరిధిలోని వకీల్ పల్లి మైన్ ను సందర్శించి కార్మిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రదానంగా వకీల్ పల్లి మైన లో కంపెనీ అవసరం కోసం డిపిల్లరింగ్ ట్రైనింగ్ (కోల్ కటింగ్, సపోర్టింగ్, షార్ట్ ఫైరింగ్)కొరకు 23మంది బదిలీ వర్కర్స్ ను రిక్రూట్ చేసుకుందని, 18 నెలలు ట్రైనింగ్ చేయించుకొని ఇప్పుడు బదిలీ వర్కర్స్ కి ఎలిజిబుల్ లేదని 23మంది శాలరీలో కోత విధించడం అన్యాయమన్నార. ఇది ముమ్మాటికీ యాజమాన్య తప్పిదమే అని అన్నారు. ట్రైనింగ్ వల్ల బెనిఫిట్స్ ఉంటాయని కార్మికులను నమ్మించి ట్రైనింగ్ చేపించి జీతం లేకుండా చెయ్యడం పై ఫైర్ అయ్యారు. తక్షణమే జీతంలో రికవరీ చేసిన అమౌంట్ తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి సాంబశివరావు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, వకీల్ పల్లి మైన్ పిట్ కార్యదర్శి బొంతరాజు, నవీన్, రాకేష్, జగదీష్, నితీష్ కుమార్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సిలింగ్



**గోదావరిఖని, జనవరి1 (నినాదం):** రామగుండం ఆర్.జీ-1 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ బుధవారం ఆర్.సి.ఓ.ఏ క్లబ్‌లో నిర్వహించారు. అర్హత, గ్రేడ్, పదవి, సీనియారిటీ ప్రాతిపదికన క్వార్టర్ల కేటాయింపు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 369 క్వార్టర్లకు గాను 103 మంది ఉద్యోగులు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్.జీ-1 ఎస్.ఓ.టు జిఎం కె. చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. ఉద్యోగుల సౌకర్యార్థమే ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పి.ఓ గణేష్, ఫిరోజ్ ఖాన్, ఆఫీస్ సూపరింటెండెంట్ దేవా చారి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, ఈటల సాయికిరణ్, అనిల్ కుమార్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు గెజిటెడ్ అసోసియేషన్ శుభాకాంక్షలు



**గోదావరిఖని, జనవరి2(నినాదం):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణు, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీలకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు తూము రవీందర్, కార్యదర్శి ఎల్.బ్రహ్మానంద రెడ్డి, కోశాధికారి కె.కరుణాకర్, ఉపాధ్యక్షులు ఎండి సాజిద్ అలీ, ఆఫీస్ సెక్రటరీ వి.రవీంద్రనాథ్, సంయుక్త కార్యదర్శి ఆర్.అలేఖ్య పటేల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# వాకర్స్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**హాజరైన 304 డిస్టిక్ ప్రతినిధులు**



**సుల్తానాబాద్, జనవరి 02 (నినాదం):** ఐటిఐ గ్రౌండ్ పెద్దపల్లి వాకర్స్ అసోసియేషన్ అ ధ్యక్షుడు కొట్టే లక్ష్మయ్య ఆధ్వర్యంలో 2026 వా కర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా డిస్ట్రిక్ట్ 304గవర్నంగ్‌అన్న మనేని సుధాక ర్ రావు,ఎలెక్ట్ గవర్నర్ గుడి పాటి వెంకటరమణా రెడ్డి,గొట్టే ముక్కులరవీందర్ క్యాబినెట్ సెక్రటరీ బుర్ర జగదీష్ గౌడ్ లు హాజరై, వాకర్స్ తో కలిసి ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ రిలేషన్స్ ఆ ఫీసర్ అన్నెడి వెంకటరెడ్డి డిస్ట్రిక్ట్కోఆ ర్డినేటర్ ,క్యాబినెట్ జైంట్ సెక్రటరీ రాచకట్ల నరసింహ టస్వామి, జోనల్ చైర్ పర్సన్ సయ్యద్, ప్రధాన కార్యదర్శి చింతపండు రాజ టమల్లు, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, సహాయ కార్యదర్శి కృష్ణా?రెడ్డి, కోశాధికారి చీటీ సతీష్ తోపాటు జూనియర్ కాలేజీ గ్రౌండ్ వా కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కే శ్రీనివాస్ కలి సి ఉంటే కలదు సుఖం వాకర్స్ అసోసియేషన్ అ ధ్యక్షులైన తిర్రి తిరుపతి మూడు అసోసియేషన్ల సభ్యుల పాల్గొన్నారు. అలాగే నూతన మహిళా వాకర్స్ క్లబ్ ఐటిఐ గ్రౌండ్ ప్రతినిధులను గవర్నర్ సుధాకర్రావుసన్మానించారు. వాకర్సఇంటర్నేషనలారేడ్ క్రింద10 పదివేల రూపాయల చొప్పున రాచకట్లనరసిం హస్వామి, సయ్యద్ అతీక్లు సేవా భావంతో వాకర్స్ ఇంటర్నేషనల్ కు అందజేశారు. రేపు కరీంనగర్లో జరిగే ఇంటర్నేషనల్ వాకర్స్ డి స్ట్రిక్ట్ 304 మొట్టమొదటి ఇ న్స్టాలేషన్ ప్రోగ్రాంకు అధిక సంఖ్యలో వాకర్ సభ్యులుపాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

## 'కార్మిక పక్షపాతి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్'



**గోదావరిఖని, జనవరి2(నినాదం):** సింగరేణి కార్మికుల సమస్యలను త్వరతిగతిన పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని విన్నవించి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కార్మిక పక్షపాతిగా పేరు నిలుపుకున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందేన వెంకటేష్ లు అన్నారు. ఎన్నో ఇండ్లుగా మారుపేర్ల, విజిలెన్స్ పరిధిలో పెండింగ్ లో ఉన్న కేసులను కాలయాపన లేకుండా త్వరతిగతిన పరిష్కరించే విధంగా చర్యలు చెప్పట్టాలని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి, సమస్యల పరిష్కారం, జీవనోపాధి కలపనకు ఎమ్మెల్యే చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేవిధంగా, అభివృద్ధి విషయంలో ప్రభుత్వ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారని తెలిపారు.

# పింగిలి జన్మదినం.. వేడుకలు ఘనం

## ఏసిపి ప్రశాంత్ రెడ్డికి అభిమానుల శుభాకాంక్షలు... విషెస్ తెలిపిన పలువురు సిఐలు





**హనుమకొండ, జనవరి 2 (నినాదం)**

కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం హనుమకొండ లో ఘనంగా జరిగాయి. ప్రశాంత్ రెడ్డి భీమారం పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎసిపి కార్యాలయ పనుల పరిశీలనకు వెళ్లారు. కాగా విషయం తెలుసుకున్న కాజీపేట సబ్ డివిజన్ అధికారులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిబ్బంది ఏసీపీని శాలువాతో సన్మానించి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే కాజీపేట ఏసీపీ కార్యాలయం భీమారం పోలీస్ స్టేషన్ పక్కనే గల పోలీస్ క్వార్టర్స్ లోకి మార్చ బడుతుంద న్నారు, ఆ పనుల పర్యవేక్షణలో భాగంగా వచ్చినట్లు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలతోపాటు కాజీపేట సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు, పోలీస్ అధికారులందరికీ, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సిఐ హరికృష్ణ హసన్ పర్తి సిఐ చేరాలు ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ మడికొండ సిఐ కిషన్ ధర్మసాగర్ సీఐ శ్రీధర్ రావు కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# పరుగు పందెంలో వెంకట్రాంపురం యువకుడికి గోల్డ్ మెడల్

**నేపాల్ వెళ్లేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడ్డ సతీష్**

**సతీష్‌కు అండగా నినాదం పత్రిక... పరుగు వీరుడి ప్రతిభకు పేదరికం అడ్డు.. వార్త కథనం ప్రచురణ**

**కథనానికి స్పందించి దాతలు 26 వేల రూపాయల ఆర్థిక సహాయం**






నినాదం
పరుగు వీరుడు ప్రతిభకు పేదరికం అడ్డంకి

**కోదాడ/నినాదం(అనంతగిరి):**

అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన యువకుడు వద్దేబోయిన సతీష్ పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్ మెడల్ సాధించారు. గత నెల 28 నుండి నేపాలలో జరిగే అంతర్జాతీయ యూత్ గేమ్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని 11.58 సెకన్లలో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీలో ఇండియా తో పాటు నేపాల్, భూటాన్ దేశాలు పాల్గొన్నాయి...ఈ సందర్భంగా సతీష్ ను గ్రామస్తులతో పాటు క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు. నేపాల్ వెళ్లేందుకు సతీష్ ఆర్థికంగా ఖర్చులకు లేక ఇబ్బంది పడ్డాడు. ఇదే విషయం నినాదం పత్రిక ఇంచార్జ్ నరేష్ కు ఫోన్ ద్వారా తన ఇబ్బందులను తెలియజేశారు... స్పందించిన నినాదం.. సతీష్ కు అండగా పరుగు వీరుడు ప్రతిభకు పేదరికం అడ్డు అనే వార్త కథనాన్ని ప్రచురించింది. ఈ వార్త కథనానికి స్పందించిన దాతలు కత్రం ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి 20000 రూపాయల ఆర్థిక సహాయం అదేవిధంగా గ్రామానికి చెందిన సర్పంచ్ బోలికొండ జయరాజ్ రెండు వేల రూపాయలు, తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయుడు సైదులు 2000, ఖానాపురం గ్రామానికి చెందిన 5వ వార్డు మెంబర్ శీలం నాగేంద్రబాబు 2000 రూపాయలు సహాయం చేశారు.... సకాలంలో స్పందించిన నినాదంకు సతీష్ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు...

# నినాదం ఎఫెక్ట్

# కథనంతో కదిలిన సంబంధిత అధికారులు

**వారంలో బిల్లులు వచ్చేలా చూస్తాం..**






**దమ్మపేట, జనవరి 2(నినాదం):**

మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం చిన్నగొల్లగూడెం గ్రామంలో ఇంకుడు బిల్లుల ఆలస్యం నినాదం పత్రికలో కథనం ప్రచురించగా స్థానిక మండల అధికారులు స్పందించారు. ఈ క్రమంలో బుధవారం చిన్నగొల్లగూడెం గ్రామంలోని ఇంకుడు గుంతల లబ్దిదారుల నివాసాలకు వెళ్లి పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి వారం రోజుల్లో ఇంకుడు గుంతలు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సమస్యను గుర్తించి కథనం ద్వారా ప్రచురించిన నినాదం పత్రిక యాజమాన్యానికి, వెంటనే స్పందించిన మండల అభివృద్ధి అధికారికి, సంబంధిత లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.



# కన్న కూతురుపైనే కత్తితో దాడి చేసిన తల్లిదండ్రులు

**మండలంలో అమానుష ఘటన..**

**దమ్మపేట, జనవరి 2(నినాదం):**

మద్యం మత్తులో కన్న కూతురు పైనే తల్లిదండ్రులు కత్తితో దాడి చేసిన ఘటన మండల కేంద్రంలోని కొత్తూరు కాలనీ లో చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం కొత్తూరు కాలనీ కి చెందిన కుంజా దుర్గారావు, అతని భార్య ఇద్దరు రోజు మద్యం తాగి గొడవ పడుతుండటంతో విసుగు చెందిన కూతురు తిరుపతమ్మ (దుర్గ) గురువారం రాత్రి వారితో గొడవ పడొద్దని వారిస్తున్న క్రమంలో కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి పరారైయ్యారు. గమనించిన స్థానికులు శుక్రవారం ఉదయం 108 కాల్ చేసి అంబులెన్స్ ద్వారా తీవ్రంగా గాయపడిన భాదితురాలిని దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించారు. వైద్య సిబ్బంది డాక్టర్ మణిదీప్, నర్సింగ్ ఆఫీసర్ కవిత ప్రాథమిక చికిత్స అందించి, మెరగైన వైద్యం కోసం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించడం జరిగింది.

# రోవర్స్ పరికరం పనితీరుపై శిక్షణ పొందాలి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 2 (నినాదం)**

భూ కొలతలు అత్యంత ఖచ్చితత్వంతో కొలిచే రోవర్స్ పరికర పనితీరుపై పకడ్బందీగా శిక్షణ పొందాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్ అన్నారు. తెలంగాణ సి.డి.ఎల్.ఎ నిర్దేశించిన మేరకు భూ భారతి చట్టం ప్రకారం భుదార్ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద వనపర్తి జిల్లాలోని 15 మండలాల్లోని 70 గ్రామాల్లో ఎంజైమెంట్ సర్వే నిర్వహించేందుకు రోవర్స్ యంత్రాలను పంపడం జరిగిందని చెప్పారు. జనవరి 1, 2వ తేదీల్లో రెండు రోజుల పాటు జిల్లాలోని 10 మంది సర్వేయర్లను పోలీస్ పరేడ్ మైదానంలో చంద్రకాంత్ ట్రైనర్ శిక్షణ ఇవ్వగా శుక్రవారం అదనపు కలెక్టర్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోవర్స్ యంత్రాన్ని ఉపయోగించి భూ కొలతలు ఏవిధంగా చేయాలి, ఎలాంటి ప్రామాణికలు తీసుకోవాలి అనే అంశాలను బాగా నేర్చుకోవాలని, ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు (3) రోవర్స్ యంత్రాలు రావడం జరిగిందని, అత్యంత ఖచ్చితరవంతో కొలిచే రోవర్స్ యంత్రాలను ఎలా ఉపయోగించాలో తరువాత కాలంలో లైసెన్స్ పొందిన సర్వేయర్లకు సైతం శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. భూభారతి కింద వనపర్తి జిల్లాలోని 70 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు గా ఎంజైమెంట్ సర్వే చేసి భుదార్ నెంబరు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సర్వే ల్యాండ్ ఏడీ పి.శ్రీనివాస్, ఎస్.డి.యం శిల్ప, సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# మన శంకరవరప్రసాద్ ట్రైలర్ 4న విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

NINADAM CINEMA



# సంయుక్త మీనన్ .. ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.

# కొత్త సినిమా కోసం స్టైలిష్‌గా పవన్

కొన్నేళ్ల కిందటే ఖరారైన పవన్ కల్యాణ్–సురేందర్ రెడ్డి కలయికలో సినిమాని పట్టాలెక్కించేందుకు రంగం సిద్ధమైంది. నిర్మాత రామ్ తాళ్లూరి కొత్త ఏడాది ప్రారంభం సందర్భంగా ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడిరచారు. ఇదివరకు ఒప్పుకున్న సినిమాల్ని ఒకొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నారు పవన్‌కల్యాణ్. ప్రస్తుతం ఆయన చేతిలో ఉన్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఈ ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక తదుపరి ఆయన చేయనున్నది... సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించనున్న సినిమానే అని స్పష్టమైంది. తన కలల ప్రాజెక్ట్ ఇదని, పవన్‌కల్యాణ్ పేరు పెట్టిన తమ నిర్మాణ సంస్థ జైత్రరామ మూవీస్‌పై ఈ చిత్రం రూపొందుతుందని తెలిపారు రామ్ తాళ్లూరి. వక్కంతం వంశీ రచనలో ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు సాగుతున్నట్టు తెలుస్తోంది. కొత్త ఏడాదిని పురస్కరించుకుని 'ఉస్తాద్ భగత్‌సింగ్' కొత్త లుక్‌ని విడుదల చేసింది ఆ చిత్రబృందం. అందులో పవన్‌కల్యాణ్ ఒక చేత్తో టేప్ రికార్డర్, మరో చేత్తో గన్ పట్టుకుని స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. హరీశ్‌శంకర్ దర్శకత్వంలో, మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది.






# విశ్వక్ సేన్ కొత్త మూవీ లెగసీ

టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరో విలక్షణమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'లెగసీ'. ప్యూర్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పాలిటిక్స్ ఈజ్ పర్సనల్ అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ ప్రారంభం నుండి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ముఖ్యంగా విశ్వక్ సేన్ చెప్పిన డైలాగులు పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి: రాజకీయమంటే పులిమీద సవారీ లాంటిదంటారు.. ఆ పులి మీద నాయకుడు ఒక్కడే కూర్చోవాలా? ఆ కుటుంబం మొత్తం కూర్చోవాలా?దిస్ ఈజ్ యాన్ ఇంటర్నల్ వార్ ఫర్ రియల్ లెగసీ ఈ డైలాగ్స్ చూస్తుంటే, అధికారం కోసం ఒకే కుటుంబంలో జరిగే అంతర్గత పోరు, వారసత్వ రాజకీయాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విశ్వక్ సేన్ ఈ సినిమాలో ఒక సీరియస్ పొలిటీషియన్ పాత్రలో కనిపిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి సాయికిరణ్ రెడ్డి దైడా దర్శకత్వం వహిస్తున్నారు.

# ప్యారడైజ్ నుంచి జడల్ జమానా లుక్ విడుదల

'దసరా' విజయం తర్వాత కథానాయకుడు నాని.. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'ది ప్యారడైజ్'. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మోహన్‌బాబు ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి కొత్త ఏడాది సందర్భంగా ఓ కొత్త లుక్‌ను విడుదల చేశారు. 'జడల్ జమానా' అంటూ వచ్చిన ఆ ప్రచార చిత్రంలో నాని యాక్షన్ లుక్‌లో ఆకట్టుకునేలా కనిపించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ సినిమా మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787